RNI.No. APTEL/2014/57702
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం




Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal

సంపుటి : 12 ‖ సంచిక :53 ‖ గుంటూరు ‖ బుధవారం,జూన్ 25, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 1.00 ‖ పేజీలు : 12

## ముగిసిన కేబినెట్ భేటీ.. కీలక నిర్ణయాలివే..

- మున్సిపల్ శాఖ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం
- రాజధానిలో మరో 44వేల ఎకరాల సేకరణకు మంత్రి మండలి నిర్ణయం
- స్వర్ణాంధ్ర P 4పై త్వరలో కమిటీలు ఏర్పాటు
- రెవెన్యూ సమస్యలను ఏడాదిలోపు పరిష్కరిస్కారం
- ప్రతి నియోజకవర్గ కేంద్రంలో అన్నక్యాంటీన్లను ఏర్పాటు
- మంత్రులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కీలక సూచనలు..




అమరావతి జూన్ 24 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ భేటీ ఇవాళ(మంగళవారం) ఏపీ సచివాలయంలో జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై సీఎం చంద్రబాబు మంత్రి మండలితో చర్చించారు. పలు అంశాలపై చర్చించిన తర్వాత మంత్రివర్గం ఆమోదం తెలపింది. మున్సిపల్ శాఖ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజధాని రెండో విడత భూసేకరణను ఆమోదించింది. రాజధానిలో మరో 44వేల ఎకరాల సేకరణకు మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. స్వర్ణాంధ్ర P S4పై త్వరలో కమిటీలు ఏర్పాటు చేయడానికి ఓకే చెప్పింది. టెన్నిస్ ప్లేయర్ సాకేత్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పోలవరం బనకచర్లపై తెలంగాణ నేతలు అందరూ మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. నిన్న(సోమవారం) తెలంగాణ కేబినెట్‌లో బనకచర్లపై వాళ్లు డిస్కస్ చేశారని అన్నారు. ఏపీ కూడా మన వాదనలు వినిపించాలని సూచించారు సీఎం చంద్రబాబు.

**తెలంగాణలో అనుమతి లేని ప్రాజెక్టులు..**

తెలంగాణ వాళ్లు అనుమతి లేని ప్రాజెక్టులను కూడా కడుతున్నారని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ఇంకా చాలా ప్రాజెక్టులను వాళ్లు కడుతున్నారని తెలిపారు. తెలంగాణ వాడుకోగా మిగిలిన నీళ్లను మాత్రమే కదా ఏపీ వాడుకునేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తెలంగాణ నేతలు బనకచర్లపై రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. వరద జలాలను మనం వాడుకుంటామని.. ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యే రీతిలో కూటమి నేతలు చెప్పాలని ఆదేశించారు. పోలవరం - బనకచర్ల ప్రాజెక్ట్‌పై మనం దశల వారిగా ముందుకు వెళ్తామని సూచించారు. ఆ తర్వాత కేంద్రప్రభుత్వం ఏం చెబుతుందో దాని ఆధారంగా మనం నిర్ణయం తీసుకుందామని వివరించారు. ఈ ప్రాజెక్టులు ఎప్పుడూ శంకుస్థాపన చేస్తామనేది త్వరగా నిర్ణయించాలని మంత్రి లోకేష్ అన్నారు. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌కి అవసరమైతే కేంద్ర ప్రభుత్వ జోక్యం కూడా అవసరమని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ విషయం అర్థమయ్యేలా చెప్పేందుకు అవసరమైతే కేంద్రం ద్వారా ఓ సమావేశం ఏర్పాటు చేద్దామని చెప్పారు. సున్నితమైన పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌పై నేతలు పూర్తి అవగాహనతో జాగ్రత్తగా మాట్లాడాలని దిశానిర్దేశం చేశారు సీఎం చంద్రబాబు.

**రెవెన్యూ సమస్యల పరిష్కారం...**

రెవెన్యూ సమస్యలను ఏడాదిలోపు పరిష్కరించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఎక్కువగా రెవెన్యూ సంబంధిత సమస్యలు వస్తున్నాయని చెప్పుకొచ్చారు. అన్నక్యాంటీన్లను ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. అన్న క్యాంటీన్లను మానిటర్ చేయడానికి, ఎవరైనా విరాళాలు ఇస్తే తీసుకోవడానికి ఒక కమిటీని వేయాలని చంద్రబాబు సూచించారు. అనకాపల్లిలో ఆర్సెల్ మిట్టల్ స్టీల్‌కు సెప్టెంబర్‌లో శంకుస్థాపన చేసే విధంగా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. జాతీయ స్థాయిలో కొన్ని పంటలకు డిమాండ్ లేకపోవడంతో మనం మార్కెట్‌లోనే కొంటున్నామని స్పష్టం చేశారు. పొగాకుకు మార్కెట్‌లో ధర తక్కువగా ఉండటంతో రూ. 250 కోట్లు కేటాయించామని అన్నారు. పొగాకును మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్నామని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.

**మంత్రులకు కీలక సూచనలు..**

ధరల స్థిరీకరణ నిధి ద్వారా పొగాకు, మామిడి, కోకో పంటల రైతులను ఆదుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. తేమ శాతం ఎక్కువ ఉందనే కారణంతో పొగాకుకు మార్కెట్‌లో డిమాండ్ తక్కువ ఉన్నా మనం చొరవ తీసుకుని రైతులను ఆదుకుంటున్నామని అన్నారు. చేసిన మంచిని చెప్పుకోవటంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఎందుకు విఫలమవుతున్నారని ప్రశ్నించారు. రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని వివరిస్తూనే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతును ప్రోత్సహించాలని సూచించారు. డిమాండ్‌కు తగ్గట్లుగా వాణిజ్య పంటలు వేసేలా రైతులను చైతన్య పరచాలని అన్నారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా పొగాకును ఇంత పెద్దమొత్తంలో కొనుగోలు చేయటం దేశ చరిత్రలో ఇదే ప్రథమమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. వాణిజ్య పంటలని కొనుగోలు చేసింది కూడా ఏపీనేనని గుర్తుచేశారు. ప్రజలకు ఈ విషయం మాత్రం ఎందుకు చెప్పుకోలేక పోతున్నామని నేతలను అడిగారు. అమరావతిలో వివిధ కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వ పరంగా కన్వెన్షన్ కేంద్రం ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో 6497 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తామని అన్నారు. టెంపుల్ టూరిజంతో పాటు ఏపీలో పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మచిలీపట్నం బీచ్ ఫెస్టివల్ సక్సెస్‌పై నేతలను సీఎం చంద్రబాబు ప్రశంసించారు. ఈ తరహా కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహిస్తూ రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు ముఖ్యమంత్రి చంద్రబాబు.

**ఏడాది పాలనను వివరించాలి..**

సీఆర్డీఏ పరిధిలో కొత్తగా తీసుకునే భూముల్లో ప్రభుత్వానికి సంబంధించి... 2019కు ముందు ఆరేళ్ల అనుభవ దారు ఎవరు ఉంటారో వారికే నష్టపరిహారం ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు. జిల్లా స్థాయిలో ఏడాది పాలనపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి సమావేశం పెట్టాలని కోరారు. నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలు ఏడాది పాలనపై సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించాలని చెప్పారు. ఈ నెలాఖరులోపు ఈ సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జులై 1వ తేదీ నుంచి ఏడాది పాలనపై ఎమ్మెల్యేలు ఇంటింటికీ తిరిగి వివరించాలని నిర్దేశించారు సీఎం చంద్రబాబు. కూటమిలోని అన్ని పార్టీల నేతలను కలుపుకొని ముందుకు వెళ్లాలని కోరారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వాళ్లు రాజధానిలో లా యూనివర్సిటీ ఏర్పాటు చేయడానికి సంబంధిత భూమి వాళ్లకు లీజ్‌కు ఇవ్వాలని మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. బిల్డింగ్ రూల్స్‌ను మరింత సరళతరం చేయాలని కేబినెట్ నిర్ణయించింది. గుజరాత్‌లో మాదిరిగా బిల్డింగ్ రూల్స్‌ను సరళతరం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. రాజధాని అమరావతిలో కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకి వెంటనే ప్లాన్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

## ఏపీలో మరోసారి రెచ్చిపోయిన దొంగలు

### చెంగల్‌పట్టు ఎక్స్‌ప్రెస్ రైల్లో దోపిడీ
### వారం వ్యవధిలో రెండోసారి చోరీ ఘటన




ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి దొంగలు రెచ్చిపోయారు.. రైళ్లు టార్గెట్‌గా దోపిడీకి తెగబడ్డారు. తాజాగా అనంతపురం జిల్లాలో చెంగల్‌పట్టు ఎక్స్‌ప్రెస్‌లో చోరీ జరిగింది. మంగళవారం తెల్లవారుజామున గుర్తు తెలియని దుండగులు తాడిపత్రి సమీపంలోని కోమలి రైల్వే స్టేషన్ సమీపంలో.. రైల్లో భారీ దోపిడీకి పాల్పడ్డారు. ఈ చెంగల్‌పట్టు ఎక్స్‌ప్రెస్ ముంబై నుంచి చెన్నైకి వెళుతుండగా ఈ ఘటన జరిగింది. ఈ రైలు కోమలి రైల్వేస్టేషన్ సమీపంలోకి రైలు రాగానే.. కొందరు దుండగులు వెళ్లి సిగ్నల్ కేబుల్ కట్ చేశారు. ఈ క్రమంలో తాడపత్రి దగ్గర సిగ్నల్ రాకపోవడంతో ఎక్స్‌ప్రెస్ రైలు అక్కడే ఆగిపోయింది. అయితే రైలు అక్కడ ఆగిన వెంటనే ఎస్ 1, ఎస్ 2 బోగీల్లోకి దుండగులు చొరబడ్డారు.. ప్రయాణికుల్ని బెదిరించి డబ్బులు, బంగారు చోరీ చేశారు. ఈ ఘటన తర్వాత రైల్లోని బాధిత ప్రయాణికులు రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటీవల నెల్లూరు జిల్లా కావలి సమీపంలో.. తిరుపతి వెళ్తున్న పద్మావతి ఎక్స్‌ప్రెస్‌లో కూడా దోపిడీ జరిగింది. 12764 నంబర్ సికింద్రాబాద్ నుంచి తిరుపతికి వెళ్లే పద్మావతి ఎక్స్‌ప్రెస్ రైలులో కూడా దోపిడీ జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున కావలి, శ్రీవెంకటేశ్వరపాలెం మధ్య . రైలు నెమ్మదిగా వెళ్తుండగా ఈ దోపిడీ జరిగింది. ఆ మార్గంలో ఆర్‌యూబీ నిర్మాణం జరుగుతోంది.. దీంతో రైలు నెమ్మదిగా కదులుతోంది. ఇదే అదనుగా దొంగలు రైల్లోకి చొరబడ్డారు. ఎస్-2 బోగీలో ఖమ్మం నుంచి తిరుపతి వెళ్తున్న కుమారి మెడలోని బంగారాన్ని దొంగలు లాక్కెళ్లారు. అలాగే ఎస్-4 బోగీలో సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్తున్న వరలక్ష్మి హ్యాండ్‌బ్యాగ్‌ను దొంగలు ఎత్తుకెళ్లారు. ఎస్-5 బోగీలో ఖమ్మం నుచి తిరుపతి వెళ్తున్న కె.ఉమ మెడలోని బంగారు దండను లాక్కోడానికి ప్రయత్నించారు.. ఈ క్రమంలో ఐదు గ్రాముల బంగారం పోయింది. దొంగలు రైల్లోని ముగ్గురు మహిళల నుంచి 40 గ్రాముల బంగారం, రెండు వేల రూపాయల నగదు, ఒక మొబైల్ ఎత్తుకెళ్లారు. పద్మావతి ఎక్స్‌ప్రెస్ రైల్లో చోరీ జరిగిందని..కేసు దర్యాప్తులో ఉందని పోలీసులు చెబుతున్నారు.



## భక్తుల సౌకర్యం కోసం లడ్డూ కౌంటర్ల వద్ద సెల్ఫ్ సర్వీస్ కియాస్క్‌ల ఏర్పాటు

తిరుపతి జూన్ 24 : తిరుమల తిరుపతి దేవస్థానం భక్తుల సౌకర్యం కోసం లడ్డూ కౌంటర్ల వద్ద సెల్ఫ్ సర్వీస్ కియాస్క్‌ల ను ఏర్పాటు చేసింది. టచ్ స్క్రీన్ ఉండే ఆ మెషీన్ వద్ద.. ఒకవేళ అదనపు లడ్డూలు కావలంటే భక్తులు టోకెన్లు తీసుకోవచ్చు. యూపీఐ పేమెంట్ ద్వారా లడ్డూ టోకెన్లు జారీ చేస్తున్నది. దీంతో లడ్డూ కౌంటర్ల వద్ద రద్దీని తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. తిరుమలలో ఉన్న వేర్వేరు లడ్డూ కౌంటర్ల వద్ద ఈ కొత్త తరహా కియాస్క్ మెషీన్లను ఏర్పాటు చేసినట్లు టీటీడీ పేర్కొన్నది. పేమెంట్ సక్సెస్ అయిన తర్వాత భక్తులకు రిసీట్ వస్తుందని, ఆ రిసీట్ ద్వారా అదనపు లడ్డూలను కౌంటర్ వద్ద తీసుకోవచ్చు అని, భారీ క్యూలైన్ల నుంచి ఉపశమనం పొందవచ్చు అని టీటీడీ తన ప్రకటనలో తెలిపింది. భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు టీటీడీ డిజిటల్ సేవల్ని అందుబాటులోకి తీసుకు వస్తున్నది. చాలా సమర్థవంతమైన విధానాలను అమలు చేస్తున్నది. భక్తుల సౌకర్యార్థం కొత్త తరహా టెక్నాలజీ కియాస్క్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు టీటీడీ పేర్కొన్నది. తిరుమలలోని ప్రతి టచ్ పాయింట్‌లో భక్తులను సంతృప్తిపరచాలన్న ఉద్దేశంతో ఉన్నట్లు టీటీడీ చెప్పింది. దశలవారీగా అనేక చోట్ల కియాస్క్‌లను ఏర్పాటు చేయనున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు. తొలిసారి కియాస్క్‌లకు వాడే వారి కోసం, వృద్ధుల కోసం ప్రత్యేక స్టాఫ్‌ను నియమించారు. ఇలాంటి డిజిటల్ సేవల్ని మరింత విస్తరించాలని టీటీడీ భావిస్తున్నది. దీనిలో భాగంగా అకామిడేషన్, ప్రసాదం కౌంటర్ల వద్ద టచ్ స్క్రీన్లు ఏర్పాటు చేసే అవకాశం ఉన్నది.

## ఆ 8 ప్రాంతాలకు మహర్దశ!

రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సరికొత్త ప్రణాళికలు రచిస్తోంది. అందులో భాగంగానే ఎనిమిది ప్రాంతాల్లో సీప్లేన్ సేవలను ప్రారంభించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టు వచ్చే ఏడాది జనవరి నాటికి ప్రారంభించాలని ఆలోచన చేస్తోంది. సీ ప్లేన్ సర్వీసెస్ ప్రాజెక్టులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తొలుత ఎనిమిది ప్రతిపాదిత ప్రాంతాల్లో ఏరోడ్రోమ్‌ల నిర్మాణానికి సంబంధించి టెక్నో, ఎకనమిక్ ఫీజబులిటీ స్టడీ చేపడుతుంది. ఆ తర్వాత వివిధ ఏజెన్సీల నుంచి అవసరమైన అనుమతులు కూడా తీసుకోవాల్సి ఉంది. ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఈ ప్రాజెక్టుకు సంబంధించిన టెక్నో ఎకనమిక్ ఫీజబులిటీ స్టడీ, డీపీఆర్ తయారీకి కన్సల్టెన్సీ సేవలను అందించడానికి అనుభవజ్ఞులైన సంస్థను నియమించనుంది. మన దేశంలో పౌరవిమాన యాన రంగాన్ని ప్రోత్సహించడానికి, మారుమూల ప్రాంతాలకు చేరుకోవడానికి కేంద్రం ను ప్రారంభించింది. అయితే తీర ప్రాంతాలు, కెనాల్స్, నదీతీర ప్రాంతాలలో ఎయిర్‌పోర్టుల ఏర్పాటుకు అవకాశం ఉండదు. ఈ నేపథ్యంలోనే అలాంటి చోట్ల ఎయిర్‌డ్రోమ్స్ నిర్మించాలని కేంద్రం భావిస్తోంది. రీజనల్ కనెక్టివిటీ స్కీమ్ కింద ఎయిర్‌డ్రోమ్స్ నిర్మించి.. సీ ప్లేన్ సర్వీసులు ప్రారంభించాలనే ఆలోచనలో ఉన్నట్లు ఏపీ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వెల్లడించారు. భారతదేశంలోనే అతిపొడవైన తీరప్రాంతం ఉన్న రాష్ట్రాలలో ఏపీది మూడో స్థానం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుమారుగా 1054 కిలోమీటర్ల మేరకు తీర ప్రాంతాన్ని కలిగి ఉంది. ఈ నేపథ్యంలో పొడవైన తీరప్రాంతాన్ని రాష్ట్రాభివృద్ధికి ఉపయోగించుకోవాలని, తీర ప్రాంతాలలో టూరిజం అభివృద్ధి చేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగానే సీప్లేన్ కార్యకలాపాలు ప్రారంభించాలని భావిస్తోంది. సీప్లేన్ సర్వీసుల ద్వారా పర్యాటకులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తే.. పర్యాటకం అభివృద్ధి చెందుతుందని ఏపీ ప్రభుత్వం ఆలోచిస్తోంది. మరోవైపు విజయవాడ నుంచి శ్రీశైలానికి ఏపీ ప్రభుత్వం ఇప్పటికే సీ ప్లేన్ సర్వీసులను ప్రారంభించిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా సీ ప్లేన్ సర్వీస్ ప్రారంభమైంది. సీఎం చంద్రబాబు కూడా అందులో ప్రయాణించారు. అయితే ఈ సర్వీసులు ఇంకా పూర్తి స్థాయిలో అందుబాటులోకి రావాల్సి ఉంది. మొత్తంగా సీ ప్లేన్ సర్వీసులు, హోమ్‌స్టేలు వంటి విధానాలతో టూరిజం అభివృద్ధిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం వేళ మరో ఘటన తెరపైకి

- తిరుపతి సమీపంలో 1993లో ఓ విమానం పొలంలో ల్యాండ్
- అదే విమానంలో ప్రయాణిస్తున్న టాలీవుడ్ సెలబ్రిటీలు
- 32 ఏళ్ల క్రితం స్టోరీని తెరపైకి తీసుకొచ్చిన తెలుగు జర్నలిస్ట్

జూన్ 12న గుజరాత్‌లోని అహ్మదాబాద్ సమీపంలో ఎయిరిండియా విమానం కుప్పకూలిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదంలో 270మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.. ఈ ఘటన తర్వాత దేశవ్యాప్తంగా గతంలో జరిగిన విమాన ప్రమాదాల గురించి చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1993లో జరిగిన ఓ విమాన ప్రమాదం కూడా తెరపైకి వచ్చింది. తిరుపతి జిల్లాకు చెందిన ఓ న్యూస్ ఛానల్ జర్నలిస్ట్ కార్తీక్ ఈ ప్రమాదం గురించి చేసిన పోస్ట్ వైరల్ అవుతోంది. తిరుపతి సమీపంలో జరిగిన ఈ ప్రమాదం జరిగింది.. అప్పుడు ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం కాగా.. అయితే పైలట్‌లు చాకచక్యంగా విమానాన్ని ఓ పొలంలో బెల్లీ ల్యాండింగ్ చేశారు. అయితే ఈ విమానంలో టాలీవుడ్ సెలబ్రిటీలు కూడా ఉన్నారు. హీరోలు, హీరోయిన్లు, నటీనటులు ప్రయాణిస్తున్నారు. 1993లో జరిగిన ఈ విమాన ప్రమాద సమయంలో.. అక్కడే ఉన్న దేశిరెడ్డి అనే 85 ఏళ్ల వయసున్న పెద్దాయనను జర్నలిస్ట్ కార్తీక్ కలిశారు..ఆయన పేరు దేశిరెడ్డి, 1993లో శ్రీకాళహస్తి మండలం గుండ్లపల్లె సర్పంచ్‌గా పనిచేశారట. 85 ఏళ్ల అయినా సరే ఇప్పటికి చాలా యాక్టివ్.. పొలం పనులు చేసుకుంటున్నారట. '1993లో.. అంటే 32 ఏళ్ల క్రితం గుండ్లపల్లి సమీపంలో ఓ విమానం ఆకాశం నుంచి నేలకు ఒరిగింది. అందులో 272మంది ప్రయాణిస్తున్నారు.. ఇంత ప్రమాదం జరిగినా ప్రయాణికులకు చిన్న, చిన్న గాయాలు మినహా ఎవరికి ఏమీ కాలేదు.. ఈ ప్రమాదం చరిత్రలో నిలిచిపోయింది. ఆ విమానంలో తెలుగు సినీ పరిశ్రమకు సంబంధించి సెలబ్రిటీలు కూడా ఉన్నారు. చిరంజీవి, బాలకృష్ణ, విజయశాంతి సహా 60 మందిపైగా సినీ ప్రముఖులు వాళ్ల కుటుంబాలతో ప్రయాణిస్తున్నారు. 1993 నవంబర్ 15న ఈ ప్రమాదం జరిగింది' అని దేశిరెడ్డి తాతో చర్చించిన కార్తీక్ తెలుసుకున్నారట.'ఈ విమానం మద్రాసు ఎయిర్‌పోర్టు నుంచి ఇండియన్ ఎయిర్‌లైన్స్ 440 ఎయిర్‌బస్ 272 మంది ప్రయాణికులతో ఉదయం 6 గంటల 20 నిమిషాలకు హైదరాబాద్‌కు బయల్దేరింది. ఈ విమానం కాక్‌పిట్‌లో సీనియర్ పైలెట్ కెప్టెన్ భల్లా, కో పైలెట్ వేల్‌రాజ్ ఉన్నారు. ఆ రోజు విమానంలో చిరంజీవి, బాలకృష్ణ, విజయశాంతి, అల్లు రామలింగయ్య దంపతులు, మాలాశ్రీ, కమెడియన్ సుధాకర్, కాస్ట్యూమ్స్ కృష్ణ, దర్శకులు కోడి రామకృష్ణ, ఎస్వీ కృష్ణారెడ్డి, ఉప్పలపాటి నారాయణరావు, బాపు, రచయితలు పరుచూరి వెంకటేశ్వరరావు, ఎండి.సుందరం, నిర్మాతలు కె.సి.శేఖర్‌బాబు, కాట్రగడ్డ ప్రసాద్, రాశీ మూవీస్ నరసింహారావు, నృత్య దర్శకురాలు సుచిత్ర, ఫైట్ మాస్టర్ సూపర్ సుబ్బరాయన్, ఛాయాగ్రాహకులు కె.ఎస్.హరి, అనుమోలు హరి, చిరంజీవి పర్సనల్ మేకప్‌మన్ శివ, ఇంకా ఎంతో మంది సాంకేతిక నిపుణులు ప్రయాణిస్తున్నారు' అని వివరించారు.'ఈ విమానంలో ఉన్నది ఎక్కువ మంది సినిమా వాళ్లే కావడంతో అందరూ పలకరించుకుంటూ జోక్స్, నవ్వులతో విమానంలో సందడి వాతావరణం ఉంది. ఈ విమానం మద్రాసులో ఉదయం 6.20 గంటలకు బయల్దేరింది.. 7 గంటల కల్లా విమానం బేగంపేట విమానాశ్రయం చేరుకుంది. అయితే ఫ్లైట్ కొద్దిసేపట్లో ల్యాండవుతుంది అనుకున్న సమయంలో ఎయిర్‌పోర్ట్‌లో దట్టంగా మంచు కమ్ముకోవడంతో రన్ వే కనిపించడం లేదని పైలెట్లు చెప్పారు. అందుకే మళ్లీ విమానాన్ని మద్రాసుకు తీసుకెళుతున్నామని ఎయిర్‌హోస్టెస్ ప్రయాణికులకు తెలిపింది. అయితే ఫ్లాప్‌ల సమస్య కారణంగా విమానం తక్కువ వేగంతో, తక్కువ ఎత్తులో ప్రయాణించాల్సి వచ్చింది. ఈ ప్రభావంతో ఇంధనం తగ్గిపోయింది.. మద్రాస్‌కు డైవర్ట్ చేయడానికి ప్రయత్నించినప్పటికీ, ఇంధనం అయిపోవడంతో తిరుపతి విమానాశ్రయానికి 14 నాటికల్ మైళ్ల దూరంలో ఒక పొలంలో బెల్లీ ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది' అన్నారు.

## సంపాదకీయం

# శాంతికి శరణ్యం ప్రజాస్వామ్యమే

శాంతి, సమభావం, సమిష్టి క్షేమమే ఆధునిక ప్రజాస్వామ్య యుగధర్మమని శ్రీశ్రీ పదేపదే వక్కాణించాడు. ప్రజాస్వామ్య పరిపాలనకు ఇదే గీటురాయిగా భావించాలని ఆ మహాకవి తీర్మానించాడు. మనం 21వ శతాబ్దంలో జీవిస్తున్నాం. 20వ శతాబ్దంలో రెండు ప్రపంచ యుద్ధాలను విశ్వమానవాళి చవి చూసింది. మొదటి ప్రపంచయుద్ధ కాలం 1914-19. రెండవ ప్రపంచ యుద్ధ కాలం 1939-44. ఈ రెండు ప్రపంచయుద్ధాల్లో కోట్లాది మంది చనిపోయారు. మరికొన్ని కోట్లమంది క్షతగాత్రులయ్యారు. 1945 ఆగస్టు 6, 9 తేదీల్లో జపాన్‌లోని హీరోషిమా, నాగసాకి ప్రజానీకంపై ఆమెరికా కురిపించిన ఆటంబాంబుల విషమ ఫలితాలను ఆ దేశం నేటికీ అనుభవిస్తూనే ఉన్నది. అయినా కొందరు దేశాధి నేతలు (పాలకులు) ఇప్పటికీ కళ్లు తెరవక, చరిత్ర గుణపాఠాలు నేర్వక, ఆధిపత్య స్వార్థంతో, జాత్యాహంకారంతో, మతోన్మాదంతో యుద్ధాలకు తెగబడుతూనే ఉన్నారు. తానుపట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్నట్టు మూర?ంగా వ్యవహరిస్తున్నారు. ఏకపక్షంగా యుద్ధ దాడులు చేస్తూ ఆయా దేశాలను లొంగదీసు కోవాలని చూస్తున్నారు. అక్కడి దేశవనరులు, సహజ సంపద, గనులు, చమురులను కొల్లగొట్టాలని పన్నాగాలు పన్ను తున్నారు. ఆ కారణంతో ఆ దేశ ప్రజలను నయాబానిసలుగా మార్చడం లేదా పొరుగుదేశాలకు కాందిశీకులుగా తరిమిగొట్టే నరరూప రాక్షసులుగా మారుతున్నారు. వీరు ప్రజల ప్రాణాలకు వీసమెత్తు విలువ నీయరు. కరడుగట్టిన అమానుషత్వమే వీరి నరనరాన జీర్ణించుకు పోయినట్టున్నది. పైపై రూపాలేమైనా కావచ్చుగానీ, కామ్రేడ్ లెనిన్ చెప్పినట్లు అంతిమంగా ఇవి సామ్రాజ్యవాద మార్కెట్ దోపిడీకై సాగే యుద్ధాలని మనం మరువకూడదు. ఇజ్రాయిల్- పాలస్తీనా (గాజా)పై యుద్ధదాడి చేస్తూనే ఇప్పుడు తాజాగా మరల ఇరాన్‌తో యుద్ధపోరుకు తలబడింది. 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరిట ఇజ్రాయిల్ అతిదుర్మార్గంగా ఇరాన్‌లో చొరబడి యురేనియం శుద్ధి కేంద్రాలను ధ్వంసం చేస్తున్నది. అణుబాంబు తయారీకి ఇరాన్ అన్ని ఏర్పాట్లు చేసుకున్నదని, ఆ ముప్పునుండి తప్పిం చుకునేందునే తాము ముందస్తు దాడికి దిగామని ఇజ్రాయిల్ నేత నెతన్యాహు అంటున్నాడు.

ఇరాన్ నేత ఖొమైనీ అంతమైతేనే యుద్ధానికి ముగింపు అని వాదిస్తున్నాడు. 'ఖొమైనీని మేం ఇప్పుడే చంపం. ఆయన ఎక్కడ దాక్కున్నాడో ఆ జాడ మాకు తెలుసు. అసలే మాకు ఓపిక తక్కువ. త్వరగా భేషరతుగా ఇరాన్ లొంగిపోతే మంచిది' అని ట్రంప్ తన వాచాల త్వాన్ని ప్రదర్శిస్తున్నాడు. అంతే కాదు ఇరాన్ రాజధాని టెహ్రాన్‌ను తక్షణమే ప్రజలు ఖాళీ చేయాలని హుకుం జారీ చేస్తున్నాడు. గాజా మాదిరి ఇరాన్‌ను కూడా ధ్వంసం చేసి చేజిక్కుంచు కోవాలనేది ట్రంప్ కుట్రగా కనపడుతున్నది. అయితే ఈ యుద్ధం ఎంత కాలం సాగుతుంది? ఎంత విధ్వంసం జరుగుతుంది? ఎన్ని ప్రాణాలు నిర్దాక్షిణ్యంగా గాలిలో కలసిపోతాయి? ఈ యుద్ధం పశ్చిమాసియా అంతా వ్యాపించి, కడకు మరో ప్రపంచయుద్ధానికి దారితీస్తుందా..? అనేదే యావత్ మానవాళి ముందున్న ప్రశ్న. ట్రంప్ రెండో రాకడ అనంతరం యుద్ధజ్వాలలు ఎగిసేగిసి పడుతున్నాయి. తన జోక్యంతోనే శాంతి లభిస్తుంది అని ట్రంప్ ఎన్ని ప్రగల్భాలు పలికినా రష్యా ఉక్రెయిన్ యుద్ధం అంతం కాలేదు. గాజా సమూల ధ్వంసం వరకూ ఇజ్రాయిల్ దాడులు కొనసాగుతూనే ఉంటాయని ఆదేశ నేత నెతన్యాహూ ప్రకటిస్తునే ఉన్నాడు. ట్రంప్ కూడా తన టూరిజం, రిసార్టుల వ్యాపారం కోసం గాజా వాసులను ఆ ప్రాంతం నుండి ఖాళీ చేయమని బెదిరి స్తున్నాడు. ఐక్యరాజ్యసమితి శాంతి నియమాలు, అంతర్జాతీయ కోర్టు నిబంధనలను వీరిరువురూ అసలు లెక్కజేయటం లేదు. భారత్- పాక్ మధ్య జరిగిన యుద్ధం తనవల్లే ఆగిందని ట్రంప్ ఒక పక్క చెప్తూనే మరో పక్క ఉగ్రవాద చర్యలకు ఊతం ఇస్తున్నాడు. ఇప్పుడు ఇరాన్‌పై ఇజ్రాయిల్ కాలుదువ్వడానికి కారకుడ య్యాడు. ట్రంప్ అమానుష, నీతి బాహ్య చర్యలకు వ్యతిరేకంగా, సొంత దేశం అమెరికాలోనే లక్షలాది మంది ప్రజలకు 'నో-కెంగ్' ఉద్యమం పేరిట రోడ్ల మీదకు వస్తున్న విషయం తెలిసిందే. అయితే మన భారత దేశం తొలి నుండి శాంతి కాముకదేశం. సత్యం %-% అహింసల ప్రాతిపదికపై వెలసిల్లిన గౌతమ బుద్ధుని త్రిరత్నాలు దేశగతిని మార్చాయంటే అతిశయోక్తి కాదు. బుద్ధం శరణం గచ్ఛామి! సంఘం శరణం గచ్ఛామి! ధర్మం శరణం గచ్ఛామి శాంతి ఫరిడవిల్లడానికి కారణభూతమవు తున్నాయి. సంపూర్ణ వికాసం కోసం బౌద్ధం, శ్రమైక జీవనం కోసం సంఘం, పరస్పర శాంతి-సహకారం కోసం ధర్మం ప్రతి వ్యక్తికి అవసరం. ఈ మార్గంలోనే గ్రామాలు, నగరాలు, రాజ్యాలు, దేశాలు ప్రగతి పథంలో సాగుతున్నాయి. ప్రజాస్వామ్యానికి ఇదే ప్రాతిపదిక. ప్రజాస్వామ్యంలో చర్చలు ఉంటాయి. ఎదుటివారిని అర్థం చేసుకోవాలనే సంస్కారం ఉంటుంది. నాతో పాటు అందరూ సమానమే అన్ని స్పృహ ఉంటుంది. ఇచ్చిపుచ్చు కునే గౌరవ మర్యాదలు ఉంటాయి. ఇలాంటి చోట ఆధిపత్యానికి అహం కారానికి తావే ఉండదు. ఉమ్మడి శ్రేయస్కరమే తప్ప రెండో మాటకు స్థానమే ఉండదు. ఇవన్నీ మన జీవన శైలిలో నిబిడీకృ తమై ఉన్నాయి. బౌద్ధాన్ని త్రికరణశుద్ధిగా ఆచరించిన ఆశోకుని ధర్మచక్రాన్ని మనం మన జాతీయ పతాకంలో కేంద్ర స్థానంలో నిలుపు కున్నాము. చక్రంలోని 24 ఆకులు (రేఖలు) 24 గంటలకు సంకేతంగా నిరంతరం ధర్మపథంలో సాగాలని బోధిస్తున్నాయి. రెండవ ప్రపంచయుద్ధానంతరం ప్రపంచశాంతి కోసం ప్రప్రథమంగా 1949 ఏప్రిల్‌లో పారిస్‌లోనూ, ప్రాగ్‌లోనూ మహాసభలు జరిగాయి. 72 దేశాల నుండి రెండు వేలకు పైగా ప్రతినిధులు హాజరయ్యారు.

సమస్త దేశాల ప్రయోజనాలను రక్షించి సుస్థిర శాంతి స్థాపనే ప్రపంచ శాంతి సమితి లక్ష్యం అని ఉద్ఘాటించారు. 'మానవాళికి నేడు శాంతి అత్యంత ముఖ్యమై నది. శాంతి సాధనలో మనమంతా, సహచరులం' అని అప్పటి మన తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తెలిపారు. 'మారణా యుధాలను మనం నాశనం చేయకముందే మనం వాటిని నాశనం చేయడం ఉత్తమం' అని జాన్.ఎఫ్. కెన్నడీ అదే సందర్భంలో అన్నారు. ఈ మాటలు చాలా విలువైనవి, ఆచరించదగ్గవి. ఆ తర్వాత మన దేశం అలీన దేశాల కూటమి స్థాపనకు, సారథ్యానికి కీలక భూమిక పోషించిన విషయం తెలిసిందే. 1971లో బంగ్లాదేశ్ విముక్తి కోసం పాకిస్తాన్‌తో యుద్ధం చేయాల్సి వచ్చనపుడు యావత్ దేశం రాజకీయా లకు అతీతంగా ఒక్కటిగా నిలిచింది. అలాగే ఇటీవల పహల్గాంలో ఉగ్రవాద దాడులకు వ్యతిరేకంగా సాగిన ఆపరేషన్ సిందూర్ చర్యలకు దేశం ఒక్కటిగా మద్దతు తెలిపింది. విపక్షాలకు చెందిన శశిథరూర్, కనిమొళి, జాన్‌బ్రిట్రాస్, అసదుద్దీన్ ఒవైసీ వంటి వారు విదేశీ వేదికలపై పాక్ ఉగ్రవాదాన్ని నిర్ద్వంద్వంగా ఎండగట్టారు. మన వైఖరి విస్పష్టంగా తెలిపారు. భారతీయుల శాంతి కాముకత విశ్వ వాప్తంగా మరోసారి వెల్లడైంది. 'భిన్నత్వంలో ఏకత్వమే మా బలం' అని భారత్ సగర్వంగా చాటగలిగింది. అయితే యుద్ధోన్మాద, ఉగ్రవాద మూలాలు తెలుసుకుని చైతన్యంతో వ్యవహరించడం సర్వదా శ్రేయస్కరం. పాకిస్తాన్ ఉగ్రవాదానికి అమెరికా ఊతం ఇస్తున్నట్టు తెలుస్తూనే ఉన్నది. ఈ ఉగ్రవాదం మత పరిధిని దాటి అమెరికాకు లంగిపోతున్నది. అమెరికా కూడా స్వీయ ప్రయోజనానికి ఉగ్రవాదాన్ని వాడుకుంటున్నది. చాలా ఉగ్రవాద సంస్థల మూలాలు మతోన్మాద గర్భంలో పురుడు పోసుకుం టాయి. బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి పుట్టిన వికృత కవలపిల్లలే ముస్లిం మతోన్మాదం – హిందు మతోన్మాదం అన్నది చరిత్ర కారుల వర్ణన. ద్విజాతి సిద్ధాంతాన్ని ఒకవైపు జిన్నా, మరోవైపు సావర్కర్ వంటి వారు బలపరచడంలో మన దేశం రెండు ముక్కలై లక్షలాదిమంది మృతదేహాల మధ్యన మనకు స్వాతంత్ర్యం లభించింది. అనంతరం హిందూ-ముస్లిం భారు భారు అని పిలుపునిచ్చిన మహాత్మాగాంధీ కూడా హిందూ మతోన్మాది గాడ్సే చేతిలో హతమ్వడం జగద్విదితం. యుద్ధోన్మాదం, మతోన్మాదం, ఉగ్రవాద హింసోన్మాదం ఇవి ఏవైనా ప్రజల ప్రాణాలను చాలా సులభంగా బలికొనేవే. ఆధిపత్య అహంకార పడగనీడలో ఇవి నిత్యం బుసకొడుతూనే ఉంటాయి. దీనికి విరుగుడు సత్యాహింసలతో కూడిన నిజమైన ప్రజాస్వామ్య మార్గమే శరణ్యమని మరోసారి మననం చేసుకోక తప్పదు.

# నిబద్ధత గల నేత వీపీ సింగ్

భారత దేశ రాజకీయాలలో తనదంటూ ప్రత్యేక ముద్ర వేసిన నేత విశ్వనాథ్ ప్రతాప్ సింగ్. ప్రధానమంత్రి కావడానికి ముందు అవినీతిపై పోరాడటానికి అధికారాన్ని త్యాగం చేసిన ఆదర్శ నేత ఆయన. వీపీ సింగ్ అవినీతిని జాతీయ సమస్యగా మార్చారు. వివాదాస్పదమైన బోఫోర్స్ తుపాకీ ఒప్పందంపై రాజీవ్ గాంధీ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టారు. అవినీతికి వ్యతిరేకంగా తన పోరాటాన్ని వీధుల్లోకి తీసుకెళ్లడానికి కేబినెట్ నుండి రాజీనామా చేశారు. హెచ్‌డిడబ్ల్యూ జలాంతర్గామి ఒప్పందానికి సంబంధించిన విచారణపై అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీతో విభేదాల కారణంగా తాను రాజీనామా చేశానని 2005 లో శేఖర్ గుప్తాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. రక్షణ ఒప్పందాలలో అవినీతి 1989 లోక్‌సభ ఎన్నికలలో కేంద్ర సమస్యగా మారింది. అంతేగాక 1990 ఆగస్టులో, విపి సింగ్ పార్లమెంటులో చాలాకాలంగా మరచిపోయిన మండల్ కమిషన్ నివేదిక సిఫారసులను ప్రవేశపెట్టి, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ఓబిసి సమాజ రిజర్వేషన్లకు మార్గం సుగమం చేసిన ప్రధానిగా చరిత్రలో మిగిలి పోయారు. వీపీ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన జీవితంలో కొన్ని ముఖ్యాంశాలను గుర్తు చేసుకునే చిరు ప్రయత్నం. విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ (జూన్ 25, 1931 – నవంబరు 27, 2008) భారతదేశ ఏడవ ప్రధాన మంత్రిగా 1989 నుండి 1990 వరకు పనిచేసారు. ఆ సమయంలోనే మండల్ కమిషన్ నివేదిక ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలలో వెనుకబడిన కులాలకు 27% రిజర్వేషన్ కల్పించాలని నిర్ణయించారు. వీపీ సింగ్ 1931 జూన్ 25 న మండా ఎస్టేట్ ను పరిపాలించిన రాజపుత్ర జమీందారీ కుటుంబంలో జన్మించారు. అయన డెహ్రాడూన్ లోని కలనల్ బ్రౌన్ కేంబ్రిడ్జ్ స్కూలులోబీ అలహాబాద్, పూణె విశ్వవిద్యాలయాలలో చదివారు. రాజస్థాన్ లోని డియోగర్ – మడారియా రాజు కుమార్తె అయిన సితా కుమారిని 1955 జూన్ 25 న వివాహం చేసుకున్నారు. ఇది పెద్దలు కుదిర్చిన పెళ్ళి. ఈ వివాహం జరిగినపుడు ఆయనకు 24 సంవత్సరాలు, ఆమెకు 18 సంవత్సరాలు. 1969లో ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర శాసన సభకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున సభ్యుడయ్యారు. 1971 లో లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1974లో ప్రధానమంత్రి ఇందిరా గాంధీ మంత్రి వర్గంలో వాణిజ్య శాఖ ఉపమంత్రిగా బాధ్యతలు స్వీకరించాడు. 1976 నుండి 1977 వరకు వాణిజ్య శాఖామంత్రిగా తన సేవలనందించారు. 1980లో జనతా పార్టీ తరువాత ఇందిరా గాంధీ మరల ఎన్నుకోబడినప్పుడు, ఇందిర ఆయన్ని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిని చేసింది. అలా 1980–82 వరకు పని చేశారు. 1983లో తిరిగి వాణిజ్య మంత్రి పదవిని పొందారు. 1984 సార్వత్రిక ఎన్నికల తరువాత భారతదేశ 10వ కేబినెట్ లో ఆర్థిక మంత్రిగా రాజీవ్ గాంధీచే నియమితు డయ్యారు. బహుశా గతంలో కాంగ్రెస్ పార్టీకి ఆర్థిక సహాయాన్ని అందించిన పారిశ్రామిక వేత్తలపై ఆదాయపు పన్ను శాఖ దాడులు జరుపుతున్నందున ఆ పదవి నుండి తొలగించ బడ్డారు. ఆర్థిక మంత్రిత్వ శాఖనుండి ప్రక్కకు తప్పించినప్పటికీ, సింగ్ కు దేశ ప్రజలలో ఉన్న జనాదరణ కారణంగా 1987 జనవరిలో రక్షణ మంత్రి బాధ్యతలను అప్పగించారు. నాలుగు వందల 155ఎంఎం శతఘ్నులను స్వీడిష్ కంపెనీ ఏబీ బోఫోర్స్ కంపెనీ నుంచి 1437 కోట్ల రూపాయల ఖర్చుతో కొనడానికి ఒప్పందం కుదిరిన విషయంలో, భారతదేశం, స్వీడన్ ప్రభుత్వాల్లోని పెద్దల మధ్య జరిగిన అవకతవకలపై దృష్టి సారించారు. ఈ అంశం రాజీవ్ గాంధీ ప్రభుత్వాన్ని కుదిపేసింది. దానిపై దర్యాప్తు చేయించడానికి ముందే ఆయనను క్యాబినెట్ నుండి తొలగించారు. ఫలితంగా సింగ్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి, లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేసాడు. 1989 ఎన్నికలలో రాజీవ్ గాంధీని పదవినుంచి తొలగించటానికి, ఆయనకు వ్యతిరేకంగా వామపక్షాలు, భారతీయ జనతా పార్టీతో కలసి ఒక కూటమి ఏర్పాటు చేయడానికి సింగ్ బాధ్యత వహించారు. 1989లో ఆయన పాత్ర భారత రాజకీయాల దిశను మార్చింది. కాంగ్రెస్ పార్టీ నుండి బయటికి వచ్చిన తరువాత సింగ్... అరుణ్ నెహ్రూ, అరిఫ్ మొహమ్మద్ ఖాన్ లతో కలసి జనమోర్చా పేరుతో ప్రతిపక్ష పార్టీని ప్రారంభించారు. అలహాబాద్ లోక్‌సభకు జరిగిన ఉపన్నికలలో సునీల్ శాస్త్రిని ఓడించి తిరిగి ఎన్నుకైనారు. 1988 అక్టోబరు 11 న జనతాపార్టీ సంకీర్ణం నాయకుడు జయప్రకాశ్ నారాయణ్ జన్మదినం సందర్భంగా రాజీవ్ గాంధీని వ్యతిరేకించే పార్టీలైన జనమోర్చా, జనతాపార్టీ, లోక్‌దళ్, కాంగ్రెస్ (ఎస్) పార్టీలను కలిపి జనతాదళ్ పార్టీని స్థాపించారు. జనతాదళ్ పార్టీకి అధ్యక్షుడైనారు. ద్రవిడ మున్నేట్ర ఖగజం, తెలుగుదేశం పార్టీ, అసోం గణపరిషత్ వంటి ప్రాంతీయ పార్టీలతో కలసి జనతాదళ్ పార్టీ నేషనల్ ఫ్రంట్ పేరుతో సంకీర్ణ దళం ఏర్పడినది. దీనికి వి.పి.సింగ్ కన్వీనరుగా, ఎన్.టి.రామారావు అధ్యక్షునిగా, పర్వతనేని ఉపేంద్ర జనరల్ సెక్రటరీగా నియమితులయ్యారు. 1989 సార్వత్రిక ఎన్నికలలో నేషనల్ ఫ్రంటు, కాంగ్రెస్ వ్యతిరేక పక్షాలైన భారతీయ జనతా పార్టీ, వామపక్ష పార్టీల (రెండు ప్రధాన ప్రతిపక్ష పార్టీలను)తో కలసి సీట్ల సర్దుబాటు చేసుకొని పోటీ చేసింది. అటల్ బిహారీ వాజపేయి, లాల్ కృష్ణ అద్వానీల నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు), కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా వంటి వామపక్షాలు ప్రభుత్వం బయటి నుండి మద్దతు ఇవ్వడంతో ప్రభుత్వం ఏర్పడింది. పార్లమెంటు సెంట్రల్ హాల్ లో 1989 డిసెంబరు 1 జరిగిన సమవేశం ద్వారా వి.పి.సింగ్ ప్రధానమంత్రిగా ఎన్నుకోబడి, 1989 డిసెంబరు 2 న భారత దేశ 7వ ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి, 1990 నవంబరు 10 వరకు ఒక సంవత్సరం లోపే ప్రధానమంత్రిగా పనిచేసారు. మార్చి 1990 లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో సింగ్ సంకీర్ణ పభుత్వం పార్లమెంటు లోని రెండు సభలలో నియంత్రణ సాధించింది. ఈ కాలంలో జనతాదళ్ పార్టీ ఐదు రాష్ట్రాలలో అధికారం చేజిక్కించుకుంది. హర్యానా రాష్ట్రంలోని ఓం ప్రకాష్ చౌతాలా ప్రభుత్వం, గుజరాత్ లోని చిమన్ భాయ్ పటేల్ ప్రభుత్వం, ఒడిశాలోని బిజూ పట్నాయక్ ప్రభుత్వం, బీహార్ లోని లాలూ ప్రసాద్ యాదవ్ ప్రభుత్వం, ఉత్తరప్రదేశ్ లోని ములాయం సింగ్ యదవ్ ప్రభుత్వాలను జనతాదళ్ పార్టీ ఏర్పరచింది. నేషనల్ ఫ్రంటులోని మిత్రపక్షాలైన ఎన్.టి రమారావు, ప్రఫుల్ల కుమార్ మహంతా కూడా ప్రభుత్వాలను ఏర్పరచారు. జనతాదళ్ కేరళ రాష్ట్రంలోని ఇ.కె.నాయనార్ తో, రాజస్థాన్ లో భైరాన్ సింగ్ షెకావత్ తో కూడా అధికారాన్ని పంచుకుంది. మండల్ కమిషన్ భారత దేశంలోని సామాజిక, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల పరిస్థితులని అధ్యయనం చేసే కమీషన్. దీనిని 1979 జనవరి 1 న అప్పటి జనతాపార్టీ కి చెందిన భారత ప్రధానమంత్రి మొరార్జీ దేశాయ్ చే ప్రారంభించ బడినది. ఆ కాలంలో ఏర్పాటు చేసిన కమిషన్ ఛైర్మన్ గా బి.పి.మండల్ వ్యవహరించారు. అయన రూపొందించిన మండల్ కమిషన్ నివేదిక భారత దేశంలో వెనుక బడిన తరగతులు, యితర వెనుక బడిన తరగతులుగా సూచించ బడిన కులాలకు సామాన్య జన స్రవంతిలో అనుసంధానం చేసే మార్గాలను అధ్యయనం చేసి క్రమ బద్ధము, న్యాయ బద్ధమూ అయిన విధాన నిర్మాణాన్ని ప్రభుత్వానికి సమర్పించింది. కానీ ఆ సమయానికి మురార్జీ దేశాయి ప్రధాని పదవినుండి వైదొలగ వలసి వచ్చింది. తరువాత కాంగ్రెస్ పాలనలో సుమారు 10 సంవత్సరాలు మండల్ కమిషన్ నివేదిక బుట్ట దాఖలు అయిపోయింది. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం పతనమై వి.పి. సింగ్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మండల్ కమీషన్ నివేదికకు తన ప్రభుత్వ ఆమోద ముద్ర వేసాడు. ఓబిసి రిజర్వేషన్లను (క్రిమీలేయర్ కంటే దిగువన) 2008 లో సుప్రీం కోర్టు సమర్థించింది. అయన పాలనా సమయంలో శ్రీలంకలోని తమిళ వేర్పాటు వాద ఉద్యమాన్ని ఎదుర్కోవడానికి అంతకు పూర్వం రాజీవ్ గాంధీ భారత సైన్యాన్ని పంపించి చేపట్టిన, విఫలమైన ఆపరేషన్‌కు ముగింపు పలకాలని నిర్ణయించారు. భారత సరిహద్దులో యుద్ధాన్ని ప్రారంభించేందుకు బెనజీర్ భుట్టో నేతృత్వంలోని పాకిస్తాన్ చేసిన ప్రయత్నాలను ఆయన అడ్డుకున్నారు. వి.పి.సింగ్ 2008 నవంబరు 27 న న్యూఢిల్లీ లోని అపోలో ఆసుపత్రిలో మరణించారు. 2008 నవంబరు 29 న అలహాబాదు లోని గంగా నదీ తీరంలో దహనం చేసారు.

# బీసీ రిజర్వేషన్లపై భిన్నస్వరాలు

స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజాస్వామ్య నిర్మాణానికి మూలాధార స్తంభాలు. పంచాయతీలు, మున్సిపాలిటీలూ, నగరపాలక సంస్థలూ ప్రజలకు దగ్గరగా ఉండి సేవలు అందించే నియంత్రణ వ్యవస్థలుగా పనిచేస్తాయి. ప్రజల ప్రత్యక్ష ఓట్లతో ఏర్పడే ఈ శక్తి కేంద్రాల్లో అన్ని సామాజిక వర్గాలకూ సమాన ప్రాతినిధ్యం కల్పించాలన్నదే రాజ్యాంగ లక్ష్యం. అందుకే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు అమలులో ఉన్నాయి. అయితే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల శాతాన్ని 42శాతం పెంచిన చట్టం చేసిన నేపథ్యంలో చట్టబద్ధత, ఎన్నికల నిర్వహణ, రాజకీయ ఉద్దేశ్యం వంటి అంశాల్లో వివాదాలు చెలరేగాయి. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. గతంలో అమలులో ఉన్న 34 శాతంతో పోలిస్తే ఇది 8 శాతం పెంపు. బీసీలకు ప్రాధాన్యతనిచ్చే ఉద్దేశంతో పాటు, రాజకీయంగా వారిని ఆకర్షించాలన్న వ్యూహాత్మక దృష్టితోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టుగా విశ్లేషకులు భావిస్తున్నారు. కానీ ఇది న్యాయపరంగా నిలబడగలదా? అన్న ప్రశ్న తీవ్రంగా ఉత్పన్నమవుతోంది. భారత రాజ్యాంగంలోని 73వ, 74వ సవరణలు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పించేందుకు మార్గనిర్దేశం చేస్తాయి. అయితే సుప్రీం కోర్టు పలు తీర్పుల ద్వారా కొన్ని ప్రమాణాలను ఖరారు చేసింది ౹ రిజర్వేషన్ల మొత్తం 50 శాతాన్ని మించకూడ దన్నది ప్రధాన నిబంధన. అయితే తప్పని సందర్భాల్లో మూడు కీలక ప్రమాణాలు నిరూపించాల్సిన అవసరం ఉంది: (1) బీసీ జనాభా ఆధారిత విశ్లేషణ, (2) బీసీల రాజకీయ వెనుకబాటు నిర్ధారణకు నిపుణుల కమిషన్ నివేదిక, (3) 50 శాతం మించకుండా నియంత్రణ. తెలంగాణ ప్రభుత్వం తాజా నిర్ణయంలో ఈ మూడు ప్రమాణాల్లో ఏదీ నిరూపణకు నోచుకోలేదన్నది న్యాయవాదుల అభిప్రాయం. ఈ పరిస్థితుల్లో ఎన్నికల నిర్వహణ వ్యవధిపై ప్రభుత్వ అఫిడవిట్, ఎన్నికల కమిషనర్ అభిప్రాయాల్లో కూడా భేదాలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వం 30 రోజులు అవసరమని పేర్కొంటే, ఎన్నికల కమిషనర్ ప్రకారం రిజర్వేషన్ల పునర్విభజన, గెజిట్ ప్రకటన, డేటా పరిశీలన వంటి ప్రక్రియల నిమిత్తం 60 రోజులు అవసరమని స్పష్టం చేశారు. ఈ సమయ ప్రమాణాల మధ్య ఉన్న వ్యత్యాసం ఎన్నికల ప్రక్రియను మరింత ఆలస్యానికి గురిచేసే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల పదవులకు ఎన్నికలు జరగాల్సి ఉంది. అందులో 42 శాతం స్థానాలకు బీసీలకు రిజర్వేషన్ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంది. కొత్త రిజర్వేషన్ అమలుతో ఈ సంఖ్య మరింత పెరగనుంది. అయితే ఈ మొత్తాన్ని సమర్థవంతంగా నిర్వహించాలంటే ప్రభుత్వం నుంచి ఎన్నికల కమిషన్‌కు సరైన సమాచారం, సకాలంలో డేటా అందాల్సిన అవసరం ఉంది. ఇదే ఆలస్యం అయితే ప్రజాస్వామ్య పరిపాలనలో ఖాళీ ఏర్పడే ప్రమాదం ఉంది. రాజకీయ కోణంలో ఈ నిర్ణయం బీసీ వర్గాలను ఆకర్షించాలన్న వ్యూహంగా కనిపిస్తున్నా, న్యాయస్థానంలో దీని వెనుక ఉన్న ప్రక్రియ సుస్థిరంగా లేకపోతే, అధికార పార్టీకి పరాభవం తప్పదు. ఎన్నికల ప్రక్రియ ఆగిపోతే స్థానిక పరిపాలన కుంటు పడి ఎన్నికల నిర్వహణలో జాప్యం అనివార్యం కావచ్చు. ఇది ప్రజా ప్రజా ప్రతినిధులకు, పార్టీలకు మాత్రమే కాదు, ప్రజలకూ నష్టమే. ఇక కేంద్ర ప్రభుత్వ వైఖరి కూడా ప్రాధాన్యతగా మారింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన రాష్ట్ర నిర్ణయంపై కేంద్రం స్పందించే విధానం విశేష చర్చకు దారి తీస్తున్నది. సాధారణంగా రాష్ట్రాల ఎన్నికల ప్రక్రియలో కేంద్ర ప్రమేయం ఉండదు. కానీ రిజర్వేషన్ల విధానం రాజ్యాంగ పరిమితులకు విరుద్ధమైతే కోర్టు అభ్యర్థించిన సందర్భంలో కేంద్రం తన అభిప్రాయాన్ని తెలియజేస్తుంది. గతంలో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశాలలో కేంద్రం తన అభిప్రాయాన్ని వెల్లడించిన సందర్భాలు ఉన్నాయి ౹ బీసీలకు రిజర్వేషన్ అవసరమే కానీ చట్టబద్ధత అవసరం అన్నదే కేంద్ర స్థాయి వైఖరి. ఇటీవల ఎన్డీఏ కూటమిలో కొత్త బీసీ నేతలకు ప్రాధాన్యత ఇచ్చినదాన్ని బీజేపీ వ్యూహాత్మక రాజకీయంగా పరిగణించవచ్చు. బీసీ ఓటు బ్యాంకును ఆకర్షించాలన్న రాజకీయ వ్యూహంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం బయటకు తటస్థంగా కనిపించడంతో పాటు లోపల రాజకీయ ప్రయోజనాలను కలిసివచ్చే రీతిలో వ్యవహరించ వచ్చన్న అనుమానాలు వెలుగు చూస్తున్నాయి. అయినా రిజర్వేషన్ వ్యవహారంలో మాత్రం కేంద్రం చాలా జాగ్రత్తగా స్పందించే అవకాశం ఎక్కువగా ఉంది. ఇక్కడ మరో కీలక అంశం ౹ జాతీయ బీసీ జనగణన డేటా లేకపోయినా, రాష్ట్ర ప్రభుత్వం తక్కువ స్థాయిలో సర్వేలు, కమిషన్ నివేదికల ఆధారంగా రిజర్వేషన్లను సజావుగా అమలు చేయవచ్చున్న న్యాయ అభిప్రాయాలున్నాయి. తెలంగాణ ప్రభుత్వం కూడా ఇలాంటివి చేపడితే కేంద్రం నుంచి వ్యతిరేక స్పందన తక్కువగా ఉండే అవకాశం ఉంది. గతంలో కేంద్రం తరచుగా రాష్ట్రాలకు స్వతంత్ర నిర్ణయాధికారం ఉందన్న అభిప్రాయాన్ని వెల్లడించిన సందర్భాలున్నాయి. తుది విశ్లేషణలో చూస్తే ౹ బీసీ రిజర్వేషన్ అంశం ఒక సామాజిక న్యాయ విధానం అయినప్పటికీ, అది రాజ్యాంగ ప్రమాణాలకు లోబడి అమలవ్వాలి. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరగడం ప్రజాస్వామ్యంలో అవసరమే కానీ, చట్టపరమైన ప్రమాణాలను పక్కన పెట్టి ఆ లక్ష్యాన్ని సాధించలేం. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సామాజికంగా సమర్థనీయమైనదైనా, న్యాయస్థానాల్లో నిలబడగలగాలంటే ప్రక్రియా పరంగా పటిష్టత అవసరం. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో వైఖరిని స్పష్టం చేసి, న్యాయ ప్రమాణాలను గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణే ఈ సంక్షోభం పరిష్కారానికి మార్గం.

# ఎమర్జెన్సీలో హక్కుల కాలరాత

స్వతంత్ర భారతదేశ చరిత్రలో అత్యంత వివాదాస్పదమైన కాలమది. ప్రజల కనీస హక్కులను కాలరాస్తూ 1975 జూన్ 25న అప్పటి భారత ప్రధాని ఇందిరాగాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించిన మరిచి పోలేని దినమది. ఎమర్జెన్సీ అమలైన ఆ 21 నెలలు స్వతంత్ర భారత చరిత్రలో వాస్తవంగా చీకటి రోజులు. అంతకు ముందు దేశంలో రెండు సార్లు అత్యవసర పరిస్థితి విధించారు. తొలిసారి 1962లో చైనాతో యుద్ధం, 1971లో పాకిస్థాన్‌తో యుద్ధం సమయంలోనూ అత్యవరసర పరిస్థితి ప్రకటించారు. కానీ మూడవ సారి యుద్ధమేదీ లేకపోగా, 1975 జూన్ 25న నాటి ప్రధాని ఇందిరా గాంధీ ఏకపక్షంగా వ్యవహరించి దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితిని విధించారు. అంతర్గత అలజడి పేరుతో ఎమర్జెన్సీ విధించిన నాటి ప్రధాని ఇందిరా గాంధీ... తన రాజకీయ ప్రత్యర్థులను జైలుకు పంపారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో అత్యంత వివాదస్పదమైన నిర్ణయాల్లో ఈ అత్యవసర పరిస్థితి ఒకటి. ఇందిర సిఫార్సుతో రాజ్యాంగం లోని ఆర్టికల్ 352 (1)లోని అంతర్గత అత్యవసర పరిస్థితి నిబంధన వినియో గించుకుని నాటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ 1975 జూన్ 25 అర్థరాత్రి 11.45 నిమిషాలకు ఎమర్జెన్సీ విధిస్తున్నట్టు ప్రకటించారు. జాతీయ అత్యవసర పరిస్థితిలో ప్రజల కనీస హక్కులను కాలరాస్తూ 21 నెలల పాటు అప్రకటిత నియంతృత్వ పాలనలో దేశం చేదు అనుభవాలు అనుభూతులు, అనుభూతులను చవి చూసింది. అందుకే జూన్ 25ను భారత ప్రజాస్వామ్యానికి చీకటి రోజుగా అభివర్ణిస్తారు. అత్యయిక స్థితి విధించిన వెంటనే ప్రతిపక్ష నేతలను అరెస్ట్ చేశారు. జయప్రకాశ్ నారాయణ్, అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్‌కే ఆడ్వాణీ, జార్జ్ ఫెర్నాండెజ్, చరణ్ సింగ్, మొరార్జీ దేశాయ్, నానాజీ దేశ్‌ముఖ్, మధు దండావతే, రామకృష్ణ హెగ్డే, సికందర్ భక్త్, హెచ్‌డీ దేవెగౌడ, అరుణ్ జైట్లీ, రవిశంకర్ ప్రసాద్, రామ్ విలాస్ పాస్వాన్, సుబ్రమణ్య స్వామి, లాలు ప్రసాద్ యాదవ్, నితీశ్ కుమార్.. ఇలా ప్రతిపక్షాల నేతల తో దేశ భద్రతకు ముప్పుందంటూ వారిని జైల్లో పెట్టడం జరిగింది. ఎన్నికల వాయిదా, ప్రభుత్వ వ్యతిరేకతను అణచి వేయడం, పత్రికలపై నియంత్రించడం లాంటి చర్యలను చేపట్టారు. ఇది 1977 మార్చి 21 వరకు 21 నెలలపాటు కొనసాగింది. ఆదేశాల ద్వారా పరిపాలిస్తూ ఎన్నికలను నిలిపివేసి, పౌరహక్కులు అడ్డుకునే అధికారాన్ని రాష్ట్రపతి ద్వారా అత్యవసర పరిస్థితి ప్రధాన మంత్రికి అందించింది. అంతకు ముందు 1971 సాధారణ ఎన్నికల్లో గరబీ హటావో నినాదంతో 352 పార్లమెంటు స్థానాలను ఇందిర సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ గెలుపొందింది. మరోవైపు రాజ్యసభలోనూ కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఉంది. తిరుగులేని మెజార్టీతో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడంతో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయ్యింది. ఇదే సమయంలో ప్రాంతీయ పార్టీలు సైతం వివిధ రాష్ట్రాల్లో బలపడటం... రాజకీయంగా, ఆర్థికంగా అవి స్వతంత్రంగా వ్యవహరించడంతో ఇందిరా గాంధీని కలవరపెట్టాయి. అలాగే మౌలికాంశాలైన ప్రాథమిక హక్కులు లాంటివి ప్రభావితం చేస్తున్నప్పుడు రాజ్యాంగాన్ని పార్లమెంటు సవరించ కూడదని ప్రఖ్యాత గోలక్ నాథ్ కేసులో సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అయితే ఈ తీర్పును రద్దుచేస్తూ ఇందిర నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ప్రాథమిక హక్కులను ప్రభావితం చేసేలాంటి రాజ్యాంగ సవరణలు కూడా చేయొచ్చని నిరూపించింది. దీంతో న్యాయ వ్యవస్థను ప్రభుత్వ నియంత్రించి నట్టయ్యింది. ఇందిరా గాంధీ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ 1973-75 మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రాజకీయ ఆందోళనలు చెలరేగాయి. వీటన్నింటిలోనూ డిసెంబరు 1973 నుంచి మార్చి 1974 వరకూ గుజరాత్‌లో సాగిన నవ నిర్మాణ్ ఉద్యమం చెప్పుకోదగ్గది. ఇది ఎంతలా అంటే రాష్ట్ర విద్యాశాఖ మంత్రికి వ్యతిరేకంగా సాగిన విద్యార్థి ఉద్యమం చినికి చినికి గాలివానగా మారి ప్రభుత్వాన్ని రద్దుచేసేదాకా సాగింది. తత్ఫలింగా ఆనాటి గుజరాత్ ముఖ్యమంత్రి చిమన్ భాయ్ పటేల్ రాజీనామా చేయడంతో రాష్ట్రపతి పాలన విధించాల్సి వచ్చింది. ఇదే సమయంలో మరింత శక్తిని ఎన్నికైన పరిపాలకుని చేతిలో పెట్టాలంటే రాష్ట్రపతి పాలనే మేలు అంటూ కొంత మంది కాంగ్రెస్ నేతలు సూచించారు. ఇదే సమయంలో బిహార్‌లో కూడా అవినీతి పాలనకు వ్యతిరేకంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థి ఉద్యమం తీవ్రమైంది. అధిక ధరలు, అవినీతికి వ్యతిరేకంగా లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఈ ఉద్యమానికి మద్దతు ఇచ్చారు. జేపీ ఇచ్చిన సంపూర్ణ క్రాంతి పిలుపునకు స్పందిస్తూ దేశ వ్యాప్తంగా ప్రజలు శాంతియుత నిరసనలు కొనసాగించారు. ఎమర్జెన్సీకి ముందు జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడి రాయ్‌బరేలీ స్థానం ఇందిర గెలిచారని, ఆ ఎన్నికను రద్దు చేయాలంటూ ఆమె ప్రధాన ప్రత్యర్థి రాజ్ నారాయణ్ అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఇందిరా గాంధీ ఎన్నిక చెల్లదంటూ 1975 జూన్ 12న అలహాబాద్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. అయితే ఆమె రాజీనామా చేయకుండా హైకోర్టు తీర్పుపై సుప్రీం కోర్టును ఆశ్రయించారు. జూన్ 25న జస్టిస్ కృష్ణ అయ్యర్ అలహాబాద్ హైకోర్టు తీర్పుపై స్టే ఇస్తూ ఇందిర ప్రధాని పదవిలో ఉండొచ్చని, కాకపోతే తుది తీర్పు వెలువడే వరకు ఎంపీగా కొనసాగ కూడదని స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో మాట్లాడవచ్చు కానీ ఓటు వేసే అధికారం ఆమెకు ఉండదని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ విధింపుతో 1975 జూన్ 25న జరిగిన తప్పిదాన్ని 1977 మార్చి 21న ప్రజలు తమ తీర్పుతో సరిచేశారు. 1977 మార్చి ఎన్నికలలో ఇందిర ఘోర పరాజయంతో ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరిగింది.

# రైతులందరికీ రైతు భరోసా నిధులు జమ చేయాలి: బిజెపి



మధిర జూన్ 24 (వుదయం ప్రతినిధి) ప్రతి ఒక్క రైతుకు రైతు భరోసా నిధులు జమ చేయాలని మధిర బీజేపీ ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారికి వినతిపత్రం అందజేశారు.రైతు భరోసా నిధుల జమకాక కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పంట పండే భూములకు పూర్తిగా రైతు భరోసా నిధులు మధిర మండలంలోని కొన్ని గ్రామాలలో జమ చేయలేదు. ఒక రైతుకి ఒకే రెవెన్యూ పరిధిలోని రెండు సర్వే నెంబర్లలో ఒక సర్వే నెంబరుకు రైతు భరోసా జమ చేసి మరో సర్వే నెంబరుకు రైతు భరోసా నిధులు జమ చేయకపోవడం వల్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కావున ప్రతి ఒక్క రైతుకు ప్రభుత్వం చెప్పిన విధంగా రైతు భరోసా నిధులు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని లేకుంటే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని మదిర వ్యవసాయ అధికారికి మధిర భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.మాటూరు రెవిన్యూ పరిధిలోని మాటూరుపేట గ్రామానికి చెందిన గడ్డం వెంకటేశ్వర్లుకీ చెందిన 3.15 కుంటలు భూమిలో కేవలం ఒక సర్వే నెంబర్ కీ మాత్రమే నిధులు జమ అయ్యి 709/అ/3 నెంబర్ లో వున్న 1.25 కుంటల భూమికి నిధులు జమకాలేదు.ప్రతి సంవత్సరం సాగులో ఉన్న భూమికి రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడం దారుణం అదేవిధంగా చల్లా ప్రమీలరాణి కీ చెందిన సర్వే నెంబర్709/అ/1 మరియు,709/ఆ /2 కీ రైతు భరోసా నిధులు జమ కాలేదు.నెల్లూరి రామతులిశమ్మ కీ చెందిన సర్వేనెంబర్708/ఆ /2లో కూడా రైతు భరోసా నిధులు జమ కాలేదు.కావున అధికారులు వెంటనే స్పందించి రైతులందరికీ న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత ఉన్నది అని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ మధిర మండల అధ్యక్షులు గడ్డం శ్రీహరి చౌదరి, టౌన్ అధ్యక్షులు శివరాజు సుమంత్,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు మర్సకట్ల స్వర్ణాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు,పాపట్ల రమేష్, నాగేంద్రబాబు పాల్గొన్నారు

# అర్హులైన పేదలందరికి వెంటనే తెల్ల రేషన్ కార్డులు జారీ చేయాలని

యాదాద్రి భువనగిరి/జూన్ 24 (వుదయం పతినిది):. – మోత్కూర్ లో అర్హులైన పేదలందరికి వెంటనే తెల్ల రేషన్ కార్డులు జారీ చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూర్‌లో సోమవారం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, గత పదేళ్లుగా ప్రజలు కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారని, ఇప్పటికీ వారి ఆవేదనకు పరిష్కారం దొరకలేదని అన్నారు. ప్రజాపాలన, మీ సేవా కేంద్రాల ద్వారా ప్రజలు ఇప్పటికే దరఖాస్తులు సమర్పించినప్పటికీ, వారి అభ్యర్థనలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కుంటి సాకులు చూపుతూ ఇప్పటికే ఉన్న రేషన్ కార్డులను తొలగించకూడదని హితవు పలికారు. ఈ చర్యలు గత ప్రభుత్వ విధానాలనే తలపిస్తున్నాయని, సమయాన్ని వృథా చేయకుండా నిర్దిష్టంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.కొత్తగా పెళ్లైనవారు, కుటుంబాల్లో కొత్తగా పుట్టిన పిల్లల పేర్లు నమోదు చేసుకోవలసిన అవసరం ఉందని, అలాగే ఇప్పటివరకు రేషన్ కార్డు లేని లక్షలాది పేద కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. రేషన్ కార్డులో పేరు తొలగించిన తరువాతే కొత్త దరఖాస్తును పరిగణనలోకి తీసుకుంటామన్న నిబంధన చాలా ఇబ్బందికరంగా ఉందని చెప్పారు.రేషన్ కార్డు లేకపోతే ఆరోగ్యశ్రీ వంటి ప్రభుత్వ పథకాల లబ్ధి నుంచి పేదలు విముఖిత పాలవుతారని, అందువల్ల పాత కార్డులో పేరు తొలగించిన



వెంటనే కొత్త కార్డులో నమోదు చేసే విధానం తీసుకురావాలని సూచించారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల దృష్ట్యా ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో లాగా ప్రతి కార్డుదారుడికి 14 రకాల నిత్యావసర వస్తువులు ఇవ్వాలన్నది ఆయన డిమాండ్. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, దడిపల్లి సైదులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత వరంగల్ కమిషనరేటే మనందరి లక్ష్యం

**–పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**



హనుమకొండ, జూన్ 24(వుదయం జిల్లా ప్రతినిధి) :డ్రగ్స్ రహిత వరంగల్ పోలీస్ కమిషనరేట్‌గా గుర్తింపు సాధించడమే మనందరి లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని డ్రగ్స్ వ్యతిరేకంగా , ప్రజలకు అవగాహన కల్పించేందుకు రూపొం దించిన వాల్‌పోస్టర్లను వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం అవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మత్తుపదార్థాలను ఈ సమాజం నుండి తరిమి కొట్టేందుకు ప్రతి ఒక్కర పౌరుడు భాగస్వాములు కావడంతో పాటు పోలీసులుకు పూర్తి సహకారం అందించాలని. ఈ వారోత్సవారలను పురస్కరించుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని వర్గాల ప్రజలకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించడంతో పాటు, వాటి వినియోగం ద్వారా నష్టాలపై ప్రజలకు పోలీసుల వివరించడం జరుగుతోందని. ముఖ్యంగా ఉన్నత విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ ప్రవైయిట్ పాఠశాల్లో ఈ డ్రగ్స్‌పై అవగాహన కల్పించడంతో పాటు, ర్యాలీలు, డ్రాయింగ్, వ్యాస రచన పోటీలను ఏర్పాటు చేయడం జరుగుతొందని. ఎవరైన మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన తక్షణమే 8712584473 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, సమచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడుతాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపి రవి, సిసిఆర్‌బి ఎసిపి డేవిడ్‌రాజు, ఇన్స్‌స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అమెరికా ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఖండించాలి

**–నారాయణపేటలో సిపిఎం నిరసన**




నారాయణపేట టౌన్ జూన్24(వుదయం ప్రతినిధి) ప్రపంచ శాంతికి భంగం కలిగిస్తున్న సామ్రాజ్యవాద అమెరికా ఇజ్రాయెల్ యుద్ధోన్మాదాన్ని ఖండించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంకట్రామిరెడ్డి పిలుపునిచారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్వాయుధాలు ఉన్నాయన్న నెపంతో ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా దేశాలు దాడికి దిగడం ప్రపంచ దేశాలు ఖండించాలని పిలుపునిచ్చారు.ఇరాన్ లో అన్వాయుధాలు తయారీ ఆనవాళ్ళు ఏమీ లేవని అంతర్జాయ అన్వాయుధాల నియంత్రణ సంస్థ, అమెరికా ఇంటిలిజెన్స్ రిపోర్టులు ఇచ్చినప్పటికీ సామ్రాజ్యవాద అమెరికా దౌర్జన్యానికి పాల్పడుతున్నదని విమర్శించారు. ప్రపంచంలో అమెరికా పెద్దన్న పాత్ర పోషించాలి కానీ యుద్ధాన్ని ఎగదోసి ఎంతోమంది ప్రాణాలను హరిస్తున్నారన్నారు. పశ్చిమ ఆసియా మొత్తం అలజడికి కారణం అమెరికా అనుసరిస్తున్న విధానాలేనని విమర్శించారు. ఇజ్రాయిల్ జాతి అహంకారంతో చుట్టూ ఉన్న దేశాలపై నిత్యం తగువులాటలతో, యుద్ధాలతో మునిగి తేలుతున్నదని విమర్శించారు.ఇరాన్ లో ఉన్న చమురునిల్వలపై కన్నేసి ప్రపంచంపై తన ఆధిపత్యాన్ని చలాయించేందుకు ఇజ్రాయిల్ని కీలుబొమ్మగా వాడుకుంటున్నదని అన్నారు. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తూ ఇరాన్ ప్రభుత్వ సార్వభౌమాధికారాన్ని కాలరాసే అమెరికా బాంబులతో ఇరాన్ పై దాడికి దిగడం హేయామైనా చర్య అని అన్నారు.ప్రపంచ శాంతిని కాపాడాలని కోరారు.భారతదేశ విదేశాంగ విధానం సామ్రాజ్యవాద దేశాలకు వ్యతిరేకంగా ఉన్న మన దేశ వారసత్వాన్ని కొనసాగించాలన్నారు. దుందుడుకు తనంతో వ్యవహారిస్తున్న ట్రంప్ వైఖరిని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఖండించాలన్నారు.ట్రంపు కు భారత్ పాకిస్తాన్ మధ్య యుద్ధం ఆపా అని ఒకసారి,కాదు ఆ రెండు దేశాలే యుద్ధాన్ని విరమించుకున్నాయని మరోసారి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రపంచ శాంతిని కాపాడుతున్నట్లు ప్రపంచ శాంతి నోబెల్ బహుమతి తనకందించాలని మరొకసారి ప్రేలాపాపనలతో ప్రపంచాన్నే ఆశ్చర్యపరుస్తున్న ట్రంపు వైఖరిని ఖండించాలని అన్నారు . ఈ నిరసన కార్యక్రమముకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండమీది బలరాం అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, అంజిలయ్య గౌడ్, జిల్లా నాయకులు కే.కాశప్ప ,రామకృష్ణ, నరహరి ,పవన్,సాయిబాబా, నరసింహ, దామోదర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల జాబితా ప్రకటించకపోవడంపై ఆంతర్యమేమిటో

జయశంకర్ భూపాలపల్లి జూన్ 24(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల జాబితా పేర్లను ప్రకటించకపోవడంపై ఆంతర్యం ఏమిటోనని బీజేపీ మండల అధ్యక్షుడు మనోజ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు పక్క నియోజకవర్గం లో కేవలం ఎమ్మెల్యే గా ఉన్న వారే వారి నియోజకవర్గల్లో ని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం శెర వేగంగా జరుగుతుంటే మంథని నియోజకవర్గం లో ఐటి మినిస్టర్ ఉన్న కూడా కనీసం ఇందిరమ్మ ఇండ్ల ఆమోదం జాబితా రాకపోవడం సిగ్గు చేటు అన్నారు మహాదేవపూర్ మండలం కి 321 కేటాయించరు అందులో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంచుకున్న ఎలకేశ్వరం గ్రామం లో 56 ఇండ్లు ఇస్తే ఇప్పటికి అక్కడ కేవలం 30 మందికి మాత్రమే ప్రొసీడింగ్ కాపీలు ఇచ్చారు మరి మిగిలిన ఇందిరమ్మ ఇండ్లను ఎందుకు ఆపుతున్నారో ప్రజలకు చెప్పాలని అన్నారు మహాదేవపూర్ గ్రామానికి 120 ఇల్లు ఇచ్చామని చెప్తున్నారు ఇస్తే ఎవరికి ఇచ్చారు ఆ జాబితా ఎక్కడుందో చెప్పాలి అని అన్నారు మంత్రికి మహాదేవపూర్ మండల ప్రజలు అంటే ఎందుకు ఇంత చిన్న చూపు ఎందుకో ఇక్కడి ప్రజలు మంత్రికి ఓట్లు వేయలేదా అని ప్రశ్నించారు ఇందిరమ్మ ఇండ్ల విషయమై ఎంపీడీఓ ను వివరణ కోరతే ఇందిరమ్మ కమిటీ లిస్ట్ ఫైనల్ చేసి మంత్రి కి పంపారు వారి దగ్గరి నుండి మాకు ఇంకా ఫైనల్ అయినా లిస్ట్ రాలేదు అని వారు చెప్పడం జరిగిందని మంత్రి ఇండ్ల విషయం లో ఎందుకు జాప్యం వహిస్తున్నారో చెప్పాలని అన్నారు రానున్న రోజుల్లో స్థానిక



సంస్థల ఎన్నికలు ఉన్నందున,ఇండ్ల లిస్ట్ ను ప్రకటించకుండా ఆపుతున్నారా అని మంత్రి వెంటనే స్పందించి మహాదేవపూర్ మండలానికి కేటాయించిన 321 ఇండ్లకు గాను పైలట్ ప్రాజెక్ట్ కింద ఎలకేశ్వరం గ్రామానికి మంజూరు చేసిన 56 తోపాటు మిగిలిన ఇందిరమ్మ ఇండ్ల జాబితా వెంటనే ప్రకటించి అర్హులైన వారికీ ప్రొసీడింగ్ కాపీలు పంపిణీ చేసి ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని బీజేపీ మహాదేవపూర్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని లేని యెడల అర్హులైన వారితో కలిసి బీజేపీ పార్టీ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ సాగర్ల రవీందర్, లింగంపెల్లి వంశీ, కొక్కు శ్రీనివాస్, దడిగేల వెంకటేష్ లు పాల్గొన్నట్టు పేర్కొన్నారు.

# ఎరువుల విత్తన దుకాణాలపై పటిష్ట నిఘా ఉంచాలి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు



జయశంకర్ భూపాలపల్లి జూన్ 24(వుదయం ప్రతినిధి) ఎరువులు, విత్తన దుకాణాలపై పటిష్ట నిఘా కొనసాగాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తెలిపారు.మంగళవారం హైదరాబాద్ సచివాలయం నుండి ఇందిరమ్మ ఇండ్లు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధులు నియంత్రణ, టిబి ముక్త్ భారత్, వైద్య కళాశాల లు నిర్వహణ, భూ భారతి, ఎరువులు, విత్తనాలు లభ్యత తదితర అంశాలపై ఆయా శాఖల కార్యదర్శులతో అన్ని జిల్లాల కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 2.34 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి లబ్ది దారులకు మంజూరు ఉత్తర్వులు జారీ చేశామని వాటిలో లక్షకు పైగా ఇండ్లు గ్రౌండింగ్ జరిగినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.వన మహోత్సవంలో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రతి పట్టణంలో 500 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు.పెండింగ్ డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్దిదారుల ద్వారా పూర్తి చేయాలని సూచించారు.రైతులకు సమృద్ధిగా ఎరువులు, విత్తనాలు సరఫరాకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షా 25 వేల ఎకరాల ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణం పెంచాలని తెలిపారు.ఆగస్టు 15 నాటికి భూ భారతి రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారం చూపాలని పేర్కొన్నారు.ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు అన్నారు. 2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని అన్నారు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని, సీనరేజి చార్జీలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు. పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద మన రాష్ట్రానికి లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు,నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కో-ఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై సమీక్ష పెట్టాలని అన్నారు. జూలై వరకు అవసరమైన స్టాక్ అందుబాటులో ఉందని, సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఎరువుల స్టాక్ ను ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు.రిటైల్ విక్రయాలను డిజిటలైజ్ చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు.భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిలో సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆగస్టు 15 నాటికి ఈ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన కల్పన, పర్యవేక్షణ వంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి లక్షణాలు గల ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన 48651 దరఖాస్తులు ఆన్లైన్ చేయాలని అన్నారు దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆగస్టు 15 నాటికి ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆ విధముగా కార్యాచరణ తయారు చేయాలని సూచించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పటిష్ట చర్యలు చేపట్టాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమాలు నిర్వహించి పరిసరాలు పరిశుభ్రం చేయాలని తెలిపారు. టిబి ముక్త్ భారత్ లో భాగంగా స్క్రీనింగ్ పెంచాలని, అనుమానితులకు ఎక్స రే లు తీసి లక్షణాలు బయట పడితే తక్షణం చికిత్సలు అందచేయాలని వైద్యులకు సూచించారు. సంప్రదాయ పంటలకు బదులుగా పామాయిల్ సాగు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఉద్యాన వన శాఖ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డిఎఫ్ఓ నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎఎస్పీ నరేష్ కుమార్, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, డిఆర్డీఓ బాల కృష్ణ, ఉద్యానవన శాకాధికారి సునీల్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడీఏ బాబు, ఆర్డీఓ రవి తదితరులు. పాల్గొన్నారు.

# వైద్య సేవలపై కలెక్టర్ దృష్టి,

**ప్రభుత్వాసుపత్రిలో మౌలిక వసతుల సమీక్ష చేసిన కలెక్టర్,**
**వైద్యుల హాజరు, రికార్డుల పరిశీలన,**
**ఆపరేషన్ థియేటర్ల మరమ్మతులకు తక్షణ నిధులు,**
**ఆసుపత్రిలో అందుతున్న ఆహారం, మందులపై స్వయంగా తనిఖీ,**
**నాగర్కర్నూల్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన,**
**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**

నాగర్ కర్నూల్ జూన్ 24(వుదయం ప్రతినిధి) జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,%ా% వైద్యులు, సిబ్బంది సమయానికి వస్తున్నారా.. లేదా అని ఆరా తీశారు. ఆసుపత్రిలోని ఐసీయూ, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ గదులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య స్థితులను తెలుసుకున్నారు. ఆస్పత్రిలోని వార్డులో వివిధ రకాల రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఇతర వ్యాధిగ్రస్తులకు మహిళలు, శిశువులకు అందించే చికిత్సలపై కూడా ఆరా తీశారు. జనరల్ వార్డ్, ఎక్స్ రే రూమ్, ప్రయోగశాలను పరిశీలించారు. ప్రతిరోజు ఎన్ని నమూనాలను సేకరించి రిజిస్టర్ లలో నమోదు చేస్తున్నారో కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అక్కడ నుండి ఫార్మసీ కేంద్రాన్ని పరిశీలించి పేషెంట్లకు ఇస్తున్న మందులను పరిశీలించారు. మందుల స్టాక్ వివరాలను రిజిస్టర్ ను పరిశీలించారు. ఎన్ని రకాల వ్యాక్సిన్ అందుబాటులో ఉన్నాయో కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అందుబాటులో ఉన్న వ్యాక్సిన్ వివరాలను సేకరించారు. డయాలసిస్ యూనిట్ ను పరిశీలించి రోజుకు ఎంతమంది పేషెంట్లకు డయాలసిస్ చేస్తున్నారో సూపరింటెండెంట్ డాక్టర్ రఘును అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ%ా%. ప్రభుత్వాసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్లను వినియోగంలోకి తీసుకురావడానికి కావలసిన మరమత్తులకు కావలసిన నిధులను తక్షణమే మంజూరు చేస్తామని వెంటనే మరమ్మతులు పూర్తి చేసి మూడు ఆపరేషన్ థియేటర్లను వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో కావలసిన అన్ని మౌలిక వసతులను కల్పిస్తామని, ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు కలెక్టర్ సూచించారు. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. బ్లడ్ బ్యాంక్ సేవలపై కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. బ్లడ్ బ్యాంక్ అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు నిధులను మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి రోగులకు అందించే ఆహారం సరఫరా చేసే క్యాంటీన్ ఏర్పాటు స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఆసుపత్రిలో రూములు తిరుగుతూ అక్కడ చికిత్స పొందుతున్న రోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆసుపత్రిలో పలు రికార్డులను పరిశీలించి, వైద్య అధికారులకు కలెక్టర్ బాదావత్ సంతోష్ పలు సూచనలు చేశారు.ఆసుపత్రిలో రోగుల కోసం ఏర్పాటు చేసిన మరుగుదొడ్ల సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రణాళికను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో మెరువైన సేవలకు వైద్యులతో ఒక ప్రత్యేక సమావేశాన్ని త్వరలోనే నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘు, ఇతర వైద్యులు తదితరులు ఉన్నారు.

# మల్లవరంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన



మధిర జూన్ 24 (వుదయం ప్రతినిధి) వ్యవసాయ శాఖచే ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు మల్లవరం గ్రామం మల్లవరం క్లస్టర్ మధిర మండలం లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏడిఏ ఎస్. విజయ్ చంద్ర (మధిర) మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం చేయడం వలన భూమి జీవశక్తి పెరుగుతుందని నీటి నిలువలు,మట్టి నాణ్యత మెరుగుపడుతుందని ఆరోగ్యవంతమైన ఆహారం లభిస్తుందని పంటకు మంచి గిరాకీ ఉంటుందని చెప్పారు. సేంద్రీయ వ్యవసాయానికి జీవ ఎరువులు ,వర్మీ కంపోస్ట్, గోమూత్రం , పుల్లటి మజ్జిగ, బ్రహ్మాస్త్రం, ద్రవ జీవామృతం ఆధారిత శీఘ్రంకరకాలు వాడాలన్నారు. మండల వ్యవసాయ అధికారి కె. సాయిదీక్షిత్ మాట్లాడుతూ వరిపంట కాకుండా కూరగాయల పంటలను పండించే రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలోఏఈఓ రఘు, వేణు రైతులు పాల్గొన్నారు.

# స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే దంపతులు



నాగర్ కర్నూల్ జూన్ 24(వుదయం ప్రతినిధి) మంగళవారం నాడు జిల్లాలోని నాగర్ కర్నూల్ మండలం వనపట్ల గ్రామంలో, కూచుకుళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఆయన సతీమణి కూచుకుళ్ల సరిత విద్యార్థులకి స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యకు పెద్ద పీట వేస్తుందన్రు విద్యకు ప్రోత్సాహం కలిగించాలనే లక్ష్యంతో భవిష్యత్తు పౌరులైన విద్యార్థులకి చేయూతనిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# దమ్మపేట మండలంలో 3.44 కోట్ల పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే జారె

## -కూలీలతో వరినాట్లు వేసిన ఎమ్మెల్యే





జూన్ 24 దమ్మపేట, (వుదయం ప్రతినిధి ):అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దమ్మపేట మండలంలో పలు గ్రామాల్లో పూర్తి అయిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి ప్రజలకు అంకితం చేశారు మొత్తం రూ. 3 కోట్లు 44 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో నిర్మితమైన సీసీ రోడ్లు పాఠశాలల ప్రహరీ గోడలు త్రాగునీటి కోసం నూతన బోరు మోటార్లు పైప్ లైన్లు హ్యాండ్ పంపులు తదితర పనుల ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు మంజూరైన చెక్కులు అందించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు ప్రాథమిక సౌకర్యాలు ప్రజల ఇంటి ముంగిటికి చేర్చడానికి విశేషంగా కృషి చేస్తున్నట్టు పేర్కొన్నారు రోబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలకు మంచి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్దతుగా నిలవాలన్నారు ప్రభుత్వం అందించే పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు పర్యటనలో భాగంగా మార్గం మధ్యలో వరి నాట్లు వేస్తున్న కూలీలను చూసి ఆగారు వారితో కలిసి వరి నాట్లు వేసి వారి కష్టసుఖాలు తెలుసుకున్నారు అదేవిధంగా నాచారం గ్రామంలో లయన్స్ క్లబ్ వారి ధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించి హకులను అభినందించారు దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక ఎస్సై స్థాయికిషోర్ రెడ్డి, ఆధ్వర్యంలో విద్యాభివృద్ధికి నేనుసైతం చేయూత కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మంచినీటి సౌకర్యార్థం కూలింగ్ వాటర్ క్యాన్లు ఉచితంగా అందించారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు మండలఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ దత్తు రెడ్డికి అశ్రునివాళి

## -టిడబ్ల్యూజెఎఫ్ హనుమకొండ జిల్లా కమిటీ



హనుమకొండ, జూన్ 24(వుదయం జిల్లా ప్రతినిధి) : ఈనాడు దినపత్రిక వరంగల్ బ్యూరో చీఫ్ దత్తు రెడ్డి హఠాన్మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తోందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) హనుమకొండ జిల్లా శాఖ పేర్కొంది. దత్తు రెడ్డి మరణం జర్నలిస్ట్ సోదరులకు తీరని లోటు అని ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ తో పాటు హనుమకొండ జిల్లా అధ్యక్షులు టీవీ రాజు, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దామెర రాజేందర్ అన్నారు. హైదరాబాద్, నల్లగొండ, వరంగల్ జిల్లాలలో అనేక కథనాలు రాసి, మంచి పేరు తెచ్చుకున్న దత్తురెడ్డి మరణం జర్నలిస్టు సమూహాన్ని శోకసంద్రంలో ముంచిందని తెలిపారు. ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న జర్నలిస్టు దత్తు రెడ్డి మరణం చాలా బాధకరమన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ, దత్తురెడ్డి హఠాత్ మరణం తీరని లోటుగా భావిస్తూ టిడబ్ల్యూజెఎఫ్ శ్రద్ధాంజలి ఘటిస్తుందని పేర్కొన్నారు.

# మృతదేహంపై పూలమాలవేసి నివాళు లర్పించిన మాజీ ఎంపీపీ వేములపల్లి.



ఖానాపురం జూన్ 24 (వుదయం ప్రతినిధి): మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన మద్దూరి మల్లమ్మ(70) అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య, నాయకులు జాటోత్ బాలునాయక్, బుస అశోక్ యాదవ్, జాటోత్ రమేష్, శీలం బిక్షపతి, కోరే రాము, భూస నరసయ్య, మద్దూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

# వేంసూరు మండల రైతులకు రైతు భరోసా 22.44 కోట్లు జమ





సత్తుపల్లి జూన్ 23(వుదయం ప్రతినిధి): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుభరోసా పథకం ద్వారా లబ్ది పొందిన రైతులతోముఖా ముఖి కార్యక్రమంలో భాగంగా వేంసూరు, వెంకటపురం మరియు శంబునిగూడెం రైతువేదికలలో ఉన్న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు వేదికలలో వేంసూరు మండల రైతులు హాజరై వీక్షించారు. ఇందులో భాగంగా 2025-26 వానాకాలం సీజన్లో రైతుభరోసా పథకం ద్వారా వేంసూరు మండలానికి 17883 మంది రైతులకు 24.09 కోట్లకు గాను ఇప్పటివరకు(24.06.2025 నాటికి)17507 మంది రైతులకు 22.44 కోట్లు వారి ఖాతాలలో జమచేయడం జరిగిందని. మిగతా 376 మంది రైతులకు 1.65 కోట్లు త్వరలో జమ చేయడం జరుగుతుందనివేంసూరు మండలవ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్రావు తెలిపారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ వైస్ చైర్మన్ ఒగ్గు వెంకట అప్పారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వెల్ది జగన్ మోహన్ రావు గొర్ల సంజీవరెడ్డి ఎండి ఫైజుద్దీన్ వేడా వెంకటేశ్వరరావు బొమ్మన బోయిన వెంకటేశ్వరరావు రామిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# అండర్ డ్రైనేజీ నిర్మాణం కోసం తవ్విన గుంటలు వెంటనే పూడ్చాలి



మధిర జూన్ 24 (వుదయం ప్రతినిధి) మదిర మున్సిపాలిటీ పరిధిలో బంజారా కాలనీ లో అండర్ డ్రైనేజీ నిర్మాణం కొరకు తవ్విన గుంటలు ప్రమాదకరంగా మారాయి. నడిరోడ్డుపై గుంటలు త్రవ్వి 15 రోజులు గడుస్తున్నప్పటికీ పనులు నత్త నడక నడుస్తున్నాయి. ఈ క్రమంలో తవ్విన గుంటలు వల్ల త్రాగునీటి పంపు లైన్లో పూర్తిగా ధ్వంసం అయ్యాయి. డ్రైనేజీ మూసుకుపోయింది. ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వర్షం వల్ల వృద్ధులు చిన్నపిల్లలు ద్విచక్రవాహనదారులు జారి పడిపోతున్నారు. గుంటలు తవ్విన కాంట్రాక్టర్ జాగ్రత్తగా పోల్చడంలో తీవ్ర జాప్యం వల్ల ఇంట్లో నుండి బయటకు రావడానికి ప్రజలు ఇబ్బందులుపడుతున్నారు. ఈ క్రమంలో తీసిన మట్టి కొన్ని ఇండ్ల ముందు పెద్ద ఎత్తున కుప్పలు పోయడం వల్ల ఇంట్లో నుండి మనుషులు బయటికి రావడానికి అవకాశం లేకుండా పోయింది. ద్విచక్ర వాహనాలు మనుషులు రాకపోకలకు అవకాశం లేకుండా పోయింది. తాగునీటి కొరకు ఏర్పాటు చేసిన లైన్లు కనెక్షన్లు తెగిపోవడం వల్ల నీళ్లు అందక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మరుగు నీరు బయటకు వెళ్లక ఇబ్బంది పడుతున్నారు. కొన్నిచోట్ల పైపులైను వేసిన తర్వాత సక్రమమైన పద్ధతిలో గుంటలు పూడ్చని కారణంగా రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ఈ క్రమంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇంత జరుగుతున్న అధికారుల పర్యవేక్షణ శూన్యం అయ్యింది. అధికారులు గానీ రాజకీయ నాయకులు గానీ మా వైపు కన్నెత్తి చూడడం లేదని బంజారా కాలనీ ప్రజలు వాపోతున్నారు. వెంటనే ఈ సమస్యలు పరిష్కరించాలని బంజారా కాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో పైప్ లైన్ నిర్మాణ పనులు అడ్డుకుంటామని హెచ్చరించారు.

# మహిళలపై దాడులను అరికట్టాలి.

నడికూడ, జూన్ 24(వుదయం ప్రతినిధి): మండలంలోని కౌకొండ గ్రామంలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మహిళలపై జరుగుతున్న హింసలను నివారిం చుటకు 'మౌనాన్ని వీడండి- హింసను వ్యతిరేకిం చండి' నినాదంతో సోమవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్గనై జేషన్ కార్యదర్శి దామోదర్ మాట్లాడారు. సర్వోదయ సంస్థ సమస్యల్లో ఉన్న మహిళలకు వృత్తి నైపుణ్యాలు అందిస్తుందన్నారు. ఆపదలో ఉన్న మహిళలు 100కి గాని 112 టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం అందించాలన్నారు. ప్రాజెక్ట్ మేనేజర్ కవిరాజ్, గ్రామ సమాఖ్య అధ్యక్షులు రాధిక, ఫీల్డ్ కో ఆర్డినేటర్ రవీందర్, ఆశ కార్యకర్తలు, మహిళా సంఘాల బాధ్యులు, అంగన్వాడీ టీచర్లు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పరకాల ఎక్సైజ్ స్టేషన్ అధికారులను అభినందించిన డిప్యూటీ కమీషనర్.



పరకాల జూన్ 24 (వుదయం ప్రతినిధి): పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గీసుకొండ మండలం మొగిలిచర్ల కు చెందిన ధరావత్ ధన్ సింగ్ పదేపదే గుడుంబా నేరాలకు పాల్పడుతున్నందున ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ అంజన్ రావు, రూరల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణ్ కుమార్ ల ఆదేశాల మేరకు అసిస్టెంట్ సూపరింటెండెంట్ మురళీధర్, పరకాల సీఐ తాతాజీ ఆధ్వర్యంలో పీడీ యాక్ట్ నమోదు చేయగా వరంగల్ కలెక్టర్ డా. సత్య శారద ఉత్తర్వు ల మేరకు ముద్దాయిని 2024 నవంబర్ 25 న చెర్లపల్లి సెంట్రల్ జైలు నందు నిర్బంధించడం జరిగింది. ముద్దాయి భార్య ముద్దాయిని పీడీ చట్టం క్రింద నిర్బంధించడంను సవాలు చేస్తూ హైకోర్టుకు పిటిషన్ పెట్టుకోగా, ప్రమాదకరమైన గుడుంబా కేసుల్లో పీడీ చట్టం క్రింద నిర్బంధించడం సబబేనని కోర్ట్ తీర్పునిచ్చింది. ఈ సందర్భంగా ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ అంజన్ రావు వరంగల్ రూరల్ సూపరింటెండ్ అరుణ్ కుమార్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ మురళీధర్, పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ, ఎస్సై జ్యోతి,సిబ్బంది ని ప్రత్యేకంగా అభినందించారు. గుడుంబా తయారీ, రవాణా, అమ్మడం చేస్తున్న వారు వెంటనే మానుకోవాలని హెచ్చరించడం జరుగుతున్నది. లేని పక్షం లో ఒకటి కంటే ఎక్కువ కేసులు ఉన్నవారిపై పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

# కలెక్టర్ ని కలిసిన ఉమ్మడి మహబూబ్ న గర్ జిల్లాఎస్సి 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు హొలీయ దాసరి రామచందర్



గద్వాల జూన్ 24(వుదయం ప్రతినిధి): సోమవారం రోజుజోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ నీ కలచి వినతి పత్రం ఇవ్వడం జరిగింది బెస్ట్ అవైలబుల్ స్కూల్ లలో ఎస్ సి సి గ్రూప్ చెందినటువంటి సీట్లను సి గ్రూపు వారికేటాయించాలని కలెక్టర్ ని కోరడం జరిగింది కలెక్టర్ స్పందించి దీనిపై విచారించి ఎవరికి ఏన్యాయం జరగాలో ప్రభుత్వంతో ఆలోచించి కచ్చితంగా ఈ గ్రూపు వారికి న్యాయం జరిగేలా చూసుకుంటానని చెప్పారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు హొలియ దాసరి రామ్ చందర్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు బేడ బుడగ జంగం భీమయ్య ఉద్యోగ సంఘం నాయకులు ఆకుల మన్నెంకొండ చన్నంశెట్టి కృష్ణయ్య హొలియ దాసరి సంగం జిల్లా అధ్యక్షులు ఉప్పు అంజి జిల్లా కోశాధికారి ఉప్పు వీరేష్ టౌన్ అధ్యక్షులు కే ప్రవీణ్ సిహెచ్ వెంకటేష్ బేడ బుడగ జంగం యూత్ లీడరు బాల రంగడు కురుమన్న ఈశ్వరయ్య మద్ది జమ్మన్న బిసన్న మాల దాసరి సంఘం అధ్యక్షులు ఆంజనేయులు గుండన్న శ్రీను అంజి తదితర సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

# జిల్లాలో రైతుల ఖాతాల్లో రూ.136.94 కోట్లు జమ

## -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జూన్ 24(వుదయం ప్రతినిధి) రైతు భరోసా పథకం కింద మంగళవారం నాటికి జిల్లాలోని 1,14,718 మంది రైతుల ఖాతాల్లో రూ. 136,93,80,755 కోట్ల రూపాయలు నేరుగా జమ అయినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా పథకం కింద ఈ నిధులు పంపిణీ చేసినట్టు ఆయన పేర్కొన్నారు.

ఈ సాయంతో రైతులు విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు అవసరాలు తీర్చుకునేందుకు అవకాశం కలుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులకు వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ కావడం వల్ల పారదర్శకత సాధ్యమైందని కలెక్టర్ రాహుల్ శర్మ వివరించారు. వ్యవసాయానికి ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామంటే డబ్బులు అస్సలు ఇవ్వకూడదు

## కొమ్ము విజయ్ కుమార్



కొండపాక జూన్ 24(వుదయం ప్రతినిధి): రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించాలని సదుద్దేశంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు పరుస్తున్న సమయంలో కొంతమంది దళారులుగా తయారయ్యి ఇల్లు ఇప్పిస్తాం మాకు డబ్బులు ఇవ్వండి అంటూ ప్రజలను మభ్యపెడుతున్నట్టు మా దృష్టికి వచ్చిందని, ఇలాంటి దళారులకు ఏ ఒక్కరూ ఒక్క రూపాయి కూడా ఇచ్చి మోసపోవద్దని నిజమైన అర్హులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అండగా ఉండి ఇల్లు కచ్చితంగా అందించి తీరుతుందని అన్నారు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము విజయకుమార్. మంగళవారం రోజు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి మచ్చ తెచ్చే విధంగా ఎవ్వరు ప్రవర్తించిన, వారు ఏ పార్టీ బ్రోకర్లు ఐన ఉపిక్షించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను పార్టీలకతీతంగా ప్రజలందరికీ నేరుగా అందేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలన్నారు. రైతు భరోసా పథకం లో భాగంగా వానాకాలం పంటల సేద్యానికి గాను ఎకరాకు 6 వేల చొప్పున రైతుల ఖాతాలో జమ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి యావత్ తెలంగాణ రైతుల పక్షాన ధన్యవాదాలుతెలియజేశారు. ఈకార్యక్రమంలొ ఐఎన్టియుసి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్, అంకిరెడ్డి పల్లి మాజీ ఉపసర్పంచ్ జాలిగామ నర్సింగ రావు, గజ్వేల్ ఆత్మ కమిటీ డైరెక్టర్ లు ఆకారం సరోజ శ్రీనివాస్,శ్రవణ్, తిమ్మారెడ్డి పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బ్రాహ్మం, జప్తినాచారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిములు, ఎన్ఎస్యుఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి భాను, ఇందిరామ్మా కమిటీ సభ్యులు కిషన్,మల్లయ్య, నాగరాజుల తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగారును వెంటనే నిలిపి వేయాలి



జన్నారం, జూన్ 24(వుదయం విలేకరి) ఆపరేషన్ కగారును వెంటనే నిలిపివేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం మండల అధ్యక్షులు మల్లేష్ అన్నారు. కగారు పేరిట కొనసాగుతున్న హత్యాకాండను వెంటనే ఆపాలని,మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలన్నారు. ఈ నెల 25న వరంగల్ జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు మల్లేష్ మాట్లాడుతూ కేంద్రంలోని ఆర్ఎస్ఎస్, బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులను లేకుండా చేస్తామని ప్రకటించిందన్నారు. వరంగల్ లో జరిగే సదస్సుకు అధిక సంఖ్యలో ప్రజలు,ప్రజాస్వామికవాదులు, లౌకికవాదులు,మేధావులు అధిక సంఖ్యలో పాల్గొనీ జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ మండల కార్యదర్శి మున్నయ్య,నాయకులు జాడి లచ్చన్న, రవి, సత్తన్న ,పోశం, దాసు, నాగరాజు ,దర్శనాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి వరద బాధితులకు, స్థలం లేని ఆదివాసీ పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి!

♦ తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి డి పున్నంచంద్



పినపాకనియోజకవర్గంజూన్ 24వ్రుదయం ప్రతినిధి): ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీసంఘటన) జిల్లా కార్యదర్శి తోలెం మమత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల వ్యాప్తంగా గోదావరి వరద ముంపు బాధితులకు స్థలం లేని ఆదివాసి పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, హైకోర్టు తీర్పును అమలు చేయాలని తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి పున్నంచంద్, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీసంఘటన) జిల్లా కార్యదర్శి తోలెం మమత డిమాండ్ చేశారు. గోదారి వరద బాధితులకు, ఆదివాసి పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, హైకోర్టు తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బూర్గం పహాడ్ మండల తాసిల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ రైతు కూలీ సంఘం ప్రగశీల మహిళా సంఘం (స్త్రీసంఘటన) ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి తహసీల్దార్ శిరీష కి వినతి పత్రం అందించారుస్పందించిన తహసిల్దార్ సమస్యను త్వరలోనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా పున్న%శీ%చంద్, మమత మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం గోదావరి వరద ముప్పు సమస్య వల్ల గ్రామాలు, కాలనీలు నీట మునిగి ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని ఈ నష్టం బూర్గంపాడు మండలంలో అధికంగా ఉ ంటుందని తెలిపారు. 2002 నుండి గోదావరి వరద బాధితులు, ఇంటి స్థలం లేని ఆదివాసీలు బూర్గంపాడు మండల పరిధిలో ఉన్న ప్రాంతంలో ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 500 రోజులు నిరసన కొనసాగించారన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ వరద ముంపు ప్రభావిత ప్రాంతాల పర్యటనకు వచ్చిన సందర్భంగా ప్యాకేజీ, మెరక ప్రాంతంలో ఇంటి స్థలాలు సేకరించి డబల్ బెడ్రూమ్ ఇండ్లు కట్టించి ఇస్తామని ఇచ్చిన హామీ నీటి మూటగానే మిగిలిందని అన్నారు. ఫారెస్ట్ వారి ఆక్రమణలో ఉన్న 437/1 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో గుడిసెలువేశారని, వాటిని ఫారెస్ట్ అధికారులు కూల్చి వేయగా బాధితులు హైకోర్టుకు వెళ్లడంతో హైకోర్టు వీరందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి పట్టాలు ఇవ్వాలని తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. అప్పటినుండి ఇప్పటివరకు ఈ మూడు సంవత్సరాలుగా అధికారులకు అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ సమస్య ఇంకా పరిష్కరించబడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి తమ బాధలు తీరుతాయని ఆశగా ఎదురుచూసిన ముంపు బాధితులకు, ఇంటి స్థలాలు లేని ఆదివాసీ పేదలకు నిరాశే మిగిలిందని పేర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ వర్షాకాలం గోదావరి వరద ముంపు ప్రమాదం పొంచి ఉందని, ఇప్పటికైనా తక్షణమే ఫారెస్ట్ వారి ఆక్రమణలో ఉన్న 437/1 సర్వే నెంబరు రెవెన్యూ భూమిని బయటికి తీసి ఇంటి స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీసంఘటన) జిల్లా అధ్యక్షురాలు కుంజ సోమక్క, జిల్లా నాయకులు సోంది గోపమ్మ, గంజి కోటమ్మ, శాంతికుమారి, బి వెంకటనరసమ్మ, తెలంగాణ రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు కుంజ వెంకటేశ్వర్లు, కారం నరసింహారావు, నాగయ్య, ఊకే సుశీల, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు పరికరాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారే



దమ్మపేట, జూన్ 24(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మంగళవారం రోజు స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఉపాధి హామీ పథకం లో పని చేసిన కూలీలకు 901, గడ్డ పారలు, 1802, బాల్చాలు దమ్మపేట మండలం లోని 31 గ్రామ పంచాయతీ లకు దమ్మపేట లో మంగళవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ బి, రవీంద్రారెడ్డిగారి ఎంపీ ఓ,పి, రామారావు , ఏపీ ఓ, సుధాకర్ , పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ జి, వెంకటేష్, ఉపాధి కూలీలు, కాంగ్రెస్ నాయకులు చిన్న శెట్టి చిట్టిబాబు, పగడాల రాంబాబు, చిన్న శెట్టి యుగంధర్, రొయ్యల కుమార్, రావు గంగాధర్ రావు, పగడాల కృష్ణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు దేశానికే ఆదర్శం**

**మండల కేంద్రంలో సీఎం,ఎమ్మెల్యే యశశ్విని రేడ్డి చిత్ర పటాలకు పాలభిషేకం**

**బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్**

రాయపర్తి జూన్ 24 (వుదయం ప్రతినిధి ): మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో. అన్నదాతల ఆర్థిక అభివృద్ధియే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం, వానకాలం పంట పెట్టుబడి సహాయం కింద అందించిన రైతు భరోసా అందించిన శుభ సందర్భంగా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి చిత్రపటానికి తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ అధ్యక్షుడు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూకాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే రైతుల ఆశయాలు నెరవేరుతాయని,ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ఏకకాలంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా చారిత్రాత్మకంగా రెండు లక్షల రుణమాఫీ చేసినా ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ




పాలనలో ఇందిరమ్మ రాజ్యంలో రైతుల ఆశయాలు ఒక్కొక్కటిగా నెరవేరుతున్నాయని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల ఆర్థిక అభివృద్ధియే ధ్యేయంగా పనిచేస్తుందనీ బ్లాక్ అధ్యక్షుడు హమ్య నాయక్ అన్నారు,ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప కాలంలోనే అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించింది అని సన్న బియ్యం, రైతు రుణమాఫీ, మహాలక్ష్మి ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలు దేశానికి ఆదర్శమని, రానున్న రోజులలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షులు వల్లపు కుమార్, ఉల్లెంగల యాదగిరి రెంటల గోవర్ధన్ రెడ్డి యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, రైతులు మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మట్టి, ఇసుక రవాణా దారులపై చర్యలు చేపట్టాలని...

## తాసిల్దార్, ఎస్సై కు ప్రెస్ క్లబ్ తరపున వినతి పత్రం అందజేత...

పినపాక నియోజకవర్గంజూన్24వ్రుదయం ప్రతినిధి):, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు తాసిల్దార్, ఎస్సై కి ప్రెస్ క్లబ్ ఆఫ్ మన బూర్గంపాడు వెల్ఫేర్ సొసైటీ (రి. నెం.198/24)తరపున మట్టి, ఇసుక రవాణా దారులపై చర్యలు చేపట్టాలని కోరుతూ వినతి పత్రం అందజేసిన జర్నలిస్టులు ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డొంకనచంద్రశేఖర్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో బూర్గంపాడు మండల పరిధిలోని గోదావరి సమీపంలో అక్రమ ఇసుక రవాణా జరుగుతోందని, ఇరవెండి, మోతే, సారపాక, భాస్కర్ నగర్, రెడ్డిపాలెం, సోంపల్లి, బుడ్డగూడెం, ఉప్పుసాక తదితర ప్రాంతాలలో అక్రమ మట్టి, ఇసుక రవాణా నివారణ చేయాలని కోరారు.

జర్నలిస్టు లు అక్రమ ఇసుక మట్టి రవాణా జరుగుతున్న సమయంలో కవరేజ్ కి వెళ్ళిన నేపథ్యంలో అక్రమార్కులు దురుసుగా ప్రవర్తిస్తూ మాట్లాడుతూ జర్నలిస్టును చులకన భావంతో చూస్తూ మాటలు జారుతూ ఉన్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మట్టి, ఇసుక అక్రమ రవాణా జరిగితే దానిపై తాము సమాచారం అందజేస్తామని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే తాసిల్దార్ కార్యాలయంలో మజ్జిదళాలు చేతివాటం సూచిస్తున్నారని, అందువల్ల సామాన్యులు నేరుగా అధికారుల్ని కలిసే అవకాశం లేకుండా పోయిందని వారిపై చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ని కోరారు. రాబోయే రోజుల్లో మట్టి ఇసుక రవాణా జరిగితే ఆ ట్రాక్టర్ల పై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని ప్రెస్ క్లబ్ తరపున కోరుతున్నాట్లు తెలిపారు.సానుకూలంగా స్పందించిన ఎస్సై ఈ రాజేష్, తాసిల్దార్ శిరీష తప్పకుండా తాము చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం విజయవంతం చేయాలి

**రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామకృష్ణారావు**





నారాయణపేట టౌన్ జూన్24(వుదయం ప్రతినిధి) ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి సి.ఎస్ కే.రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్ లైన్ నుంచి అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కోండా సురేఖ హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి పాల్గొన్నారు.వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు.

రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు మాట్లాడుతూ 2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని అన్నారు. పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు.

ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజి చార్జిలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ప్రస్తుతం ఎంత మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు.పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద మనకు లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్ లకు సూచించారు. ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై రివ్యూ పెట్టాలని అన్నారు.

ఆన్ లైన్ నుంచి వీసి లో పాల్గొన్న అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గోన్నాలని అన్నారు.

జిల్లాలకు కేటాయించిన వన మహోత్సవం లక్ష్యాలను కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శాఖల వారీగా అధికారులకు మొక్కలు నాటేలా టార్గెట్ నిర్దేశించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 21 ప్రాంతాలను వీ ఐ పీ లు మొక్కలు నాటేందుకు గుర్తించడం జరిగిందని జిల్లాలో ఆయిల్ పామ్ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆమె తెలిపారు. క్రమం తప్పకుండా జిల్లాలోని ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ఎరువుల కొరత ఏమీ లేదని కలెక్టర్ వివరించారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, డీఆర్డిఓ మొగులప్ప, హౌసింగ్ పీ డీ శంకర్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, హార్టికల్చర్ అధికారి, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

# అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి

**ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకుని యుద్ధాలను నివారించాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శివర్ధన్ పర్వతాలు**

**సిపిఐ రాష్ట్ర నాయకులు ఆనంద్ జి**

నాగర్ కర్నూల్ జూన్ 24(వుదయం ప్రతినిధి) అమెరికా సామ్రాజ్య వాదం వెంటనే నశించాలని పశ్చిమాసియాలో మారణ హోమానికి పాల్పడుతున్న అమెరికా ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్ ఉపరితలంపై దాడులను వెంటనే ఆపేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఎం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది

ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర నాయకులు ఆనంద్ జి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు మాట్లాడుతూ పశ్చిమాసియా దేశాలలో యుద్ధాలకు కారణమవుతున్న అమెరికా తన ఆధిపత్యాన్ని నిరూపించుకోవాలని ప్రపంచ దేశాలలో తానే అగ్రగామిగా ఉండాలని అహంకారపూరిత ధోరణితో చిన్న దేశాలపై పెత్తనం చలాయించుకోవడానికి అమెరికా తాపత్రయపడటం ఇరాన్ యొక్క అన్వాయిదాలను తన గుప్పెట్లో ఉంచుకోవాలని అమెరికా యొక్క కుటిలత్వాన్ని ప్రపంచ దేశాలు గమనిస్తున్నాయని వారు అన్నారు..అమెరికా యొక్క



అండదండలతో ఇజ్రాయిల్ రెచ్చిపోయి ఇటు ఇరాన్ పై దాడులు చేస్తూ భయానకర వాతావరణం కల్పిస్తున్నారు. అదేవిధంగా మరొకవైపు రష్యా ఉక్రెయిన్ యుద్ధాల కొనసాగుతుండగా మరొకవైపు ఇజ్రాయిల్ మానవత్వం లేకుండా పాలిస్తీనాలో ఇరాన్ లో పాఠశాలల పైన ఆసుపత్రుల పైన మహిళలు పిల్లలు వృద్ధులు తేడా లేకుండా ఆసుపత్రులపై దాడులు చేస్తుందని దీని ఆపాల్సిన అవసరం ఎంతైనా ఉందని దీని నివారించాల్సిన బాధ్యత ఐక్యరాజ్యసమితి వెంటనే కల్పించుకోవాలని ఆయన సందర్భంగా అన్నారు. ఈ యుద్ధాల వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగించి వివిధ దేశాల ఆర్థిక వ్యవస్థపై భారం పడుతుందని దీని మూలంగా ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని అనేక రకాల సమస్యలు వస్తాయని అనే సందర్భంగా అన్నారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పచ్చిమాసియా దేశాలు, యుద్ధాల వల్ల మండిపోతుంటే అమెరికా అధ్యక్షుడు మాత్రం రెచ్చిపోయే ప్రకటనలు చేస్తున్నారని వారు అన్నారు భారతదేశం యొక్క అస్తిత్వాన్ని ట్రంపుకు తాకట్టు పెట్టినట్టు ఉందని ఆయన అన్నారు. మరొకవైపు అక్రమ వరసదారుల పేరుతో ఇండియా పౌరులు అమెరికాలో నివసిస్తుంటే వారిని అక్రమంగా అరెస్టు చేసి చేతులు వెనక్కి కట్టి ఇండియాకు పంపిస్తుంటే నరేంద్ర మోడీ మాత్రం ఆ విషయమై ఒక్కసారి కూడా మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందని వారు అన్నారు. అమెరికా వైఖరి పట్ల ఇండియా నిక్కచ్చిగా ఉండాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం శ్రీనివాసులు పొదిల రామయ్య గుంపల్లి అశోక్ సిపిఎం నాయకులు వెంకటేష్ మల్లికార్జున్ సురేష్ కురుమయ్య రవి సిపిఐ జిల్లా నాయకులు లక్ష్మీపతి వెంకటస్వామి శేఖర్ ఆంజనేయులు సుధాకర్ మురళి వెంకటేష్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తుందని మండల అధ్యక్షుడు గాడిశాల రామనాథం



పినపాక నియోజకవర్గం జూన్ 24(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఈ ఎక్స్ బయ్యారం రోడ్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన రైతు బంధు పథకంలో ప్రతి రైతుకు ఎకరాకు 6000 రూపాయలను భరోసాగా అందజేసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామనాథం ఆధ్వర్యంలో ఇ బయ్యారం ఎక్స్ రోడ్డు కూడలిలో మంగళవారం ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి రైతు సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు,కార్యకర్తలు టపాసులు పేల్చి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మండల అధ్యక్షుడు రామానాదం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చి దిశగా కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు,మండల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పుస్తకాన్ని ఆవిష్కరించిన ప్రిన్సిపల్.!



హనుమకొండ, జూన్ 24(వుదయం జిల్లా ప్రతినిధి) : ఆర్ట్స్ కళాశాల తెలుగు అధ్యాపకుడు డా.చింతం ప్రవీణ్ కుమార్ రాసిన ఈ శతాబ్ది తెలుగు సాహిత్య తెరపై వెండి సంతకం శేషేంద్ర వాక్యం పుస్తకావిష్కరణ ఆర్ట్స్ కళాశాల లో జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుంకరి జ్యోతి ఈ పుస్తకాన్ని ఆవిష్కరింపజేసి రచయితకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆచార్య జ్యోతి మాట్లాడుతూ కాలం ఎంతగా డిజిటల్ గా మారినా సాహిత్యానికున్న విలువ రోజురోజుకూ పెరుగుతున్నదే తప్ప తగ్గడం లేదన్నారు. తెలుగు సాహిత్యంలో శేషేంద్ర యాభై ఏండ్ల కింద రాసిన సాహిత్యం నేటికి మన మనసుల్లో ఉందంటే అది సాహిత్యాన్ని సమాజం ఎప్పుడూ ఆదరిస్తూనే ఉండడం వల్లనే అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డా.అంజన్ రావ్ మాట్లాడుతూ శేషేంద్ర రాసిన కవితా వాక్యాలు నేటికి ఎవర్ గ్రీన్ అని తెలుగు సాహిత్యం ఉన్నంత కాలం శేషేంద్ర వాక్యం సజీవంగా ఉంటుందని రచయిత చింతం ప్రవీణ్ ఆ దిశగా కృషి చేయడం అభినందనీయం అన్నారు. రచయిత చింతం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ శేషేంద్ర ది వార్ధక్యం లేని వాక్యమని తెలుగు సాహిత్యంలో ఒక సిగ్నేచర్ వాక్యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.రెహమాన్,డా. తండు నాగయ్య,డా.శ్రీధర్ కుమార్ లోత్,డా.సతీష్,డా. గిరి ప్రసాద్,డా.జేపీ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా సంబరాల్లో రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖి.



పరకాల జూన్ 24 (వుదయం ప్రతినిధి): రైతు భరోసా సంబరాల్లో భాగంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి దామెర మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన రైతు భరోసా సంబరాలలో రైతులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖాముఖి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ఆరు గ్యారంటీ ల పేరుతో ప్రజా సంక్షేమ పథకాలను ప్రజకు అందిస్తూ కాంగ్రెస్ ప్రజా పాలనలో రైతును రాజును జేయడమే ధ్యేయంగా రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా పథకం పేరుతో తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతు ఖాతాల్లో జమ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంది. తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా రైతు భరోసా సంబరాల్లో ఎంతో ఆనందంగా ఉన్నారని తెలిపారు.

# రైతు భరోసా ఇచ్చినందుకు సంబరాలు



మరికల్ ధన్వాడ జూన్ 24(వుదయం ప్రతినిధి): మండల కేంద్రాలలో మంగళవారం రైతు భరోసా ఇచ్చినందుకు రైతులు సంబరాలు జరుపుకున్నారు మన రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకుందని జిల్లా నాయకులు గోటూరు నాగేశ్వర్ రెడ్డి సమావేశంలో తెలిపారు మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం కర్ణిక రెడ్డి మరియు జిల్లా మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకాలు చేశారు రైతులకు వర్షాకాలం సీజన్లో తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో ఏమి చేశారు కోటి 49 లక్షల 39వేల 11 ఎకరాలకు రైతుబంధు రైతులకు అందించిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని ఆయన అన్నారు రైతులు వ్యవసాయం పండుగగా సంబరాలు జరుపుకున్నారు గిట్టుబాటు ధర గాని సోనా వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రైతులకు సమృద్ధిగా ఎరువుల సరఫరాకు పకడ్బందీ చర్యలు,

-ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణ లక్ష్యంగా చర్యలు,
-సీజనల్ వ్యాధులపై అప్రమత్తం,
-ఆయిల్ ఫామ్ పంట సాగు పై ప్రత్యేక దృష్టి,
-రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయి,
-ఆగస్టు 15 నాటికి భూ భారతి రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారం,
-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



నాగర్ కర్నూల్ జూన్ 24(వుదయం ప్రతినిధి) మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్ లైన్ నుంచి అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కోండా సురేఖ హాజరయ్యారు. వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి వివరిస్తూ %ా%. సీజనల్ వ్యాధుల నియంత్రణకు గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పటిష్ట చర్యలు చేపట్టామని అన్నారు. పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని, ప్రతి, శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల జిల్లాలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. డెంగ్యూ, చికెనున్యా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు ప్రజలకుండా పటిష్ట చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా వనమహోత్సవం కార్యక్రమం ద్వారా 41 లక్షల మొక్కలను నాటేలా ప్రణాళికలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకున్నట్లు సీఎస్ కు వివరించారు. జిల్లా లో ప్రత్యేకమైన ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, తెలిపినారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ పంట సాగుకు 1200 మంది రైతులను గుర్తించడం జరిగిందని 3500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంట సాగు చేసేందుకు ప్రణాళికలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఎరువులకు అవసరమైన పంపిణీ కావలసిన జాగ్రత్తలను అధికారుల పర్యవేక్షణతో పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# నడికూడ మండల కేంద్రం లో రైతు భరోసా సంబురాలు.

-కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలా చిత్ర పటానికి క్షీరాభిషేకం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్.



పరకాల జూన్ 24 (వుదయం ప్రతినిధి): రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని విశ్వసించిన ప్రజా ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద రాష్ట్రంలో 1 కోటి49లక్షల ఎకరాలకు తొమ్మిది రోజుల్లో 9,000 కోట్ల రూపాయలు రైతులు ఖాతాల్లో ప్రభుత్వం నిధులు జమ చేసింది. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా సంబరాలు నిర్వహించింది. అందులోనే భాగంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా నడికూడ మండల లోనీ బస్టాండ్ వద్ద రైతు భరోసా సంబరాలు నిర్వహించారు, నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఏఐసీసీ అధ్యక్షులు మల్లి కార్జున్ ఖర్గే కి, సోనియాగాంధీ గాంధీకి, రాహుల్ గాంధీ కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి మంత్రి వర్గానికి ఎమ్మెల్యే కి అందరికి ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ గడచిన 18 నెలలో రైతు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం 1.04 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పది సవంత్సరాల కాలంలో18 వేల కోట్లు రైతుబందు ఖర్చుపెడితే కేవలం18 నెలలోనే 21వేలకోట్లు రైతు భరోసా కింద ప్రజా ప్రభుత్వం ఖర్చు పెట్టిందని అన్నారు. ఇది రైతు ప్రభుత్వం మని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధానకార్యదర్శి డా. మాలహల్ రావు,మాజీ జడ్పీటీసీ పాడి కల్పనా - ప్రతాప్ రెడ్డి,పరకాల బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, మండల సమన్వయ కమిటీ సభ్యులు పర్నెం తిరుపతి రెడ్డి, పెద్ద బోయిన రవీందర్ యాదవ్,మాజీ ఎంపీటీసీ పర్నెం మల్లారెడ్డి,రైతులు,వివిధ గ్రామాల అధ్యక్షులు,కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరకాలలో 16వ విడత సామాజిక తనిఖీ

-ప్రజా వేదికలో యంపీడీఓ ను అభినందించిన ప్రిసైడింగ్ అధికారి ఏపీడి శ్రీనివాసరావు.




పరకాల జూన్ 24 (వుదయం ప్రతినిధి):పరకాల మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రిసైడింగ్ అధికారి ఏ.పీ.డి శ్రీనివాసరావు జిల్లా విజిలెన్స్ అధికారి నరసింహారెడ్డి మండల స్పెషల్ ఆఫీసర్ విజయభాస్కర్ .ఎంపీఓ విమల. ఏపిఓ ఇందిర. సోషల్ ఆడిట్ ఎస్ఆర్పి స్వామి పాల్గొన్నారు. అనంతరం 10 గ్రామాలలో పది రోజులుగా ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ బృందం తనిఖీలు నిర్వహించి నివేదిక తయారు చేసి అధికారుల ముందు చదివి వినిపించడం జరిగింది. 10 గ్రామాలలో ఎలాంటి అవకతవకలు జరగకపోవడంతో జిల్లా అధికారులు ఎంపీడీవో ను ఏపీఓను మరియు ఉపాధి హామీ సిబ్బందిని అభినందించారు. అనంతరం ఏపీడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులలో ఎలాంటి అవకతవకలు జరిగిన పూర్తి బాధ్యత పంచాయతీ కార్యదర్శులు వహించవలసి ఉంటుందని ఫీల్డ్ అసిస్టెంట్లు కూడా జాగ్రత్తగా పనులు చేపించాలని ఎలాంటి అవకతవకులకు పాల్పడకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ శ్రీలత ,ఈసీ రజినీకాంత్ మరియు సోషల్ ఆడిట్ డిఆర్పిలు పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నింటిన "రైతు భరోసా" సంబరాలు



కొత్తగూడ జూన్ 24(వుదయం ప్రతినిధి): మండల కేంద్రం లో రైతు భరోసా సంబరాలు అంబరన్నాంటాయి. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు అనసూయ సీతక్క పిలుపులో భాగంగా కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య నేతృత్వంలో రైతు భరోసా సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కోటి ముప్పై తొమ్మిది ఎకరాలకు సకాలంలో ప్రతి ఎకరాకు 6 వేల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేశారు ఇట్టి రైతు భరోసా నిధులు అందించినందుకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ కమిటీ నాయకులు అన్ని గ్రామాల రైతు సోదరులు స్వచ్ఛందంగా ఇ కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం %డ% ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క కి తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రివర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క .. పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులుకి వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావుకి రెవెన్యూ శాఖ %డ% గృహ నిర్మాణ శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి రైతు సోదరులు ప్రత్యేకంగా వారికి ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగూడ లో 16 కోట్ల 8 లక్షల రూపాయలు 9299 రైతన్నల ఖాతాదారులకు నేరుగా అకౌంట్లోకి జమ అయ్యాయి. రాష్ట్ర మంత్రుల చిత్రపటాలకు రైతన్నలు పాలాభిషేకం చేశారు. ఆనంద వెల్లువలతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మండల నాయకులు, కిసాన్ సెల్ విభాగం నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు మహిళలు పార్టీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొని బాణా సంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు,గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు రైతులు అభిమానులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి



జయశంకర్ భూపాలపల్లి జూన్ 24(వుదయం ప్రతినిధి) తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి అంటు తెలంగాణ ప్రజా ఫ్రంట్ టీపీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మంగళవారం ఒక ప్రకటలో పేర్కొన్నారు కాటారం మండలకేంద్రంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ 4వ రాష్ట్ర మహాసభల కరపత్రం ఆవిష్కరించి నట్లు తెలిపారు ఈనెల జూన్ 29వ తేదీలలో వరంగల్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాల్గవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ 2010 అక్టోబర్ 9న ప్రజాస్వామిక ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షతో ఏర్పడి గడిచిన 15 సవత్సరాలుగా ఆదివాసీలు, దళితులు, బడుగు బలహీన వర్గాలు, మహిళలు, మైనారిటీలు, విధ్యార్థులు, రైతులు, కార్మిక వర్గం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రధాన ఎజెండగా ఏర్పరుచుకొని వాటి మౌలిక పరిస్కారం కోసం పంచేస్తున్నదని తెలిపారు ఎక్కడ రాజి పడకుండా వ్యస్థాపకులు అమరులు ప్రజా యుద్ధ నౌక గద్దర్, ఆకుల భూమయ్య, పులి మామిడి మద్దిలేటి లాంటి ఆదర్శ నాయకులు నెలకొల్పిన విలువల పైన వారి ఆశయాలను కొంసాగించటం కోసం నిర్వీరామ కృషి చేస్తున్నదని అన్నారు. పాలక పార్టీలు రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ప్రజల మౌలిక సమస్యలు పరిస్కారం చేస్తామని అధికారంలోకి వస్తున్నారు కాని ఒక్కసారి అధికారం చేతుల్లోకి వచ్చినాక వారి దోపిడీ స్వభావం బహిర్గతమౌతున్నదని ఆరోపించారు. ఈ రెండు నాల్కల ధోరణి పేద వర్గాల ప్రజలు అర్థం చేసుకొని సమస్యల పరిస్కారం కోసం పాలకులను ప్రశ్నిస్తే ప్రజలను సంఘ విద్రోహ శక్తులుగా, చిత్రీకరించి ఈ పోరాటలకు మద్దతుగా వున్నా టీపీఫ్ లాంటి సంఘాలను చట్టవ్యతిరేక సంస్థలుగా ప్రకటించి నిర్బంధాన్ని కొనసాగిస్తున్నారు. రాజ్యాంగం పరిధిలో పరిస్కారం కావాల్సిన ప్రజల మౌలిక సమస్యలు ఎందుకు ఇంత కాలంగా పరిశ్కారానికి నోచుకోలేదో పాలకులు ఆలోచించుకోవాలి అని అన్నారు సమాజంలో దోపిడీ, అణిచివేత వున్నంతవరకు ప్రజా ఉద్యమాలు, ఉద్యమకారులు ఉంటారని పాలకులు గుర్తించుకోవాలి. టీపీఫ్ లాంటి సంస్థలు నిరంతరం ప్రజల వైపు నిలబడి నిత్యం ప్రజలతో వుంటాయని, ఇలాంటి సంఘాలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, కార్మికులు, విద్యార్థులు అందరిచాలని పిలిపునిచ్చారు. ఈ నెల 29,30 తేదీలలో వరంగల్ పట్టణంలో జరుపు కోబోయే రాష్ట్ర 4వ మహా సభలను వియవంతం చేయుటకు అన్ని వర్గాల ప్రజలు హార్దిక, ఆర్థిక సహాయ సహకారాలు అంధిచి ముందుండాలని పిలుపునిచ్చారు. కరపత్రం ఆవిష్కరణలో కార్యక్రమం లో తెలంగాణ జిల్లా ఉపాధ్యక్షురాలు కుడుమేత సరస్వతి. జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి. జిల్లా నాయకులు దారకొండ సూర్యశంకర్. అయిత బాపు. యువజన నాయకుడు అక్కల బాపు. తదితరులు పాల్గొన్నారు.

# పేటలో బిజెపి బంద్ సంపూర్ణం



నారాయణపేట టౌన్ జూన్24(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి తరలింపు పై నిరసన వ్యక్తం చేస్తూ బిజెపి నిర్వహించిన బంద్ కార్యక్రమం మంగళవారం సంపూర్ణంగా కొనసాగింది. ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు తెల్లవారుజాము నుండి పట్టణంలో తిరుగుతూ ఆర్టీసీ బస్సులను సైతం బయటికి రానివ్వకుండా బందును సంపూర్ణంగా కొనసాగించారు. దీనితో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలతో పాటు వ్యాపార సముదాయాలు బందును సంపూర్ణంగా పాటించాయి. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు నాగూర్ నామాజీ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా కూడా లేని దౌర్భాగ్యపు పాలన కాంగ్రెస్ పార్టీ నారాయణపేటలో కొనసాగిస్తూ జిల్లా కేంద్రంలో ఉండవలసిన ఆసుపత్రిని జిల్లాకు దూరంగా నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ప్రజలకు అనుకూలంగా వైద్య సేవలు అందించవలసిన ఆసుపత్రిని జిల్లా కేంద్రానికి 13 కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేయడం దౌర్భాగ్యపు పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో ఆసుపత్రి లేకపోవడంతో జిల్లా కేంద్రంలోని ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సైతం రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితి కాంగ్రెస్ పాలన తీసుకువస్తుందని ఆయన అన్నారు. స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి తిరిగి యధా స్థానంలో వైద్య సేవలు అందే విధంగా జిల్లా ఆసుపత్రిని ప్రారంభించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్, పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్, వెంకట్ రాములు, కృష్ణ, నాయకులు మిర్చి వెంకటయ్య,సైదప్ప లతో పాటు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యా వైద్యంలో జరుగుతున్న అవినీతిపై వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్.నాగరాజు కు వినతి పత్రం సమర్పించిన.

-అవినీతి నిర్మూలన సంస్థ వ్యవస్థాపకులు పుల్లూరి కుమారస్వామి బృందం.



పర్వతగిరి, జూన్ 24 ( వృదయం ప్రతినిధి) : వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు కు అవినీతి నిర్మూలన సంస్థ వ్యవస్థాపకులు పుల్లూరి కుమారస్వామి బృందం కలిసి వినతి పత్రం ఇవ్వనైనది. ఈ సందర్భంగాపుల్లూరి కుమారస్వామి మాట్లాడుతూ....ఈ ప్రాంత ప్రజలకు రైతులకు అండగా మీరు ఉంటారని మిమ్ములను గెలిపించుకోవడం జరిగినది. మీ పరిధిలోని ప్రైవేట్ విద్యా వైద్యంలో జరుగుతున్న అవినీతిపై ఉక్కు పాదం మోపాలి. ఈ రెండు రంగాలు కార్పొరేట్ రంగానికి చెందిన వ్యక్తులకు కాసుల వర్షం కురిపిస్తున్నది. అధికారుల అవినీతి అలసత్వం కారణంగా కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకుంటున్నారు. ఈ రెండు రంగాలు సామాన్య ప్రజలను ఆర్థికంగా నష్టపరుస్తున్నాయి. వైద్యరంగం గ్రామీణ ప్రాంతాల్లో సైతం మానవతా విలువలను పక్కన పెడుతూ రోగుల పరిస్థితిని ఎరగా చూపెడుతూ అవసరం లేని చికిత్సలు, స్కానింగ్లు, ఖరీదైనమందులు,ఐసియు లు టెస్టుల పేరుతో కోట్ల రూపాయలు దోచుకుంటున్నారు. కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్సలు జరిపినట్లు చూపించి ప్రభుత్వ నిధులు దోచుకుంటున్నారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ల నిర్లక్ష్యం అవినీతి అలసత్వం మూలంగా ఫార్మసిస్టులేని మెడికల్ షాప్స్ పేషెంట్స్ కి ఏ రకమైన మందులు ఇస్తున్నారో అర్థం కాని పరిస్థితి. చాలా ప్రాంతాల్లో గవర్నమెంట్ డాక్టర్స్ నిర్లక్ష్య%శీ% మూలంగా మరణాల సంఖ్య రోజురోజుకి పెరుగుతున్నది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయకుండా ప్రైవేట్ యాజమాన్యాలు ఇష్టానుసారంగా లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారు. ఈ రెండు రంగాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామ అభివృద్ధి కోరేవిద్యావంతులను ప్రోత్సహించాలని కోరనైనది. ఈ కార్యక్రమం లో ఉమ్మడి జిల్లా కన్వీనర్ సుద్దాల అనిల్ కుమార్, వరంగల్లా జిల్లా కన్వీనర్ గాదె గోని శ్రీనివాస్, కే. రాజు తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం.

-వర్షాకాలం దృశ్య జాగ్రత్తలు పాటించాలి.
-ఇరిగేషన్ మంత్రి మాట కూడా పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు.
-తెగిలిపోయిన చెరువుల కట్టలను త్వరితగతిన మరమ్మతులు చేపట్టాలి.
-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్




మెట్ పల్లి జూన్ 24 (వుదయం విలేఖరి) ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ విచ్చేసి పలు అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలం దృశ్య జాగ్రత్తలు పాటించాలని తెలిపారు కొన్ని గ్రామాల్లో గత వర్షాలకు తెగిపోయిన చెరువులు కట్టల మరమ్మతులు ఇప్పటికీ చేపట్టలేదని ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడంలేదని రాబోయే వర్షాకాలం కు ముందు వాటిని పూర్తిచేయాలని ఇరిగేషన్ మంత్రి మాట కూడా అధికారులు వినడం లేదని రైతులను దృష్టిలో ఉంచుకొని చెరువుల మరమ్మతులు పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను కోరారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు జరగాలని నిజమైన లబ్ధిదారులకు ఇందిర మైండ్లు అందేలా అధికారులు నిజాయితీగా పని చేయాలని ఇందిరమ్మ ఇండలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలన్నారు పెండింగ్లో ఉన్న నూతన్ రేషన్ కార్డులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడుతూ వారికి సూచనలు అందించారు గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రత పట్ల అలసత్వం వహిస్తున్నారని మెజారిటీ గ్రామాల్లో సానిటేషన్ జరగడంలేదని గ్రామాల్లో నిర్వహించే శుభ్రత కార్యక్రమంలో పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నానని అధికారులు తమ ఉద్యోగానికి సరైన న్యాయం చేయాలని పల్లె ప్రకృతి వనాలను కాపాడాలని కార్యదర్శిలకు సూచించారు చాలా గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉన్నట్లు తన దృష్టికి వస్తున్నాయని వాటి గురించి విద్యుత్ శాఖ అధికారులు దృష్టి సారించాలన్నారు ఈ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు ఎంపీడీవో చంద్రశేఖర్ తహసిల్దార్ వరప్రసాద్ విద్యుత్ శాఖ ఏడి మనోహర్ వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# అండర్ డ్రైనేజీ నిర్మాణం కోసం తవ్విన గుంటలు వెంటనే పూడ్చాలి



మధిర జూన్ 24 (వుదయం ప్రతినిధి) మదిర మున్సిపాలిటీ పరిధిలో బంజారా కాలనీ లో అండర్ డ్రైనేజీ నిర్మాణం కొరకు తవ్విన గుంటలు ప్రమాదకరంగా మారాయి. నడిరోడ్డుపై గుంటలు త్రవ్వి 15 రోజులు గడుస్తున్నప్పటికీ పనులు నత్త నడక నడుస్తున్నాయి. ఈ క్రమంలో తవ్విన గుంటలు వల్ల త్రాగునీటి పంపు లైన్లో పూర్తిగా ధ్వంసం అయ్యాయి. డ్రైనేజీ మూసుకుపోయింది. ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వర్షం వల్ల వృద్ధులు చిన్నపిల్లలు ద్విచక్రవాహనదారులు జారి పడిపోతున్నారు. గుంటలు తవ్విన కాంట్రాక్టర్ జాగ్రత్తగా పోల్చడంలో తీవ్ర జాప్యం వల్ల ఇంట్లో నుండి బయటకు రావడానికి ప్రజలు ఇబ్బందులుపడుతున్నారు. ఈ క్రమంలో తీసిన మట్టి కొన్ని ఇండ్ల ముందు పెద్ద ఎత్తున కుప్పలు పోయడం వల్ల ఇంట్లో నుండి మనుషులు బయటికి రావడానికి అవకాశం లేకుండా పోయింది. ద్విచక్ర వాహనాలు మనుషులు రాకపోకులకు అవకాశం లేకుండా పోయింది. తాగునీటి కొరకు ఏర్పాటు చేసిన లైన్లు కనెక్షన్లు తెగిపోవడం వల్ల నీళ్లు అందక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మరుగు నీరు బయటకు వెళ్లక ఇబ్బంది పడుతున్నారు. కొన్నిచోట్ల పైపులైను వేసిన తర్వాత సక్రమమైన పద్ధతిలో గుంటలు పూడ్చని కారణంగా రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ఈ క్రమంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇంత జరుగుతున్న అధికారుల పర్యవేక్షణ శూన్యం అయ్యింది. అధికారులు గానీ రాజకీయ నాయకులు గానీ మా వైపు కన్నెత్తి చూడడం లేదని బంజారా కాలనీ ప్రజలు వాపోతున్నారు. వెంటనే ఈ సమస్యలు పరిష్కరించాలని బంజారా కాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో పైప్ లైన్ నిర్మాణ పనులు అడ్డుకుంటామని హెచ్చరించారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను గిరిజనులు సద్వినియోగపర్చుకోవాలి.

**-ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలన.**

**-ఇన్చార్జ్ ఎంపీడీవో సునీల్ కుమార్ రాజ్.**







ఖానాపురం జూన్ 24 (వుదయం ప్రతినిధి): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గిరిజనులు సద్వినియోగపర్చుకోవాలని గ్రామంలోని నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించినట్లు ఇన్చార్జి ఎంపీడీవో సునీల్ కుమార్ రాజ్ తెలిపారు. మండలంలోని నాజీతండా గ్రామపంచాయతీ పరిధిలోని మంత్రి దర్తి ఆభా జాన్ భాగీదరి అభియాన్ గ్రామసభ ఏర్పాటుచేసి గిరిజనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకొని వారికి కేంద్ర రాష్ట్ర పథకాలు ఏ విధంగా అందజేయాలానె విషయాలపై ఎస్ టి తెగలుకు చెందిన అదివాసీ గిరిజనులు తమ నివాస ప్రాంతాలలో అన్ని రకాల ధృవీకరణ పత్రాలు ప్రభుత్వ పథకాలు లబ్ధిపొందడానికి ఉద్దేశించి గిరిజన గ్రామాలలో సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలుపుతూ, ఆధార్ కార్డు,రేషన్ కార్డు,నివాస%శీ%,కుల ధృవీకరణ పత్రాలు, పిఎం మాతృవందనయోజన, మిషన్ ఇంద్రధనుష్, ముద్రయోజన, కిసాన్ క్రెడిట్ కార్డు, ఆయుష్మాన్ భారత్, టిబి ముక్త అభియాన్, పిఎం జన్ ధన్ జన,పీఎం విశ్వకర్మ యోజన, పిఎం కిసాన్ తదితర అంశాలపై గిరిజనులకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామపంచాయతీ పరిధిలోని నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే తండాలోని పాఠశాలను రికార్డులను మధ్యాహ్న భోజనము మెనూను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీహెచ్ఎస్ మడుపల్లి విద్యార్థులకు యూనిఫార్మ్స్ అందజేసిన ఏఏపిసి చైర్మన్ వేమిరెడ్డి నాగలక్ష్మి



మధిర జూన్ 24 (వుదయం ప్రతినిధి) జడ్.పి.హెచ్.ఎస్ మడుపల్లి విద్యార్థులకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వేమిరెడ్డి నాగలక్ష్మి మంగళవారం నాడు యూనిఫార్మ్స్ అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు,యూనిఫార్మ్స్, స్కాలర్షిప్ లను సద్వినియోగం చేసుకుంటూ మంచి విద్యాభ్యాసాన్ని కొనసాగించి విద్యార్థులంతా అభివృద్ధి చెందాలని విద్యలో ముందుండాలని హెచ్ఎం తోట నరసింహారావు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి చదువు ముఖ్యం మండల ప్రత్యేక అధికారి పురుషోత్తం నాయక్



కాసిపేట జూన్ 24 (వుదయం విలేకరి) ప్రతి ఒక్కరికి చదువు చాలా ముఖ్యమని, పూర్తి విజ్ఞానాన్ని సంపాదించుకుని జీవితంలో ఉన్నత స్థాయిలో నిలవాలని మండల ప్రత్యేక అధికారి పురుషోత్తం నాయక్ అన్నారు ఈ సందర్భంగా కాసిపేట మండలం లో జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అక్షరాస్యత కార్యక్రమానికి తహసీల్దార్ బోజన్న ఎంపీఓ సఫ్దర్ అలీ ,కొండు జనార్దన్, శాంకరి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి పురుషోత్తం నాయక్ మాట్లాడుతూ జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాత్రి తరగతుల ద్వారా నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు ఈనెల 28 వ తేదీన వారికి ముత్యంపల్లి , ధర్మ రావు పెట్ రైతు వేదికల లో వయోజన లకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులకు తగు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు మండల స్థాయి అధికారులు అందరు భాగస్వామ్యం కావాలని .మనిషికి మాత్రమే చదవగలిగే, రాయగలిగే, తెలుసుకునే జ్ఞానం ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ సహాయకులు లక్ష్మీ నారాయణ ఏపిఎం వెంకటేశం, వాలంటీర్లు పంచాయతీ కార్యదర్శులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# జిల్లాలో రైతుల ఖాతాల్లో రూ.136.94 కోట్లు జమ

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జూన్ 24(వుదయం ప్రతినిధి) రైతు భరోసా పథకం కింద మంగళవారం నాటికి జిల్లాలోని 1,14,718 మంది రైతుల ఖాతాల్లో రూ. 136,93,80,755 కొట్ల రూపాయలు నేరుగా జమ అయినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా పథకం కింద ఈ నిధులు పంపిణీ చేసినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ సాయంతో రైతులు విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు అవసరాలు తీర్చుకునేందుకు అవకాశం కలుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులకు వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ కావడం వల్ల పారదర్శకత సాధ్యమైందని కలెక్టర్ రాహుల్ శర్మ వివరించారు. వ్యవసాయానికి ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన స్పష్టం చేశారు.

# సీఎం ముఖాముఖి కార్యక్రమంలో పేట కలెక్టర్





నారాయణపేట టౌన్ జూన్24(వుదయం ప్రతినిధి) రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ముఖాముఖి కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమంలో భాగంగా ప్రవేశ పెట్టిన రైతు భరోసా పథకం కింద కేవలం 9 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 9,000 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం హైదరాబాద్ లో నిర్వహిస్తున్న రైతు భరోసా సంబరాలలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రైతులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమానికి రాయణపేట జిల్లా, నారాయణపేట పేట మండల%శీ%లోని సింగారం రైతు వేదిక నుండి హాజరైన జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, ఎంపీడీవో సుదర్శన్, మండల ప్రత్యేక అధికారి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ గా కోటగిరి వెంకటస్వామి





మెట్ పల్లి జూన్ 24 (వుదయం విలేఖరి) టీపీసీసీ లీగల్ హ్యూమన్ రైట్స్ సమాచార హక్కు విభాగం కమిటి రాష్ట్ర జాయింట్ కన్వీనర్ గా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ మండల పరిషత్ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది కోటగిరి వెంకటస్వామిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రాన్ని అందించిన కమిటీ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఈ సందర్భంగా పొన్నం అశోక్ గౌడ్ కు వెంకటస్వామి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అనంతరం వెంకటస్వామి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జువ్వాడి నర్సింగరావు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కొమిరెడ్డి కరం నిజామాబాద్ పార్లమెంట్ లీగల్ సెల్ కో ఆర్డినేటర్ గుంటి జగదీశ్వర్ జగిత్యాల జిల్లా లీగల్ సెల్ ఇంచార్జ సలీమ్ లకు ధన్యవాదాలు తెలియజేసినట్లు కోటగిరి వెంకటస్వామి తెలిపారు

# పలిమెల మండలంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శలు



జయశంకర్ భూపాలపల్లి జూన్ 24(వుదయం ప్రతినిధి) పలిమెల మండలంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మంగళవారం వలు కుటుంబాలను పరామర్శించారు పలిమెల మండల కేంద్రంలో భీఆర్ఎస్ పార్టీ నాయకుడు కుమ్మరి సారయ్య తండ్రి ఎర్రయ్య ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించి అదేక్రమంలో భీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కుమ్మరి పోచమల్లు భార్య భాగ్యలక్ష్మి కి ఇటీవల శస్త్ర చికిత్స జరుగగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని జనగామ రాజాబాపు కు ఇటీవల శస్త్ర చికిత్స జరుగగా వారిని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు జక్కు రాకేష్, లింగంపల్లి శ్రీనివాసరావు, పెండ్యాల మనోహర్, ఆన్కారి ప్రకాష్, అలీమ్ ఖాన్, తడకల రమేష్, తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# విద్యార్థులకు మాదకద్రవ్యాల పై అవగాహన సదస్సు కల్పిస్తున్న

**-కేటీ దొడ్డి ఎస్సై బిజ్జ శ్రీనివాసులు**



(గద్వాల జూన్ 24 వుదయం ప్రతినిధి) కేటీ దొడ్డి మండల పరిధిలోని నందిన్నె ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక ఎస్సై బిజ్జ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మదకద్రవ్యాల వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగ ఎస్సై శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై బిజ్జ శ్రీనివాసులు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని విద్యార్థి దశలోనే పిల్లలను మంచి మార్గంలో నడిపించాలని మన చుట్టూ జరుగుతున్నటువంటి కొన్ని అనైతిక కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి యువత డ్రగ్స్ గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ అని అన్నారు. మద్యం మత్తులో ఏమి చేస్తున్నామో అర్థం కాని పరిస్థితిలో ఉంటారని ఈ అలవాటున్న వ్యక్తి అనేక రోగాలకు బారిన పడతారని కాబట్టి యువకులు విద్యార్థులు ఇలాంటి చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఎల్లప్పుడూ మంచి మార్గంలోనే నడవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్ట్ ఐక్య వేదిక మండల కమిటీ ఎన్నిక..

**- అధ్యక్షుడిగా బొజ్జ సునీల్..**

**- ప్రధాన కార్యదర్శిగా గోగు విజయ్ కుమార్.**



కొత్తగూడ జూన్ 25(వుదయం ప్రతినిధి )దళిత జర్నలిస్ట్ ల ఐక్యవేదిక కొత్తగూడ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కన్వీ నర్ కట్కూరి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో దళిత జర్నలిస్ట్ ఐక్య వేదిక విస్తృత స్థాయి సమావేశం తీగల ప్రేమ్ సాగర్ అధ్యక్షతన జరిగింది. దళిత జర్నలిస్ట్ ఐక్యవేదిక నూతన మండల అధ్యక్షుడిగా బొజ్జ సునీల్, ప్రధాన కార్యదర్శిగా గోగు విజయకుమార్, ఉపాధ్యక్షుడిగా సిరిగిరి సురేష్, ప్రచార కార్యదర్శిగా ఉబ్బాని శ్రీహరి, గౌరవ సలహా దారుడిగా జిమ్మిడి సంతోష్ , కార్య దర్శిగా గుగ్గిల వెంకన్న లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొజ్జ సునీల్, గోగు విజయ్ కుమార్ లు మాట్లాడుతూ..దళిత జర్నలిస్టుల హక్కుల కోసం ఉద్యమాలు చేపడ తామన్నారు.మా ఎన్నికకు సహకరించిన జిల్లా నాయకత్వానికి, కొత్తగూడ మండల సహచర జర్న లిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు మైదం శ్రీనివాస్, జిల్లా కో- కన్వీనర్ లు ధర్మారావు శ్రీనివాస్, ఇరుకుల కిరణ్ కుమార్, అంబాల కుమార్, జిల్లా ముఖ్య సలహాదారులు తక్కలపల్లి శ్రీనివాస్, యాకన్నా,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని రైతు వేదికల్లో ఘనంగా రైతు భరోసా సంబరాలు



జూన్ 24 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): దమ్మపేట మండలంలోని మల్లారం పట్వారి గూడెం నాగుపల్లి వేదికల నందు, రైతు భరోసా సంబరాలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో రైతు సోదరులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు ముఖ్యంగా రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరియు వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వర రావు, మరియు ఇతర మంత్రులు పాల్గొని వారి సందేశాన్ని ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నగదు రైతుల ఖాతాలో జమ చేసినవని అదేవిధంగా వ్యవసాయానికి సంబంధించిన అన్ని కార్యక్రమాలు చేపట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉంటుందని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో తాసిల్దారు భగవాన్ రెడ్డి, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, వ్యవసాయ అధికారి, చంద్రశేఖర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు పంచాయతీ సెక్రెటరీ సంజీవరెడ్డి, మరియు ప్రజాప్రతినిధులు రావు గంగాధర్ రావు, చిన్నంశెట్టి యుగంధర్, అత్తులూరి వెంకట రామారావు, కె క్కిరాల రమేష్, పగడాల రాంబాబు, గట్ల సర్వేశ్వరరావు, వాల్మీకి రాంబాబు, చక్రాల మల్లేశ్వరరావు, చామర్తి గోపి శాస్త్రి, చిన్నంశెట్టి చిట్టిబాబు మరియు ఇతర రైతులు పాల్గొన్నారు

# మహా రక్తదాన శిబిరాన్ని కి విశిష్ట స్పందన



కాసిపేట జూన్ 24 (వుదయం విలేకరి) ఓరియంట్ సిమెంట్ లిమిటెడ్ (అదానీ సిమెంట్) దేవాపూర్ వారు మంగళవారం కాలనీలోని లేడీస్ క్లబ్ ప్రాంగణంలో ఉదయం 9.00 గంటల నుండి మహా రక్తదాన శిబిరాన్ని "రెడ్ క్రాస్ సొసైటీ" సహకారంతో ఏర్పాటు చేశారు ఈ శిబిరాన్ని సిమెంట్ కంపెనీ యూనిట్ హెడ్ బాల గిరిధర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఓరియంట్ సిమెంట్ కంపెనీ హెచ్ ఆర్ అధినేత కులకర్ణి రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి సెక్రటరీ చందూరి మహేందర్ పాల్గొన్నారు. ఈ మహోన్నత కార్యక్రమం లో 360 మంది దాతలు పాల్గొని 360 యూనిట్ లు దానం చేసారు. పాల్గొన్న రక్త దాతలకు ఓరియంట్ కంపెనీ యాజమాన్యం రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ధన్యవాదాలు తెలిపారు.




# బిజినెస్



## ఇక ఎలక్ట్రిక్ విమానాలు కూడా వచ్చేస్తున్నాయ్..




ప్రపంచంలో స్థిరమైన, సరసమైన విమానయానం వైపు అమెరికా ఒక పెద్ద అడుగు వేసింది. మొదటిసారిగా పూర్తిగా ఎలక్ట్రిక్ విమానంలో నలుగురు ప్రయాణికులను 130 కిలోమీటర్లు విజయవంతంగా రవాణా చేసింది. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే ఈ ప్రయాణ ఖర్చు కేవలం రూ. 694 ($8) మాత్రమేనని తెలిపింది. ఈ చారిత్రాత్మక విమానాన్ని బీటా టెక్నాలజీస్‌కు చెందిన అలియా CX300 విమానం నిర్వహించింది. ఇది తూర్పు హాంప్టన్ నుండి న్యూయార్క్‌లోని JFK విమానాశ్రయానికి కేవలం 30 నిమిషాల్లో ప్రయాణాన్ని కవర్ చేసింది. అమెరికా చరిత్రలోనే కాకుండా న్యూయార్క్ పోర్ట్ అథారిటీ చరిత్రలో కూడా ఎలక్ట్రిక్ విమానం ప్రయాణికులను విమానంలో తీసుకెళ్లడం ఇదే తొలిసారి. ఫాక్స్ న్యూస్ నివేదిక ప్రకారం, అదే ప్రయాణం హెలికాప్టర్‌లో జరిగితే, ఇంధన ధర మాత్రమే రూ. 13,000 ($160) కంటే ఎక్కువగా ఉండేదని తెలుస్తోంది. బీటా టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు, సీఈవో అయిన కైల్ క్లార్క్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ విమానాన్ని ఛార్జ్ చేసి ఇక్కడ ఎగరడానికి కేవలం $8 (రూ. 694) మాత్రమే ఖర్చయింది. అయితే, పైలట్, విమానానికి అదనపు ఖర్చు ఉంటుంది. కానీ ప్రాథమికంగా ఇది సాంప్రదాయ విమానాల కంటే చాలా చౌకగా ఉంటుందని అన్నారు. ఈ విమానం చౌకగా ఉండటమే కాకుండా పూర్తిగా ప్రశాంతంగా కూడా ఉంది. సాంప్రదాయ విమానం లాగా పెద్ద ఇంజిన్ శబ్దం, మండే ఇంధన వాసన ఉండదు. దీని కారణంగా ప్రయాణికులు విమానంలో ప్రయాణించేటప్పుడు ఒకరితో ఒకరు హాయిగా మాట్లాడుకోగలిగారు. ఈ లక్షణం వ్యాపార ప్రయాణాలకు, రోజువారీ ప్రయాణికుల భవిష్యత్తులో పెద్ద మార్పుగా ఉండనుంది. వెర్మోంట్‌కు చెందిన బీటా టెక్నాలజీస్ 2017 నుండి ఎలక్ట్రిక్ ఏవియేషన్ టెక్నాలజీపై పనిచేస్తోంది. కంపెనీ ఇటీవల $ 318 మిలియన్ల (సుమారు రూ. 2,656 కోట్లు) నిధులను సేకరించింది. తద్వారా దాని విమానాల ఉత్పత్తి, వాణిజ్య ప్రయోగాన్ని వేగవంతం చేయవచ్చు.

## సుందరం ఫైనాన్స్ ప్రత్యేక సేవలు సుందరం వెల్త్

ఏడు దశాబ్దాలకు పైగా ఆదర్శంగా సేవలందిసన్తూ, అత్యంత విశ్వసనీయ ఆర్థిక సంస్థలలో ఒకటి, ఈ రోజు సుందరం వెల్త్ విస్తరణను అధికారికంగా ప్రకటించింది. ఇది సంస్థ యొక్క ప్రత్యేక సంపద నిర్వహణ విభాగంగా, అల్ట్రా హై నెట్ వర్త్ వ్యక్తులు, హై నెట్ వర్త్ వ్యక్తులు, సంపన్న కుటుంబాల కోసం రూపొందించబడింది. భారతదేశం మొత్తం మీద ఉన్న సంపన్న కుటుంబాల అధునాతన ఆర్థిక అవసరాలను మెరుగ్గా తీర్చడం కంపెనీ లక్ష్యం. ఇప్పటికే ఉన్న సంపద నిర్వహణ సేవల విభాగంపై ఆధారపడి, సుందరం వెల్త్ విస్తరణ మరింత సమగ్ర ఆర్థిక పరిష్కారాలను అందించనుంది. ఈ విస్తృత సేవల పరిధిలో వ్యూహాత్మక ఆర్థిక ప్రణాళిక, పోర్ట్‌ఫోలియో పంపిణీ, మరియు ప్రమాద నిర్వహణ వంటి ముఖ్యమైన అంశాలు మెరుగైన సామర్థ్యాల ద్వారా అందించబడతాయి. సాంప్రదాయ పెట్టుబడి సాధనాలకు మించిన అవసరాలను ఎదుర్కొనే వ్యక్తులు, కుటుంబాల కోసం రూపొందించిన సుందరం వెల్త్, అధునాతన సంపద నిర్వహణ పరిష్కారాలను అందించేందుకు ప్రత్యేకంగా అభివృద్ధి చేయబడింది. స్వయం ఉపాధిదారులు, వ్యవస్థాపకులు, పాతకాలపు నమ్మక సంబంధాలను కలిగిన ఖాతాదారులతో సుందరం ఫైనాన్స్ ఏర్పరచుకున్న లోతైన అనుబంధం నేపథ్యంలో, ఈ సేవా విస్తరణ గణనీయమైన సంపదను కలిగి ఉన్నవారికి, అలాగే దిశగా స్థిరంగా అభివృద్ధి చెందుతున్నవారికి తగిన పరిష్కారాలను అందించేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. "సుందరం వెల్త్ విస్తరణ, మా క్లయింట్లతో ఉన్న బంధం యొక్క సహజ పరిణామం మరియు వారికి సమగ్ర ఆర్థిక పరిష్కారాలను అందించాలనే మా స్థిరమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది," అని మిస్టర్. హర్ష్ విజి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్, సుందరం ఫైనాన్స్ పేర్కొన్నారు. "దశాబ్దాలుగా, క్రమశిక్షణతో కూడిన పెట్టుబడి విధానాలు, ఆర్థిక ప్రణాళిక ద్వారా అనేక మంది ఖాతాదారులు తమ ఆర్థిక ప్రయాణంలో గణనీయమైన పురోగతిని సాధించారు. ఈ విస్తరణ ద్వారా, గత 70 సంవత్సరాలుగా మమ్మల్ని నిర్వచించిన అదే నిబద్ధత, వ్యక్తిగతీకరించిన సేవలతో, వారి అభివృద్ధి చెందుతున్న సంపద నిర్వహణ అవసరాలను తీర్చేందుకు మేము బహుళ తరాల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయగలుగుతాము."

## దేశంలో కొత్త ఫాస్ట్‌ట్యాగ్ రూల్స్..

ఈ ఫాస్ట్ ట్యాగ్ రూల్స్ ఆగస్టు 15, 2025 నుండి దేశవ్యాప్తంగా ప్రారంభం కానుంది. అయితే ఇది జాతీయ రహదారులపై మాత్రమే చెల్లుతుంది. రాష్ట్ర రహదారులపై దీని ఉపయోగం చెల్లదు. ఈ చొరవ రవాణాను మరింత సౌకర్యవంతంగా, ఆర్థికంగా మారుస్తుందని భావిస్తున్నారు. దేశంలోని వాహనదారులకు శుభవార్త ఉంది. కేంద్ర రోడ్డు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీ నిన్న జూన్ 18న ఒక పెద్ద ప్రకటన చేశారు. వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాస్ ప్రారంభం గురించి తెలియజేశారు. ఈ కొత్త పాస్ ప్రవేశపెట్టడం వల్ల ప్రైవేట్ వాహనదారులకు చాలా డబ్బు, సమయం ఆదా అవుతుంది. ఈ కొత్త ఫాస్ట్ ట్యాగ్ పాస్ ద్వారా, డ్రైవర్లు కేవలం రూ. 15కే టోల్ ప్లాజాను దాటగలరని, ఇది ప్రస్తుత ఖర్చు కంటే చాలా తక్కువ అని గడ్కరీ అన్నారు. వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాస్ ప్రయోజనాలను వివరిస్తూ, నితిన్ గడ్కరీ ఈ పాస్ ధర రూ.3000గా నిర్ణయించినట్లు చెప్పారు. దీనిలో వాహనదారులు 200 ప్రయాణాలు చేయవచ్చని చెప్పారు. ఇక్కడ 'ఒక ప్రయాణం' అంటే ఒక టోల్ ప్లాజాను దాటడం.

ఈ లెక్క ప్రకారం.. రూ.3000కి 200 టోల్‌లను దాటడం అంటే టోల్‌కు కేవలం రూ.15 మాత్రమే ఖర్చవుతుందని అన్నారు. సాధారణంగా, మీరు ఏదైనా టోల్ ప్లాజా గుండా ఒకసారి వెళ్ళడానికి సగటున రూ.50 చెల్లిస్తే, 200 టోల్ ప్లాజాలను దాటడానికి మీరు మొత్తం రూ.10,000 ఖర్చు చేయాల్సి ఉంటుంది. కానీ వార్షిక




%ఖీూఊఖుస్త్ర% పాస్‌ని ఉపయోగించడం ద్వారా మీరు నేరుగా రూ.7000 వరకు ఆదా చేయవచ్చు. కొత్త వార్షిక FASTag పాస్ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. మీరు ప్రస్తుతం ఉపయోగిస్తున్న FASTagను తరచుగా రీఛార్జ్ చేసుకోవాలి. అయితే వార్షిక పాస్‌ను సంవత్సరానికి ఒకసారి మాత్రమే రీఛార్జ్ చేసుకోవాలి. దాని చెల్లుబాటు గడువు ముగిసిన తర్వాత మీరు దానిని మళ్ళీ పునరుద్ధరించాలి. ఈ వార్షిక పాస్ జారీ చేసిన తర్వాత ప్రజలు టోల్ చెల్లించడానికి పొడవైన క్యూలలో నిలబడే ఇబ్బంది నుండి కూడా బయటపడతారు. ఇది చాలా సమయాన్ని ఆదా చేస్తుంది. ఈ వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాస్ ఆగస్టు 15, 2025 నుండి దేశవ్యాప్తంగా ప్రారంభం కానుంది. అయితే ఇది జాతీయ రహదారులపై మాత్రమే చెల్లుతుంది. రాష్ట్ర రహదారులపై దీని ఉపయోగం చెల్లదు. ఈ చొరవ రవాణాను మరింత సౌకర్యవంతంగా, ఆర్థికంగా మారుస్తుందని భావిస్తున్నారు.




## ఇజ్రాయెల్‌లో అత్యంత ధనవంతుడు

ఇయాల్ ఓఫర్ ఇజ్రాయెల్‌లో జన్మించిన బిలియనీర్ వ్యాపారవేత్త. ప్రస్తుతం మొనాకోలో నివసిస్తున్నారు. ఆయన జూన్ 2, 1950న హైఫా (ఇజ్రాయెల్)లో జన్మించారు. ఆయన ఓఫర్ గ్లోబల్, జోడియాక్ గ్రూప్, గ్లోబల్ హోల్డింగ్స్‌కు ఛైర్మన్. షిప్పింగ్, రియల్ ఎస్టేట్‌తో ప్రారంభించిన ఇయాల్.. ఇప్పుడు టెక్నాలజీ, ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ వంటి భవిష్యత్ రంగాలలో పెద్ద పాత్ర పోషిస్తున్నారు. 2025లో ఆయన మొత్తం సంపద దాదాపు $ 28.2 బిలియన్లు (రూ. 2.35 లక్షల కోట్లు) ఉంటుందని అంచనా. దీనితో ఆయన ప్రపంచంలోని టాప్ 100 ధనవంతులలో ఒకరిగా నిలిచారు. ఇయాల్ భార్య మార్లిన్ ఓఫర్, వారి నలుగురు పిల్లలు (డేనియల్, జోనాథన్, డేవిడ్ మరియు ఒలివియా) ఓఫర్ గ్లోబల్ వివిధ వ్యాపారాలలో చురుకుగా ఉన్నారు. వారు మొనాకోలో నివసిస్తున్నారు. లండన్, న్యూయార్క్, ఇజ్రాయెల్‌లలో కూడా ఇళ్లు ఉన్నాయి. 1970లలో అతను జోడియాక్ గ్రూప్‌ను ప్రారంభించాడు. ఇది నేడు 180 కంటే ఎక్కువ నౌకలతో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రైవేట్ షిప్పింగ్ కంపెనీలలో ఒకటి. 1980లో అతను న్యూయార్క్‌కు వెళ్లి గ్లోబల్ హోల్డింగ్స్‌ను స్థాపించాడు. ఇది నేడు US, యూరప్‌లో పెద్ద రియల్ ఎస్టేట్ ఆస్తులను కలిగి ఉంది. అతను 1995 నుండి రాయల్ కరేబియన్ క్రూయిసెస్‌లో బోర్డు సభ్యుడిగా ఉన్నాడు. అలాగే 5% వాటాను కలిగి ఉన్నాడు.

## మార్కెట్లను వీడని యుద్ధ భయాలు

భారత మార్కెట్లలో ఇజ్రాయిల్ - ఇరాన్ యుద్ధ భయాలు కొనసాగుతున్నాయి. ఈ ఉద్రిక్తతల్లో అమెరికా జోక్యం చేసుకోవడంతో పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. మరోవైపు చమురు ధరలు ఎగిసిపడుతోన్నాయి. ఈ పరిణామాలతో సోమవారం సెషన్‌లో బీఎస్‌ఈ సెన్సెక్స్ చివరికి 511 పాయింట్లు లేదా 0.62 శాతం పతనమై 81,896.79కి పరిమితమయ్యింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 140.50 పాయింట్లు లేదా 0.56 శాతం కోల్పోయి 24,971 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, ఎల్‌అండ్‌టి, మహీంద్రా అండ్ మహీంద్రా, హిందుస్థాన్ యూనిలీవర్ అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. ప్రముఖ విద్యుత్తు ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ షేర్లు ఆల్‌టైమ్ కనిష్ఠాన్ని తాకాయి. బ్లాక్‌డీల్ కారణంగా సోమవారం పెద్ద మొత్తంలో కంపెనీ షేర్లు చేతులు మారిన నేపథ్యంలో వాటి విలువ పతనమైంది.



కంపెనీలో 0.8 శాతం వాటాకు సమానమైన 44 లక్షల షేర్లు రూ.44.1 వద్ద చేతులు మారాయి. దీంతో బీఎస్‌ఈలో షేర్ విలువ 6 శాతం మేర పతనమై రూ.43.20 వద్ద కనిష్ఠాన్ని తాకింది. గత 12 నెలల్లో షేరు విలువ 51 శాతం మేర పతనమయ్యింది.

## అప్పులపై యువత అనాసక్తి




అప్పు చేసి పప్పు కూడు తినొద్దనే సామెతను దేశ యువతరం క్రమంగా వంట పట్టించుకుంటోంది. గతంలోలా ఎడాపెడా అప్పులు చేసి, అవసరం ఉన్నా లేకపోయినా ఏదో ఒకటి కొనేందుకు పెద్దగా ఇష్టపడడం లేదు. ఉన్న నాలుగు రాళ్లను ఏదోలా పొదుపు చేసేందుకు ఆసక్తి చూపిస్తోంది. తప్పనిసరి అది కూడా స్థిర, చరాస్తుల కల్పనకు తప్ప అప్పులు చేసేందుకు ఇష్టపడడం లేదు. జేబులో రెండు మూడు క్రెడిట్ కార్డులున్నా 'పొదుపు' మంత్రం పాటిస్తున్నారు. దీంతో 2023-24 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో 12 శాతంగా ఉన్న రిటైల్ రుణాల వృద్ధిరేటు 2024-25 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో ఐదు శాతానికి పడిపోయినట్టు ట్రాన్స్‌యూనియన్ సిబిల్ ఒక నివేదికలో వెల్లడించింది. కన్స్యూమర్ డ్యూరబుల్ రుణాలు, క్రెడిట్ కార్డు రుణాలు తగ్గిపోవడం ఇందుకు ప్రధాన కారణం. యువత ముఖ్యంగా పట్టణ, మెట్రో నగరాల్లో ఉంటున్న 35 ఏళ్ల లోపు వయస్కులు అప్పులు చేసేందుకు పెద్దగా ఇష్టపడడం లేదు. ఎగవేతల భయం ఎక్కువగా ఉండే హామీలేని రుణాలపై 2023 చివర్లో ఆర్‌బీఐ విధించిన ఆంక్షలు కూడా ఇందుకు కారణమని ట్రాన్స్‌యూనియల్ సిబిల్ తెలిపింది.

# జాతీయం – అంతర్జాతీయం



## లేటు వయసులో ఘాటు ప్రేమతో నటిని పెళ్లాడి చిక్కుల్లో మాజీ ఎమ్మెల్యే

ఉత్తరాఖండ్‌కు చెందిన బీజేపీ మాజీ ఎమ్మెల్యే సురేష్ రాథోడ్ రెండో వివాహం, సోషల్ మీడియా యాక్టివిటీతో తీవ్ర వివాదంలో చిక్కుకున్నారు. సహరన్‌పూర్ నటి ఊర్మిళ సనావర్‌ను మొదటి భార్యకు విడాకులు ఇవ్వకుండానే పెళ్లి చేసుకోవడం, రీల్స్‌లో ప్రేమ ప్రదర్శనలు గట్టి విమర్శలకు దారితీశాయి. ఉత్తరాఖండ్‌కు చెందిన బీజేపీ మాజీ ఎమ్మెల్యే సురేష్ రాథోడ్ తీరు తీవ్ర వివాదాస్పదంగా మారింది. లేటు వయసులో ఘాటు ప్రేమతో ఆయన చిక్కుల్లో పడ్డారు. ఓ నటితో రెండో వివాహం.. రీల్స్ కారణంగా ఆయనపై పార్టీ సీరియస్ అయింది. సహరన్‌పూర్ నటి ఊర్మిళ సనావర్‌ను రెండో పెళ్లి చేసుకున్నారు మాజీ ఎమ్మెల్యే సురేష్ రాథోడ్. భార్యకు విడాకులు ఇవ్వకుండానే రెండో పెళ్లి చేసుకున్నారు సురేష్ రాథోడ్. ఇష్టారీతిన రీల్స్ చేస్తూ సోషల్ మీడియాలో వీడియోలు షేర్ చేస్తున్నారు. సనావర్‌కు మీడియా కెమెరాల ముందు గులాబీ పువ్వు ఇచ్చి ప్రేమను వ్యక్తం చేశారు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారాయి. సురేష్ రాథోడ్ జంటతో పాటు పార్టీపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో సురేష్ రాథోడ్‌కు పార్టీ నోటీసులు ఇచ్చింది. క్రమశిక్షణా రాహిత్యంపై 7 రోజుల్లో స్పందించాలని ఆదేశించింది. ఉత్తరాఖండ్‌లో అమలులో ఉన్న యూనిఫాం సివిల్ కోడ్ ప్రకారం.. బహుభార్యత్వం చెల్లదు. కానీ తన భార్యకు విడాకులు ఇవ్వకుండానే నటిని పెళ్లిచేసుకోవడం వివాదాస్పంగా మారింది. విపక్షాలు తీవ్ర విమర్శలు చేయడంతో.. పార్టీ స్పందించింది. అయితే నటి సనావర్‌ను 2021లోనే నేపాల్‌లో పెళ్లిచేసుకున్నట్టు సురేష్ రాథోడ్ చెప్తున్నారు. అప్పటికి యూనిఫాం సివిల్ కోడ్ అమలులో లేదంటున్నారాయన. 2017 నుంచి 2022 వరకు హరిద్వార్‌లోని జ్వాలాపూర్ బీజేపీ ఎమ్మెల్యేగా సురేష్ రాథోడ్ కొనసాగారు. 2022 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత నటితో సహజీవనం చేస్తూ.. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ వార్తల్లో నిలిచారు. ఇప్పుడు పెళ్లి చేసుకోవడం.. మీడియా ముందు ప్రపోజ్ చేసుకోవడంతో చిక్కుల్లో పడ్డారు సురేష్ రాథోడ్.

## అటు ట్రంప్ కాల్పుల విరమణ ప్రకటన..

### కొనసాగుతున్న ఘర్షణలు

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు క్షణక్షణానికో మలుపు తిరుగుతున్నాయి. ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పందం జరిగినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించినప్పటికీ.. ఘర్షణలు కొనసాగుతూనే ఉన్నాయి. మంగళవారం తెల్లవారుజామున టెల్ అవీవ్‌ను లక్ష్యంగా చేసుకొని టెహ్రాన్ క్షిపణులు ప్రయోగించింది. దీంతో పలుచోట్ల సైరన్ల మోత మోగింది. ఇరాన్ క్షిపణులు తమ దేశం వైపు దూసుకొస్తున్నాయని, ప్రజలంతా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఇజ్రాయెల్ మిలిటరీ ప్రజలను హెచ్చరించింది. దక్షిణ, మధ్య ఇజ్రాయెల్ ను లక్ష్యంగా చేసుకొని ఈ క్షిపణులు ప్రయోగించినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. జెరూసలెం, బీర్‌షెబా ప్రాంతాల్లో దాడులు జరిగినట్లు తెలుస్తోంది. ఈ దాడుల కారణంగా బీర్‌షెబాలోని ఓ భవనం తీవ్రంగా దెబ్బతింది. అందులోని ముగ్గురు మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. కాగా, వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానిక కథనాలు వెల్లడించాయి. ఇప్పటివరకు ఇరాన్ 6 క్షిపణులను ప్రయోగించినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. ఇరాన్, ఇజ్రాయెల్ పూర్తి కాల్పుల విరమణకు అంగీకరించాయని ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా ప్రకటించిన సంగతి తెలిసిందే. 12 గంటల్లో యుద్ధం అధికారికంగా ముగుస్తుందన్నారు. అయితే, ఈ ప్రకటనపై తొలుత విరుద్ధ ప్రకటన చేసిన ఇరాన్.. ఆ తర్వాత ఒప్పందానికి సుముఖత వ్యక్తంచేస్తున్నట్లు సూచనప్రాయంగా తెలిపింది. మరోవైపు, ఇజ్రాయెల్ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు.




## ఇరాన్ తో యుద్ధం ముగిసిందంటూ ట్రంప్ పోస్టు

ఇరాన్–ఇజ్రాయెల్‌యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన జారీ చేశారు. యుద్ధం ముగిసిందంటూ ట్రంప్ పోస్ట్ పెట్టారు. కాల్పుల విరమణకు రెండు దేశాలు అంగీకరించాయని వెల్లడించారు. 24 గంటల్లో సీజ్ ఫైర్ అమలులోకి వస్తుందని చెప్పారు. 12 రోజుల యుద్ధానికి ఇది ముగింపు అని ప్రకటించారు. పశ్చిమాసియాలో ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య యుద్ధం తారాస్థాయికి చేరుకుంది. ఇరాన్ పై అమెరికా నుంచి తీవ్రస్థాయి దాడులు చేసిన వెంటనే మరుసటి రోజు ఇజ్రాయెల్ ఆ దేశంపై ముప్పేట దాడులు చేయడంతో ఇరాన్ విలవిలలాడిపోయింది. ఇజ్రాయెల్ చేసిన ఎదురుదాడులను ఇరాన్ ప్రతిఘటించింది. అత్యంత వ్యూహాత్మకంగా ఇజ్రాయెల్ సోమవారం ఇరాన్ సైన్యం ఇరానియన్ రెవెల్యూషనరీ గార్డు (ఐఆర్‌జి) ప్రధాన కార్యాలయంపై బాంబుల వర్షం కురిపించింది. మరో వైపు ఇరాన్‌లోని అత్యంత కీలకమైన ఎవిన్ ప్రిజన్‌ను కూడా ధ్వంసం చేసింది. ఇరాన్ తాజాగా ఇజ్రాయెల్‌పై ట్రూప్రామిస్ త్రీ పేరిట సైనిక చర్యకు దిగిందని సైనిక వర్గాలు తెలిపాయి. ఇజ్రాయెల్ నగరాలు జెరూసలెం, హఫియా, టెల్ అవీవ్‌పై ఇరాన్ దాడులకు పాల్పడింది.

## యుద్ధం వద్దు..శాంతి కావాలి

ఇరాన్ పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ జరిపిన వైమానిక బాంబు దాడులు ప్రపంచ వ్యాప్తంగా నిరసనలకు దారితీసాయి. అమెరికాతో పాటు ఇతర దేశాల్లోని ప్రజలు ఆందోళనల బాటపట్టారు. ట్రంప్ వైఖరిని వారు ఖండించారు. ఇది నేరమంటూ,శాంతి కావాలని వారు నినాదాలు చేశారు. ట్రంప్‌కి నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని పాకిస్తాన్ ప్రతిపాదించిన విషయం తెలిసిందే. అయితే కరాచిలో వేలాది మంది ట్రంప్ ఫొటోను కాళ్లతో తొక్కుతూ ఆందోళనలు చేయడం గమనార్హం.

ట్రంప్ వివాదాస్పద ఇమ్మిగ్రేషన్ విధానంను వ్యతిరేకిస్తూ అమెరికా అంతటా ఘర్షణలు చెలరేగిన విషయం తెలిసిందే. తాజాగా ఇరాన్ పై బాంబు దాడులకు వ్యతిరేకంగా శాన్‌ఫ్రాన్సిస్కో, వాషింగ్టన్ డీసీ, న్యూయార్క్, బోస్టన్ లో ప్రజలు రోడ్లపైకి వచ్చారు. యుద్ధం కోసం కాదు, ప్రజల అవసరాల కోసం ఖర్చుచేయండి అంటూ అదోళన చేపట్టారు. అమెరికా బంకర్ బ్లస్టర్ బాంబులను వినియోగించడాన్ని వారు వ్యతిరేకిస్తున్నారు. న్యూయార్క్, బోస్టన్‌లో పార్టీఫర్ సోషలిజం అండ్ లిబరేషన్ సంస్థల ఆధ్వర్యంలో నిరస నలు జరిగాయి. ఆన్సర్ కొయలేషన్ సంస్థ " ఇరాన్ పై యుద్ధం ఆపండి" పేరుతో తమ ఆందోళనలు కొనసాగుతాయని ప్రకటించింది. అమెరికాతో పాటు యూరప్, ఆసియా, ఆఫ్రికా వ్యాప్తంగా దాడులను వ్యతిరేకిస్తూ ఆం దోళనలు జరిగాయి. లండన్, బ్రసెల్స్, దిహేగ్ నగరాల్లో వేలాది మంది గాజాలో హింసను ఆపాలని, అమెరికా, ఇజ్రాయిల్ విధానాలను వ్యతి రేకిస్తూ ర్యాలీలు నిర్వహించారు. ఆసియాలోని జపాన్, ఇరాన్ లతో పాటు మొరాకో, దక్షిణాఫ్రికా, సోమాలియా, పోర్చుగల్‌లో యుద్ధ వ్యతిరేక ర్యాలీ లు జరిగాయి. మరోవైపు రష్యా అధ్యక్షుడు పుతిన్ అమెరికా దాడులను ఖండించారు. ఇరాన్ ప్రజలకు సహాయమందిస్తామని ప్రకటించారు.

## డమాస్కస్‌లోని చర్చిలో ఆత్మాహుతి దాడి



సిరియాలోని డమాస్కస్‌లోగల మార్ ఎలియాస్ క్రిస్టియన్ చర్చిలో ఆదివారం ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ దాడిలో 27 మంది పౌరులు చనిపోయారు. 52 మంది గాయాల పాలయ్యారని సిరియా ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఉగ్రవాద సంస్థ ఐఎస్ఐఎస్‌కు చెందిన ఓ గుర్తు తెలియని వ్యక్తి ఈ దాడికి పాల్పడ్డాడు. దీంతో ప్రార్థనల కోసం చర్చికి వచ్చిన వారిలో 27 మంది మృతి చెందారు. డజన్ల సంఖ్యలో క్షతగాత్రులయ్యారు. ఈ ఘటనను సిరియా విదేశాంగ మంత్రిత్వశాఖ తీవ్రంగా ఖండించింది. మృతులకు సిరియా అంతర్గత మంత్రి అనాస్ ఖత్తాబ్ సంతాపం వ్యక్తం చేశారు. "ఇలాంటి ఉగ్రవాద చర్యలతో సిరియాలో అశాంతిని నెలకొల్పలేవు. సిరియా భద్రతను, స్థిరత్వాన్ని దెబ్బతీసేందుకు పూనుకున్న చర్యలకు వ్యతిరేకంగా ఈ దేశ ప్రజలు ఐక్యంగా నిలబడతారు" అని ఆయన అన్నారు. ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయని, ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టినట్టు ఆయన ఎక్స్ పోస్టులో వెల్లడించారు.

## నాన్-ఇమ్మిగ్రెంట్ వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాల పరిశీలన




న్యూఢిల్లీ: నాన్–ఇమ్మిగ్రెంట్ వీసా కోసం దరఖాస్తు చేసుకునేవారి వ్యక్తిగత సోషల్ మీడియా ఖాతాలను అమెరికా ప్రభుత్వం పరిశీలించనుంది. ఈ విషయాన్ని భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం సోమవారం ప్రకటించింది. అమెరికా జాతీయ భద్రతా రీత్యా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. అలాగే, దరఖాస్తుదారుల గుర్తింపు, వారికి అమెరికా ప్రవేశాన్ని నిర్ధారించడానికి అవసరమైన పరీక్షలను సులభతరం చేయడానికి దరఖాస్తుదారులు తమ సోషల్ మీడియా ఖాతాలల్లోని గోప్యతా సెట్టింగ్‌లను తగిన విధంగా మార్చాలని కూడా సూచించింది. దరఖాస్తుదారులు తమ ఫారమ్‌లపై సోషల్ మీడియా ఖాతాలను తప్పనిసరిగా పేర్కొనాలని తెలిపింది. నాన్–ఇమ్మిగ్రెంట్ వీసా దరఖాస్తులను త్వరలో షెడ్యూలింగ్ చేయడం ప్రారంభిస్తామని ఈ నెల 18న అమెరికా హోం మంత్రిత్వ శాఖ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనికి కొన్ని రోజుల వ్యవధిలోనే అమెరికా రాయబార కార్యలయం ఈ ప్రకటన విడుదల చేయడం విశేషం. అమెరికా విదేశాంగ శాఖ కూడా ఇటీవల ఇలాంటి ప్రకటనే విడుదల చేసింది. అమెరికాలో ప్రవేశానికి దరఖస్తు చేసుకునే వారంతా అమెరికన్లకు, అమెరికా జాతీయ ప్రయోజనాలకు హాని కలిగించే ఉద్దేశ్యం లేకుండా ఉండాలని, వీసా జారీ ప్రక్రియలో అమెరికా అప్రమత్తంగా ఉండాలని తెలిపింది.

## కాల్పుల విరమణకు అంగీకరిస్తున్నాం

ఇరాన్‌తో ద్వైపాక్షిక కాల్పుల విరమణ ఒప్పందాన్ని అంగీకరిస్తున్నట్లు ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమన్ నెతన్యహూ తెలిపారు. ఒకవేళ ఎటువంటి అతిక్రమణ జరిగినా.. అప్పుడు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతామన్నారు. గత 12 రోజులుగా ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య భీకర వైమానిక దాడులు జరిగిన విషయం తెలిసిందే. ఇరాన్‌లో ఉన్న న్యూక్లియర్ సైట్లపై అమెరికా దాడి చేసిన తర్వాత.. ఇరు దేశాల మధ్య కాల్పుల విమరణ డీల్ కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. అయితే అమెరికా చేసిన ప్రతిపాదనను అంగీకరిస్తున్నట్లు ఇజ్రాయిల్ పేర్కొన్నది. ఇజ్రాయిల్ ప్రధాని కార్యాలయం దీనిపై ప్రటకన చేసింది. క్యాబినెట్, రక్షణ మంత్రి, ఐడీఎఫ్ చీఫ్, మొసాద్ అధినేతతో పాటు కీలక నేతల్ని ప్రధాని నెతన్యహూ చర్చించారని, ఆపరేషన్ రైజింగ్ లయన్ లక్ష్యాలను అందుకున్నట్లు పీఎంవో ఓ ప్రకటనలో తెలిపింది.

## మార్కులు తక్కువచ్చాయని కూతురిని చితకబాదిన తండ్రి..

పరీక్షల్లో మార్కులు తక్కువ వచ్చాయని చాలా మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న ఘటనలు మనం నిత్యం ఎన్నో చూస్తుంటాం. కానీ ఇక్క ఓ తండ్రి మాత్రం కేవలం మాక్ టెస్ట్‌లో మార్కులు తక్కువ వచ్చాయని ఇంటర్ చదువుతున్న కూతురిని దారుణంగా కొట్టి చంపాడు. ఈ దారుణ ఘటన మహారాష్ట్రలోని సాంగ్లిలో వెలుగుచూసింది. ఆ అమ్మాయి ఓ బ్రిలియంట్ స్టూటెండ్, ఆమె 10వ తరగతి బోర్డు పరీక్షలలో 92.60 శాతం మార్కులు సాధించింది. కానీ ఇంటర్ సెకండ్ ఇయర్ సమయంలో నీట్ ఎంట్రెన్స్ కోసం ప్రిపరేషన్‌లో భాగంగా రాసిన ఒక మాక్‌టెస్ట్‌లో తక్కువ మార్కులు రావడంతో ఆమె తండ్రి కొట్టిన దెబ్బలకు తట్టుకోలేక ప్రాణాలు వదిలింది. దారుణ ఘటన మహారాష్ట్రలోని సాంగ్లిలో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. సాంగ్లికి చెందిన ధోండిరామ్ భోంస్లే స్థానికంగా ఓ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. ఇతనికి 17 ఏళ్ల ఓ కూతురు కూడా ఉంది. ఆమె పేరు సాధన భోంస్లే, ఈమె ప్రస్తుతం ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతూ ప్రీ–మెడికల్ టెస్ట్, నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ ( నీట్) కోసం శిక్షణ తీసుకొంటోంది. అయితే నీట్ ఎంట్రెన్స్ కోసం ప్రిపరేషన్‌లో భాగంగా సాధన భోంస్లే ఒ మాక్ టెస్ట్ లు రాస్తోంది. ఈ క్రమంలో ఒక మాక్ టెస్ట్‌లో సాధనకు తక్కువ మార్కులు రావడంతో ధోండిరామ్ భోంస్లే సాధన చదవు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోపంలో కర్ర తీసుకొని సాధనను ఇష్టం వచ్చినట్టు కొట్టాడు. తండ్రి దాడిలో సాధన తీవ్రంగా గాయపడింది. దీంతో వెంటనే ఆమెను తండ్రి హాస్పిటల్‌కు తరలించాడు. కాగా సాధన హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం మరణించింది. ఈ విషయం తెలుసుకున్న సాధన తల్లి జూన్ 22న భర్తపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. తన కూతురికి నీట్ మాక్ టెస్ట్‌లో తక్కువ మార్కులు వచ్చాయని తండ్రి తనను కొట్టాడని, తండ్రి కొట్టడంతో తీవ్రంగా గాయపడిన సాధన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయిందని సాధన తల్లి ఫిర్యాదులో పేర్కొంది. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సాధన తండ్రి బోంస్లేను అదుపులోకి తీసున్నారు. అతన్ని విచారించగా బోంస్లే నిజం ఒప్పుకోవడంతో అతన్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## బెయిల్ కోసం న్యాయస్థానాలకే బురిడీ కొడతారా?



న్యూఢిల్లీ: న్యాయస్థానాలకు చెల్లించాల్సిన మొత్తాలను చెల్లిస్తామని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బెయిల్ పొందిన తర్వాత నిందితులు ఆ మొత్తాలను చెల్లించకుండా నిరాకరిస్తున్న ధోరణిని సుప్రీంకోర్టు తీవ్రంగా వ్యతిరేకించింది. ముఖ్యంగా పన్ను ఎగవేత, ఆర్థిక అవకతవకల కేసుల్లోనే ఇలా ఎక్కువగా జరుగుతోందని పేర్కొంది.

ఈ వ్యక్తులే మళ్ళీ న్యాయస్థానాలను ఆశ్రయించి, బెయిల్ షరతులు కఠినంగా వున్నాయని లేదా తమకు తెలియకుండానే తమ న్యాయవాదులు చేశారని నిందించడం ద్వారా ఈ చెల్లింపులు జరపకుండా మినహాయింపులు కోరుతున్నారని జస్టిస్ కె.వి.విశ్వనాథన్, జస్టిస్ ఎన్.కోటీవ్వర్ సింగ్‌లతో కూడిన బెంచ్ పేర్కొంది. ఇటీవల కాలంలో ఈ తరహా కుట్రలు కోర్టుల్లో బాగా పెరిగాయని జస్టిస్ విశ్వనాథన్ వ్యాఖ్యానించారు. న్యాయస్థానాలతో ఇలాంటి ఆటలు ఆడేందుకు ఎంత మాత్రమూ అనుమతించేది లేదని బెంచ్ పేర్కొంది. రూ. 13కోట్ల మేరకు పన్ను ఎగవేసిన ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి పెట్టుకున్న బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా కోర్టు పై వ్యాఖ్యలు చేసింది. ఈ ఏడాది మార్చిలో ఆ వ్యక్తిని అరెస్టు చేశారు. వివాదాస్పద మొత్తంలో కొంత భాగాన్ని చెల్లించానని, బెయిల్ వచ్చినతర్వాత మరో రెండున్న కోట్లు చెల్లిస్తానని ఆ వ్యక్తి మద్రాసు హైకోర్టుకు హామీఇచ్చి బెయిల్ పొందాడు. అయితే ఆ మొత్తాన్ని ఆ వ్యక్తి తిరిగి చెల్లించలేదు. దాంతో హైకోర్టు బెయిల్‌ను రద్దుచేసింది. దీనిపై ఆ వ్యక్తి సుప్రీంను ఆశ్రయించాడు. దానిపై సుప్రీం పై వ్యాఖ్యలు చేసింది.

## కొనసాగుతున్న ఆపరేషన్ సింధు..

ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న సంఘర్షణ నేపథ్యంలో భారత ప్రభుత్వం 'ఆపరేషన్ సింధు' ద్వారా భారతీయ పౌరులను సురక్షితంగా స్వదేశానికి తరలిస్తోంది. గత ఆరు రోజుల్లో ఇరాన్ నుంచి 10 విమానాల్లో మొత్తం 2294 మంది భారతీయులు ఢిల్లీ చేరుకున్నారు. ఈరోజు తెల్లవారుజామున వచ్చిన విమానంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 16 మంది, వీరిలో తీర్థయాత్రలకు వెళ్లినవారు, కెర్మన్ మెడికల్ యూనివర్సిటీలో చదువుతున్న ఐదుగురు విద్యార్థులు ఉన్నారు. కెర్మన్ మెడికల్ యూనివర్సిటీలో రెండో సంవత్సరం మెడిసిన్ చదువుతున్న విద్యార్థులు, టెహ్రాన్‌కు 1000 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ యూనివర్సిటీ ప్రాంతంలో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. సంఘర్షణ తగ్గిన తర్వాత తిరిగి చదువు కొనసాగించేందుకు ఇరాన్‌కు వెళ్తామని వారు చెప్పారు. విద్యార్థులను మొదట కెర్మన్ నుంచి బస్సుల ద్వారా మషాద్‌కు తరలించి, అక్కడి నుంచి విమానాల్లో భారత్‌కు పంపించారు. ఈ ఉదయం రెండు భారత వాయుసేన విమానాలు ఇరాన్ నుంచి ఢిల్లీకి మరికొందరు భారతీయులను తీసుకొస్తున్నాయి. ఇజ్రాయెల్ నుంచి కూడా భారతీయులను జోర్డాన్, ఈజిప్ట్ వంటి సరిహద్దు మార్గాల ద్వారా తరలిస్తున్నారు. గత రోజు 160 మంది భారతీయులు జోర్డాన్ సరిహద్దు ద్వారా సురక్షితంగా బయటకు వచ్చారు. విదేశాంగ శాఖ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఒక పోస్ట్‌లో "ఆపరేషన్ సింధు కొనసాగుతోంది. 23 జూన్ 2025న మషాద్ నుంచి 290 మంది భారతీయులు, ఒక శ్రీలంక పౌరుడు ఢిల్లీకి చేరుకున్నారు. ఇప్పటివరకు 2003 మంది భారతీయులను సురక్షితంగా తిరిగి తీసుకొచ్చాం" అని తెలిపారు. నేపాల్, శ్రీలంక పౌరులను కూడా భారత్ తరలిస్తోంది. వారి ప్రభుత్వాల అభ్యర్థన మేరకు ఈ చర్యలు చేపట్టారు.

స్వదేశానికి చేరుకున్న భారతీయులు, ముఖ్యంగా విద్యార్థులు తమను సురక్షితంగా తరలించిన భారత ప్రభుత్వం, విదేశాంగ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.

## చెంగల్‌పట్టు ఎక్స్‌ప్రెస్‌లో భారీ దోపిడీ

ముంబై నుంచి చెన్నై వెళ్తున్న చెంగల్‌పట్టు ఎక్స్‌ప్రెస్ రైలులో దుండగులు సాహసోపేతంగా దోపిడీకి పాల్పడి ప్రయాణికులలో భయాందోళన కలిగించారు. ఈ ఉదంతం మంగళవారం తెల్లవారుజామున ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా తాడిపత్రి సమీపంలోని కోమలి రైల్వే స్టేషన్ దగ్గర జరిగింది. ప్రణాళికాబద్ధంగా రైల్వే సిగ్నల్ వ్యవస్థను ధ్వంసం చేసిన దుండగులు, ట్రాక్ పక్కనున్న కేబుల్‌ను కత్తిరించారు. దీంతో సిగ్నలింగ్ రద్దవడంతో చెంగల్‌పట్టు ఎక్స్‌ప్రెస్ నిలిచిపోయింది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని దుండగులు రైలులోకి ప్రవేశించి, కత్తులతో ప్రయాణికులను బెదిరించి నగదు, బంగారు ఆభరణాలు లూటీ చేశారు. అనంతరం వారు అక్కడినుంచి పరారయ్యారు. ఈ ఘటనలో విశాలాక్షి అనే మహిళ మెడలో ఉన్న 27 గ్రాముల బంగారు చైన్‌ను దుండగులు లాక్కెళ్లినట్లు సమాచారం. బాధితులు రేణిగుంట రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇదే సమయంలో, మరో రైలు ు చెన్నై ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్ (17654)లోనూ దోపిడీ జరిగింది. రామలింగయ్యపల్లి రైల్వే స్టేషన్‌లో రైలు ఆగిన సమయంలో, దొంగలు ఒకదానిపై ఒకరు పడి ప్రయాణికుల మెడలలో ఉన్న బంగారు ఆభరణాలను లాక్కెళ్లారు. దివ్యభారతి అనే మహిళ నుంచి 30 గ్రాముల గోలుసు మాయం కాగా, మరికొందరు ప్రయాణికులూ తమ ఆభరణాలు పోయినట్లు తెలిపారు.

# చక్కని ఆరోగ్యం

## పెరుగులో ఉప్పు లేదా చక్కెర..

ఏది కలిపి తింటే మంచిది..

చాలా మంది పెరుగు లేకుండా తినడానికి ఇష్టపడరు. ఇది అనేక వంటకాలను తయారు చేయడానికి ప్రధాన పదార్థంగా మారింది. దాని వినియోగం గురించి ప్రజల మనస్సులలో ఎల్లప్పుడూ గందరగోళం ఉంటుంది. పెరుగును చక్కెర లేదా ఉప్పు వేసి తినాలా ? పెరుగు పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. చాలా మంది భోజన సమయంలో పెరుగును తప్పకుండా తీసుకుంటారు. చాలా మంది పెరుగు లేకుండా తినడానికి ఇష్టపడరు. ఇది అనేక వంటకాలను తయారు చేయడానికి ప్రధాన పదార్థంగా మారింది. దాని వినియోగం గురించి ప్రజల మనస్సులలో ఎల్లప్పుడూ గందరగోళం ఉంటుంది. పెరుగును చక్కెర లేదా ఉప్పు వేసి తినాలా ? అని. పెరుగు మంచిదా ? లేదా ఉప్పుతో మంచిదా? ఉప్పు కలపడం వల్ల పెరుగులోని మంచి బ్యాక్టీరియా చాలా వరకు నశిస్తుంది.

దీని కారణంగా, పెరుగు తీసుకోవడం శరీరానికి అంత ప్రయోజనకరం కాదు. మీరు అధిక రక్తపోటుతో బాధపడుతుంటే పెరుగులో ఉప్పు వేయకూడదు. అది శరీరానికి హాని కలిగిస్తుంది. ఆయుర్వేద నిపుణుల అభిప్రాయం ప్రకారం, పెరుగులో ఉప్పు కలిపి తీసుకోవడం వల్ల శరీరంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. పిత్త సమస్యలు పెరుగుతాయి. అటువంటి పరిస్థితిలో పిత్త సంబంధిత సమస్యలకు దీనిని తీసుకోవడం విషం తాగినట్లే. పెరుగులో ఉప్పు కలిపి తినడం వల్ల జీర్ణ సమస్యలు తొలగిపోతాయి. మీరు ఇప్పటికే కడుపు సమస్యలతో బాధపడుతుంటే ఇలా పెరుగు తినకుండా ఉండాలి. దగ్గుతో బాధపడుతుంటే పెరుగులో ఉప్పు కలిపి తినకండి. దీనివల్ల దగ్గు సమస్య పెరుగుతుంది. చక్కెరతో తీసుకుంటే ప్రయోజనం ఏంటి? ప్రజలు పెరుగులో చక్కెర కలిపి తినడానికి కూడా ఇష్టపడతారు. దీని ప్రభావం శరీరంపై కూడా కనిపిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థకు మద్దతు ఇస్తుంది. పెరుగులో ఉండే మంచి బ్యాక్టీరియాను చక్కెర చంపదు. తీపి పెరుగులో చక్కెర కలిపి తినడం వల్ల కడుపు చికాకు నుండి ఉపశమనం లభిస్తుంది. పెరుగులో చక్కెర కలిపి తినడం వల్ల శరీరానికి అధిక కేలరీలు లభిస్తాయి. దీనివల్ల బరువు పెరుగుతారు. మధుమేహ వ్యాధిగ్రస్తులు తీపి పెరుగు తినకూడదు. ఇవి శరీరంలోని రక్తంలో చక్కెర స్థాయిని ప్రభావితం చేస్తుంది. పెరుగు తీసుకోవడం శరీరానికి ప్రయోజనకరమైన లక్షణాలతో నిండి ఉంటుంది.

దీనిలో కొద్ది మొత్తంలో ఉప్పు లేదా చక్కెర కలపవచ్చు. కానీ ఈ సమయంలో శరీర వైద్య పరిస్థితిని జాగ్రత్తగా చూసుకోవడం కూడా ముఖ్యం.

## కార్బైడ్ తో పండించిన మామిడి పండ్లను ఇలా గుర్తించండి..!



వేసవి కాలంలో సహజంగానే మామిడి పండ్లకు డిమాండ్ ఎక్కువగానే ఉంటుంది. అనేక రకాల జాతులకు చెందిన మామిడి పండ్లు మనకు ఈ సీజన్‌లో కనిపిస్తూ నోరూరించేలా చేస్తుంటాయి. అయితే ఇంత వరకు బాగానే ఉన్నా.. ప్రస్తుతం అనేక మంది వ్యాపారులు కార్బైడ్ ఉపయోగించి పండించిన మామిడి పండ్లనే విక్రయిస్తున్నారు. దీంతో అలాంటి పండ్లను మనం కొని తింటున్నాం.. అనారోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటున్నాం.. అయితే కార్బైడ్ ఉపయోగించి పండించిన మామిడి పండ్లను మనం సులభంగానే గుర్తించవచ్చు. అదెలాగంటే.కార్బైడ్ ఉపయోగించి పండించిన మామిడి పండ్లపై అక్కడక్కడా ఆకుపచ్చదనం ఉంటుంది. అదే సహజంగా పండిన పండ్లయితే కాయ మొత్తం ఒకే రంగులో ఉంటుంది. ముదురు ఎరుపు, పసుపు రంగులో ఈ పండ్లు ఉంటాయి. సహజంగా పండిన మామిడి పండ్లపై నొక్కితే మెత్తగా అనిపిస్తుంది. అలాగే ఆ పండ్ల తొడిమల దగ్గర మంచి వాసన వస్తుంది. కార్బైడ్ ఉపయోగించి పండించిన మామిడి పండ్లు లోపల అక్కడక్కడా పచ్చిగానే ఉంటాయి. దీంతో పులుపు తగులుతుంది. అదే సహజంగా పండిన పండ్లయితే రసం ఎక్కువగా వస్తుంది. అలాగే రుచి కూడా తియ్యగా ఉంటుంది. కార్బైడ్ ఉపయోగించి పండించిన పండ్లను నీటిలో వేస్తే పైకి తేలుతాయి. అదే సహజంగా పండించిన పండ్లయితే నీటిలో మునుగుతాయి.

## పొడి దగ్గును తగ్గించే అద్భుతమైన చిట్కాలు..!



సాధారణంగా మనలో కొందరికి ఏ కాలంలో అయినా సరే పొడి దగ్గు వస్తుంటుంది. పిల్లల దగ్గర నుండి పెద్దల వరకు చాలా మంది పొడిదగ్గుతో సతమతం అవుతూ ఉంటారు. మనం తీసుకునే శ్వాస క్రియలకు ఆటంకం ఏర్పడినప్పుడు దగ్గు వస్తుంది. ఇది ఎక్కువగా వాతావరణ మార్పుల వలన , శీతలపానీయాలను ఎక్కువగా తాగడం వలన వస్తుంది. అయితే ఇలాంటి పొడి దగ్గు తగ్గాలంటే.. అందుకు కింద తెలిపిన చిట్కాలను పాటించాలి. దీంతో దగ్గు సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. మరి ఆ చిట్కాలు ఏమిటంటే... పొడి దగ్గు బాధిస్తున్నపుడు అల్లం టీని తీసుకోవడం వల్ల దగ్గు నుండి ఉపశమనం పొందవచ్చు. చిటికెడు పసుపు, నిమ్మరసం, తేనె కలిపిన మిశ్రమాన్ని మూడు పూటలా తీసుకోవాలి. అర టీ స్పూన్ శొంఠి పొడిని ఒక టీ స్పూన్ తేనెలో కలిపి తీసుకుంటే దగ్గు నుండి ఉపశమనం లభిస్తుంది.పొడి దగ్గుతో బాధపడుతూ ఉంటే అర టీ స్పూన్ ఇంగువపొడి , ఒక టీ స్పూన్ తాజా అల్లం రసం , ఒక టేబుల్ టీ స్పూన్ తేనె లను బాగా కలిపి ఆ మిశ్రమాన్ని రోజుకు రెండు పూటలా తీసుకోవడం వల్ల దగ్గును తగ్గించుకోవచ్చు. కరక్కాయ కూడా పొడి దగ్గును తగ్గించడంలో దోహద పడుతుంది. కరక్కాయ ముక్కను బుగ్గన పెట్టుకొని ఆ రసాన్ని మింగుతుంటే పొడి దగ్గు వెంటనే తగ్గిపోతుంది.పాలలో మిరియాల పొడి వేసుకొని తాగితే దగ్గు నుండి ఉపశమనం పొందవచ్చు. తులసి ఆకులను వేడి నీటిలో వేసి బాగా మరిగించి ఆ కషాయాన్ని తాగడం ద్వారా దగ్గును తగ్గించుకోవచ్చు. తమలపాకులను నమలడం వల్ల కూడా పొడి దగ్గు నుంచి విముక్తి పొందవచ్చు.

## ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే..



నేటి ఉరుకుల పరుగుల బిజీ జీవితంలో చాలా మంది నిత్యం ఏమేం ఆహారాలను తింటున్నారో కూడా సరిగ్గా గమనించడం లేదు. కంటికి కనపడే జంక్ ఫుడ్‌ను ఎక్కువగా లాగించేస్తున్నారు. దీంతో దీర్ఘకాలంలో అనారోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు. అయితే ఎలాంటి అనారోగ్యాలు రాకుండా ఉండాలంటే.. కింద తెలిపిన ఆహారాలను నిత్యం తీసుకోవాలి. దీంతో ఆరోగ్యంగా ఉంటారు. అనారోగ్య సమస్యలు వచ్చేందుకు అవకాశం తక్కువగా ఉంటుంది. మరి ఆరోగ్యం కోసం నిత్యం తినాల్సిన ఆ ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందామా..!గ్రీన్ టీని నిత్యం తాగడం వల్ల అధిక బరువు తగ్గుతారు. శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీన్ని నిత్యం తీసుకుంటే చాలా వరకు అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. బాదంపప్పులను కూడా నిత్యం తినాలి. వీటి వల్ల మెదడు చురుగ్గా పనిచేస్తుంది. డిప్రెషన్, ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. బ్లూబెర్రీలను కూడా నిత్యం ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిని తినడం వల్ల మన శరీరానికి విటమిన్ సి, ఫైబర్‌లు సరిగ్గా అందుతాయి. డయాబెటిస్, గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. క్యాప్సికంను రోజూ ఆహారంలో భాగం చేసుకుంటే.. క్యాన్సర్, డయాబెటిస్ రాకుండా చూసుకోవచ్చు. శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. నిత్యం పెరుగు, యాపిల్స్, పాలకూర, కోడిగుడ్లను కూడా తినాలి. దీంతో శరీరానికి కావల్సిన దాదాపు అన్ని విటమిన్లు, మినరల్స్ లభిస్తాయి. ఆరోగ్యంగా ఉండవచ్చు.

## జీడిపప్పుతో ఆరోగ్య ప్రయోజనాలు



జీడిపప్పు, వెన్న లాంటి రుచిని కలిగి ఉండే గింజల రకానికి చెందినదిగా ఉంటుంది. భారతదేశంలో జీడిపప్పును, నల్ల ఉప్పుతో కలిపి స్నాక్స్ వలె తీసుకునే అలవాటు ఉంటుంది. జీడిపప్పు దట్టమైన పోషకాలతో కూడుకుని, అనేక ఆరోగ్య ప్రయోజనాలు గనిగా ఉంటుంది. జీడిపప్పు స్వీట్ ఫ్లేవర్లు కూడుకుని, స్థిరమైన సున్నితత్వాన్ని కలిగి ఉంటుంది. ఇవి వైవిధ్యమైన గింజలుగా చెప్పబడుతాయి. ఎందుకంటే వీటిని పచ్చిగా లేదా కాల్చి, ఉప్పును జోడించి, లేదా ఉప్పు జోడించకుండా, ఏరూపంలోనైనా తీసుకోవచ్చు. అంతేకాకుండా, జీడిపప్పుతో పాలు, సోర్ క్రీమ్, జీడిపప్పు వెన్న, మరియు క్రీమ్ సాస్ వంటి ఇతర డైరీ ప్రత్యామ్నాయాలను తయారుచేయడానికి కూడా ఈ గింజలను వినియోగించడం జరుగుతుంది. ఔషధ మరియు పారిశ్రామిక ఉపయోగాలకు వినియోగించే జీడిపప్పు మొక్కల భాగాలు, ఈ క్రింది విధంగా ఉన్నాయి : జీడిపప్పు చెట్టు (ముంతమామిడి చెట్టుగా వ్యవహరించడం జరుగుతుంది) బెరడు మరియు ఆకు – వీటిని డయేరియా మరియు వంటి నొప్పుల చికిత్సలో ఉపయోగించడం జరుగుతుంది. అదేవిధంగా ప్రత్యేకించి, ముంతమామిడి ఆకుసారాన్ని రక్తంలోని చక్కెరలను తగ్గించడానికి, మరియు బెరడును నోటి పూతల చికిత్సలో ఉపయోగించడం జరుగుతుంది. జీడిపప్పు పెంకులోని ద్రవం – దీనిలో ఔషధ మరియు యాంటీ బయాటిక్ గుణాలు అధికంగా ఉంటాయి. మరియు కుష్టు(లెప్రసీ), మొటిమలు, స్కర్వీ, గొంతు అల్సర్లు, మరియు తామర వంటి చికిత్సల్లో ఉపయోగించడం జరుగుతుంది. జీడిపప్పు విత్తనాలు మరియు కాండం – పగిలిన మడమలను నయం చేయడానికి జీడిపప్పు విత్తనాల నూనెను వినియోగం వాడడం జరుగుతుంది. జీడిమామిడి కాండం నుంచి సేకరించిన గమ్ ను పుస్తకాలకు, చెక్కకు వార్నిష్ గా వినియోగిస్తారు. ముంత మామిడి పండు – ఇది యాంటీ బ్యాక్టీరియల్ గుణాలను అత్యధికంగా కలిగి ఉండే పండ్లుగా ఉంటాయి. మరియు కడుపులో అల్సర్ల చికిత్సలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. ముంత మామిడి పండు నుండి సేకరించిన రసాన్ని స్కర్వీ చికిత్సలో వాడడం జరుగుతుంది.

జీడిపప్పులోని పోషక విలువలు : 100 గ్రాముల పచ్చి జీడిపప్పులో 5.20 గ్రాముల నీరు, 553 కిలో కాలరీల శక్తి ఉంటాయి. అంతేకాకుండా... ,18.22 గ్రాముల ప్రోటీన్ , 43.85 గ్రాముల కొవ్వు , 30.19 గ్రాముల కార్బోహైడ్రేట్, 3.3 గ్రాముల పీచు , 5.91 గ్రాముల పంచదార , 37 మిల్లీగ్రాముల కాల్షియం, 6.68 మిల్లీగ్రాముల ఇనుము, 292 మిల్లీగ్రాముల మెగ్నీషియం, 593 మిల్లీగ్రాముల భాస్వరం, 660 మిల్లీగ్రాముల పొటాషియం , 12 మిల్లీగ్రాముల సోడియం, 5.78 మిల్లీగ్రాముల జింక్ , 0.5 మిల్లీగ్రాముల విటమిన్ సి, 0.423 మిల్లీగ్రాముల థయామిన్ , 0.058 మిల్లీగ్రాముల రైబోఫ్లేవిన్ , 1.062 మిల్లీగ్రాముల నియాసిన్, 0.417 మిల్లీగ్రాముల విటమిన్ బి6 , 25 మైక్రోగ్రాముల ఫోలేట్, 0.90 మిల్లీగ్రాముల విటమిన్ ఇ , 34.1 మైక్రో గ్రాముల విటమిన్ ని జీడిపప్పులో ఉండే ఆరోగ్య ప్రయోజనాలు:

1. బరువు నిర్వహణలో సహాయం : ఒక అధ్యయనం ప్రకారం, అరుదుగా గింజలను తీసుకునే మహిళలు, వారానికి రెండు లేదా అంతకంటే ఎక్కువ సార్లు గింజలను తీసుకునే మహిళల కంటే ఎక్కువ బరువును కలిగి ఉన్నట్లుగా తేలింది. మీరు ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడానికి ఒక క్రమప్రాతిపదికన గింజలను తీసుకోవడం ఉత్తమంగా సహాయపడగలదని మరొక అధ్యయనంలో కూడా తేలింది. ఎందుకంటే అవి మీ పొట్టను నిండుగా ఉంచి, శరీరంలో వేడి ఉత్పత్తికి దోహదం చేయగలవని చెప్పబడుతుంది. క్రమంగా జీవక్రియల వేగం పెరుగుతుంది. 2. గుండె ఆరోగ్యాన్ని పెంపొందించడంలో : జీడిపప్పులో మోనోశాచ్యురేటెడ్ కొవ్వులు మరియు పాలీశాచ్యురేటెడ్ కొవ్వులు రెండూ ఎక్కువగానే ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ మరియు ట్రైగ్లిజరైడ్ల స్థాయిలను తగ్గించడానికి మరియు మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచడానికి సహాయపడతాయి. ఇది గుండె జబ్బులు, స్ట్రోక్, గుండెపోటు, కరోనరీ హార్ట్ డిసీజ్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఈ గింజలు కూడా మెగ్నీషియం యొక్క ఘనమైన వనరుగా చెప్పబడుతుంది. ఇది గుండె కండరాలను రిలాక్స్ చేస్తుంది మరియు అధిక రక్తపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది. 3. ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో : ఎముకలు మరియు దంతాల ఆరోగ్యవంతమైన అభివృద్ధి కొరకు జీడిపప్పులోని మెగ్నీషియం, ఫాస్పరస్, కాల్షియం మరియు విటమిన్ కె లు అత్యావశ్యకంగా ఉంటాయి. ఎముకల నిర్మాణంలో మెగ్నీషియం కూడా ప్రధానపాత్రను పోషిస్తుంది, ఎందుకంటే ఇది ఎముకలలోని కాల్షియం శోషణలో సహకరిస్తాయి. క్రమంగా ఆస్టియోపోరోసిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. 4. మధుమేహం ప్రమాదాన్ని తగ్గిస్తాయి : జీడిపప్పు మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచిదిగా సూచించడం జరుగుతుంది. జీడిపప్పు మొక్క భాగాలలో యాంటీ డయాబెటిక్ లక్షణాలు ఉన్నాయని, జీడిపప్పు విత్తనాల సారం ఇన్సులిన్ రెసిస్టెన్స్, మరియు గ్లూకోజ్ క్రమబద్దీకరణతో ముడిపడివుందని ఒక అధ్యయనంలో కూడా తేలింది. లోన్ కావాలా? ముందుగా మీ క్రెడిట్ స్కోర్ తెలుసుకోండి. వేగంగా పెరిగిన జుట్టును చూసి హెయిర్ లాస్ డాక్టర్ విస్తు.. మరింత చదవండి 100% రిజల్ట్ కేవలం రెండు వారాల్లో 90నిజ బినీ 70బిజ బరువు తగ్గండి 5. క్యాన్సర్ ను నివారిస్తుంది : జీడిపప్పుతో సహా ఇతర చెట్టు కాయలను తరచూ తీసుకోవడం మూలంగా క్యాన్సర్ వచ్చే ప్రమాదాలు తగ్గుతాయని చెప్పబడుతుంది. ఎందుకంటే, ఇవి టోకోఫెరాల్స్, అనాసార్డిక్ ఆమ్లాలు, కార్డానోల్స్, కార్డోల్స్ వంటి ఫినోలిక్ సమ్మేళనాల వంటి అనామ్లజనకాలకు మంచి వనరుగా ఉంటాయి, ఇవి జీడిపప్పు యొక్క కంకులలో నిల్వ చేయబడతాయి. ఈ అనామ్లజనకాలు ఆక్సిడేటివ్ ఒత్తిడికి కారణమయ్యే ఫ్రీ రాడికల్ నష్టం నుండి శరీర కణాలను రక్షిస్తాయి. ఈ ఆక్సిడేటివ్ స్ట్రెస్ అనునది, కణ ఉత్పరివర్తనం, ఆపైన నష్టం మరియు క్యాన్సర్ కణితి ఏర్పడటానికి దారితీస్తుంది.

## నుదిటిపై మొటిమలను నివారించే



### -హోం రెమెడీస్ మరియు చిట్కాలు

మొటిమలు లేదా ఆక్నే సమస్య అనునది మనం ఒక వయసు నుండి తరచుగా ఎదుర్కోవాల్సిన అత్యంత సాధారణ చర్మ సంబంధ పరిస్థితులుగా ఉంటాయి. కానీ వయసుతో సంబంధం లేకుండా, వారి వారి ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా కూడా ఈ సమస్య తలెత్తవచ్చు. అంతేకాకుండా, కొంతమంది ఈ పరిస్థితులను అత్యంత తరచుగా ఎదుర్కొంటూ ఉంటారు కూడా. ఒక చిన్న మొటిమ కనిపిస్తేనే ఆందోళన చెందే వారు, అవి పెరుగుతున్న కొలదీ వాటిని తగ్గించుకునే ప్రయత్నంలో అనేక మార్గాలను అనుసరించడానికి సిద్దపడుతూ ఉంటారు. కొందరిలో ఈ సమస్య, వారి మానసిక స్థాయిలను సైతం ప్రభావితం చేసేలా నుదురు, భుజం వంటి భాగాలలో తీవ్రంగా విస్తరిస్తూ ఉంటాయి. ఏదిఏమైనా, ఇలా నుదురు వంటి భాగాలలో విస్తరిస్తున్న మొటిమలు లేదా, ఆక్నే సమస్యను ఎదుర్కోడానికి సహాయపడే సహజసిద్దమైన నివారణా మార్గాలు ఎల్లప్పుడూ అందుబాటులోనే ఉంటాయని మరువకండి. మరిన్ని వివరాలకోసం వ్యాసంలో ముందుకు సాగండి. మీ నుదుటి మీద మొటిమలు మరియు ఆక్నే సమస్యలకు గృహ చిట్కాలు అనువైన ఖచ్చితమైన పరిష్కారంగా ఉంటాయి. ఇవి అత్యంత తక్కువ ఖర్చుతో కూడుకుని, చర్మంపై వినియోగించడానికి సురక్షితమైనవిగా ఉంటాయి.

ఇవి మీ చర్మంపై ఎటువంటి దుష్ప్రభావాలను కలిగించవు కూడా. 1. నిమ్మ రసం : నిమ్మరసంలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. అంతేకాకుండా నిమ్మరసంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు యాంటీ బ్యాక్టీరియల్ గుణాలను కూడా ఉత్తమంగా ఉంటాయి. ఇది సమయోచితంగా చర్మంపై వర్తించినప్పుడు నుదుటిమీద మొటిమలను తొలగించగలుగుతుంది.కావలసిన పదార్దాలు :1 టేబుల్ స్పూన్ నిమ్మరసం2 టేబుల్ స్పూన్ నీళ్ళుఅనుసరించు విధానం : ఒక గిన్నెలో నిమ్మరసం మరియు నీళ్లను రెండింటిని తీసుకుని, బాగా కలపండి. ఒక కాటన్ బాల్ ను ఈ మిశ్రమంలో డిప్ చేసి, ప్రభావిత ప్రాంతంలో అప్లై చేయండి. 15 నిముషాలపాటు అలాగే వదిలేసిన తర్వాత ముఖాన్ని చల్లని నీటితో శుభ్రపరచండి. ఆశించిన ఫలితాలకోసం రెండు రోజులకు ఒకసారి దీనిని పునరావృతం చేయండి. 2. ఆపిల్ సైడర్ వెనిగర్ :ఆపిల్ సైడర్ వెనిగర్, యాంటీ బ్యాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలతో కూడుకుని, నుదుటిమీద మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియాను చంపడంలో ఉత్తమంగా సహాయపడుతుంది.కావలసిన పదార్దాలు :1 టేబుల్ స్పూన్ ఆపిల్ సైడర్ వెనిగర్3 టేబుల్ స్పూన్ల నీళ్ళుఅనుసరించు విధానం : ఆపిల్ సైడర్ వెనిగర్ను కొన్ని నీళ్లలో వేసి కలపండి. ఒక కాటన్ బాల్ ను ఈ మిశ్రమంలో డిప్ చేసి, ప్రభావిత ప్రాంతంలో అప్లై చేయండి. రాత్రంతా అలాగే వదిలేసి, ఉదయాన్నే శుభ్రంగా కడిగేసుకోవాలి. ఆశించిన ఫలితాలకోసం ప్రతి రెండు రోజులకు ఒకసారి ఈ పద్దతిని పునరావృతం చేయండి. 3. టొమాటో : టొమాటోలలో విటమిన్ సి సమృద్ధిగా ఉన్న కారణంగా, శోథనిరోధక లక్షణాలలో ఉత్తమంగా ఉంటుంది. ఇవి నుదుటి మీద మొటిమలను తొలగించి, మీకు సున్నితమైన చర్మాన్ని అందివ్వడానికి సహాయపడుతాయి. కావలసిన పదార్దాలు :1 టొమాటోఅనుసరించు విధానం : టొమాటోను సగానికి కట్ చేసి. ఒక ముక్కను తీసుకుని ప్రభావిత ప్రాంతంలో రుద్దాలి. దీనిని 15 నుండి 20 నిమిషాలపాటు విడిచిపెట్టండి. కోరుకున్న ఫలితాల కోసం రోజులో కనీసం ఒకసారి ఇలా పునరావృతం చేయండి. 4. ఎగ్ వైట్ :గుడ్డులోని తెల్లసొన, మొటిమలను కలిగించే బ్యాక్టీరియాను చంపడంలో సహాయపడే లైసోసైమ్ అనే ఎంజైమ్ ను కలిగి ఉంటుంది. క్రమంగా మీకు స్పష్టమైన మరియు మృదువైన చర్మాన్ని అందివ్వడంలో సహాయం చేస్తుంది.

.కావలసిన పదార్థం :1 గుడ్డుఅనుసరించు విధానం : ఒక గుడ్డును పగులగొట్టి ఒక గిన్నెలోనికి తీసుకోండి. దీనిలో తెల్లసొనను వేరు చేయండి. బ్రష్ ఉపయోగించి మీ నుదురు మీద ప్రభావిత ప్రాంతాలలో ఎగ్ వైట్ అప్లై చేయండి. మరియు 30 నిమిషాలపాటు అలాగే ఉంచెయ్యండి. ఆ తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. ఆశించిన ఫలితాలకోసం రోజుకొకసారి అనుసరించండి.5. తేనె : తేనెలో యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉండటం వలన ఇది నుదుటి మీద ఏర్పడే మొటిమలతో పోరాడటానికి సహాయపడుతుంది. అంతేకాకుండా, విసుగు చర్మం ఉపశమనానికి మరియు వాపును తగ్గించడానికి కూడా సహాయపడుతుంది.కావలసిన పదార్దం :2 టేబుల్ స్పూన్స్ తేనెఅనుసరించు విధానం :తేనెను మీ నుదిటి మీద ప్రభావిత ప్రాంతంలో అప్లై చేయండి. 30 నిముషాలపాటు అలానే వదిలేసి, ఆ తర్వాత నీటితో కడిగేసుకోవాలి. ఆశించిన ఫలితాలకోసం రోజులో ఒకసారి పునరావృతం చేయండి.

# సినిమా



## మహేశ్‌బాబుతో కలిసి పనిచేసినప్పుడు గిల్టీగా ఫీలయ్యా..

అతడు, సైనికుడు సినిమాల్లో సూపర్‌స్టార్ మహేశ్‌బాబు తో జోడీ కట్టింది హీరోయిన్ త్రిష నిజానికి ఈ బ్యూటీకి మహేశ్ సినీ ఇండస్ట్రీలోకి రాకముందే తెలుసు. వీరిద్దరూ చెన్నైలోనే కాలేజీ విద్య పూర్తి చేశారు. మ్యూచువల్ ఫ్రెండ్స్ ద్వారా మహేశ్, త్రిష మధ్య పరిచయం ఏర్పడింది. కానీ యాక్టర్స్ అవుతామని అస్సలు అనుకోలేదని గతంలో ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది. అదే ఇంటర్వ్యూలో మహేశ్ గురించి మరిన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.

షూటింగ్ అయిపోగానే..

త్రిష మాట్లాడుతూ.. మహేశ్ అద్భుతమైన నటుడు. నాకు ఇష్టమైన నటుల్లో ఆయన ఒకరు. పెద్ద స్టార్ అయినప్పటికీ తోటి నటులను ఎంతో గౌరవిస్తారు. చాలామందికి అది చేతకాదు. తను చాలా ప్రొఫెషనల్. చాలా హార్డ్‌వర్క్ చేస్తారు. నాకేమో.. షూటింగ్ అయిపోగానే అలసటతో త్వరగా ఇంటికి వెళ్లిపోదామనిపిస్తుంది. కానీ వేకువజామునే సెట్‌కు వచ్చిన మహేశ్ మాత్రం రాత్రి 10.30 గంటలవరకు అక్కడే ఉంటాడు. అలా ఆయనతో కలిసి పనిచేసేటప్పుడు గిల్టీగా ఫీలయ్యాను.

ఎప్పుడూ మానిటర్ దగ్గరే..

తను వానిటీ వ్యాన్‌కు వెళ్లగా నేనెప్పుడూ చూడలే దు. తన సీన్ షూట్ లేనప్పుడు కూడా.. మానిటర్ దగ్గరే కూర్చునేవారు అని చెప్పుకొచ్చిం ది. త్రిష చివరగా గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలో నటించింది. మహేశ్‌బాబు సినిమా చేస్తున్నాడు. రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా చేస్తోంది. పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది.



## ముగ్గురు స్టార్స్ రిజెక్ట్ చేసిన కథతో హిట్టుకొట్టిన యంగ్ హీరో..

2013లో విడుదలై బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది ఓ సినిమా. చిన్న చిత్రంగా ఆడియన్స్ ముందుకు వచ్చి సంచలనం సృష్టించింది. అంతేకాదు.. తక్కువ సమయంలోనే ఆ మూవీ ప్రేక్షకుల హృదయాలను దోచుకుంది. అయితే ఆ చిత్రాన్ని ముగ్గురు స్టార్స్ రిజెక్ట్ చేశారు. చివరకు ఓ యంగ్ హీరో ఆ సినిమా చేసేందుకు ముందుకు వచ్చారు. కట్ చేస్తే ఆ మూవీ ఏకంగా 55 అవార్డులు గెలుచుకుంది. అందులో అతడి అద్భుతమైన నటనకు విమర్శకుల ప్రశంసలు వచ్చాయి. ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలుసా.. ? అదే భాగ్ మిల్కా భాగ్.. బాలీవుడ్ ఇండస్ట్రీలో సెన్సేషన్ అయిన మూవీ. రాకేష్ ఓం ప్రకాష్ మెహ్రా దర్శకత్వం వహించిన ఈ సినిమాను ప్రముఖ రన్నర్ మిల్కా సింగ్ జీవితం ఆధారంగా రూపొందించారు. ఇందులో ఫర్హాన్ అక్తర్ ప్రధాన పాత్ర పోషించారు. అయితే ఈ సినిమాను ఫర్హాన్ అక్తర్ కంటే ముందు బీటౌన్ ఇండస్ట్రీలో పాపులర్ అయిన అమిర్ ఖాన్, హృతిక్ రోషన్, రణవీర్ సింగ్ లకు వినిపించారు. కానీ ఈ ముగ్గురు బయోపిక్ సినిమాను చేసేందుకు ముందుకు రాలేదట. ఈ విషయాన్ని రాకేష్ ఓంప్రకాష్ మెహ్రా తన ఆత్మకథ 'ది స్ట్రేంజర్ ఇన్ ది మిర్రర్'లో రాసుకొచ్చారు. 'నేను ఈ కథను హృతిక్ రోషన్‌కి చెప్పాను. కానీ అప్పటికే అతడి చేతిలో క్రిష్ సినిమాలు ఒప్పుకోవడం వల్ల ఈ సినిమాకు నో చెప్పారు. ఆ తర్వాత నాతో కలిసి రంగ్ దే బసంతి సినిమా చేసిన అమిర్ ఖాన్ సైతం ఈ మూవీని రిజెక్ట్ చేశారు. అప్పుడు ఈ సినిమాకు రణవీర్ సింగ్ సరిపోతాడని అనుకున్నాను. కానీ అతడు కూడా ఈ సినిమాను వదిలేశాడు. కేవలం 15 నిమిషాలు కథ విన్న ఫర్హాన్ అక్తర్ మాత్రం వెంటనే ఒప్పుకున్నాడు" అంటూ రాసుకొచ్చారు. ఈ సినిమాను రూ. 30 కోట్ల బడ్జెట్‌తో నిర్మించగా బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించింది. ప్రపంచవ్యాప్తంగా రూ.168 కోట్లు రాబట్టింది. అంతేకాకుండా ఈ సినిమాకు ఉత్తమ కొరియోగ్రఫీకి రెండు జాతీయ అవార్డులను గెలుచుకుంది. అలాగే . ఫర్హాన్ అక్తర్ ఉత్తమ నటుడిగా ఫిలింఫేర్ అవార్డును గెలుచుకున్నారు. నివేదికల ప్రకారం ఈ సినిమా మొత్తం 55 అవార్డులు గెలుచుకుందట. ప్రస్తుతం హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ అవుతుంది.

## బాక్సాఫీస్ వద్ద కుబేర.. వీకెండ్‌లో ఎన్ని కోట్లు వచ్చాయంటే?

ధనుశ్, నాగార్జున కీలక పాత్రల్లో వచ్చిన తాజా చిత్రం కుబేర. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన ఈ సినిమా.. బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. తొలిరోజే పాజిటివ్ టాక్ రావడంతో వసూళ్లపరంగా రాణిస్తోంది. ఈ మూవీకి ప్రపంచవ్యాప్తందా మూడు రోజుల్లోనే రూ.87 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించింది. ఈ వసూళ్లతో ఈ వీకెండ్‌లో ప్రపంచవ్యాప్తంగా ఏకంగా తొమ్మిదో స్థానంలో నిలిచింది. హాలీవుడ్ హీరో డకోటా జాన్సన్ నటించిన మెటీరియలిస్ట్స్ మూవీని అధిగమించింది. ఇండియా వ్యాప్తంగా చూస్తే మూడు రోజుల్లో కుబేర మూవీ రూ.48.60 కోట్ల నికర వసూళ్లను సాధించింది. దేశవ్యాప్తంగా రూ. 57 గ్రాస్ కోట్ల వసూళ్లు రాబట్టింది. ఓవర్‌సీస్‌లో రూ.23 కోట్లకు పైగా వసూళ్లు రాగా.. ఓవరాల్‌గా రూ.80 కోట్లకు పైగా కలెక్షన్స్‌తో దూసుకెళ్తోంది. ఇదే జోరు కొనసాగితే త్వరలోనే నాగ చైతన్య చిత్రం తండేల్ రూ.88.25 కోట్ల వసూళ్లను అధిగమించడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ చిత్రంలో రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించింది. బాలీవుడ్ నటుడు జిమ్ సర్భ్ ప్రధాన పాత్ర పోషించారు. మరోవైపు అదే రోజు విడుదలైన ఆమిర్ ఖాన్ నటించిన సితారే జమీన్ పర్ సినిమా రూ.88 కోట్ల కలెక్షన్స్ సాధించింది. ప్రపంచవ్యాప్తంగా విడుదలైన సినిమాలపరంగా చూస్తే హౌ టు ట్రైన్ యువర్ డ్రాగన్, 28 ఇయర్స్ లేటర్, ఎలియో వంటి చిత్రాలు ఈ జాబితాలో ముందంజలో ఉన్నాయి. బాలేరినా మూవీ సితారే జమీన్ పర్‌కు కాస్తా దగ్గరగా ఉంది.



## కాజల్ ఫ్యామిలీ వెకేషన్.. ఏకంగా బికినీలో దర్శనమిచ్చిందిగా..!



కలువ కళ్ల సుందరి కాజల్ అగర్వాల్ పెళ్లైన తర్వాత సినిమాలు తగ్గించింది. పూర్తిగా తన సమయాన్ని ఫ్యామిలీకి కేటాయిస్తుంది. ఏదో అడపాదడపా మాత్రమే సినిమాలు చేస్తుంది. టాలీవుడ్‌తో పాటు అన్ని భాషల ఇండస్ట్రీలోనూ మంచి గుర్తింపు, గౌరవం దక్కించుకుంది కాజల్. పెళ్లి తర్వాత సినిమాల ఎంపిక మొదలుకుని అన్ని విధాలుగా హుందాగా వ్యవహరించడం, ఒక వివాహితగా బాధ్యతాయుతంగా ఉండడం చూడముచ్చటగా అనిపిస్తుంది. తల్లి అయినప్పటి నుండి అయితే కొడుకు ఆలనాపాలనా చూసుకుంటూ సరదాగా గడుపుతుంది. ఎక్కడికి వెళ్లిన కొడుకుని తీసుకొనే వెళుతుంది. తాజాగా కాజల్ అగర్వాల్ మాల్దీవ్ వెకేషన్‌ని ఎంజాయ్ చేస్తుంది. కుమారుడు, కొడుకుతో పాటు తన చెల్లి నిషా అగర్వాల్‌తో ఫుల్ చిల్ అవుతుంది. ఎప్పుడు లేని విధంగా ఈ సారి బికినీ వేసి కుర్రాళ్ల మతులు పోగొట్టింది. వైట్ కలర్ బికినీలో సూపర్ హాట్‌గా కనిపిస్తున్న కాజల్‌ని చూసి నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. కాజల్ చెల్లి నిషా అగర్వాల్ కూడా హీరోయిన్ అన్న విషయం తెలిసిందే. ఇద్దరు బికినీలో కనిపిస్తూ తెగ ముచ్చట్లు చెప్పుకుంటూ నవ్వుకుంటున్నారు. వారి పిక్స్ ఇప్పుడు వైరల్‌గా మారాయి. మొత్తానికి కాజల్ అగర్వాల్ తన మదర్ డ్యూటీని నిర్వర్తిస్తూనే ఎప్పటికప్పుడు కొడుకుతో ఉన్న ఫోటోలు, వీడియోలను షేర్ చేయడం ద్వారా మరింతగా ఫాలోవర్స్‌ను పెంచుకునే ప్రయత్నం చేస్తుంది. కాజల్ నటించిన కన్నప్ప సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ఆ సినిమాలో గెస్ట్ పాత్రలో మాత్రమే కనిపిస్తుంది. ముందు ముందు సెకండ్ ఇన్నింగ్స్‌లో అక్కగా, అమ్మగా కాజల్ నటిస్తే కచ్చితంగా మరిన్ని ఆఫర్లు వచ్చే అవకాశం ఉంది. మరి కాజల్ అలా నటించేందుకు సిద్దమేనా , లేకుంటే హీరోయిన్‌గానే మరికొన్నాళ్లు కొనసాగిస్తుందా చూడాలి. 2020లో పెళ్లి చేసుకున్న కాజల్ 2022 ఏప్రిల్ 19న కుమారుడు నీల్ కిచ్లూకి జన్మనిచ్చింది. ఇక అప్పటి నుండి కాజల్ అగర్వాల్ సినిమాలకి కాస్త దూరంగానే ఉంటుంది.


## నాగార్జున ఎవరి కాళ్లకు దండం పెట్టడు.. ఒక్క ఆయనకు మాత్రమే: చిరంజీవి

శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో వచ్చిన తాజా చిత్రం కుబేర. ఈ మూవీకి విడుదలైన మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్ వస్తోంది. ధనుశ్ కీలక పాత్ర పోషించిన ఈ సినిమాలో టాలీవుడ్ కింగ్ నాగార్జున కూడా నటించారు. ఈ సినిమా సక్సెస్ కావడంతో మేకర్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. తాజాగా హైదరాబాద్‌లో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగార్జున గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. నాగార్జున ఎవరి కాళ్లకు దండ పెట్టడు.. ఒక్క ఆయనకు తప్పా.. అని అన్నారు. మెగాస్టార్ మాట్లాడుతూ..'నాగార్జున ఎవరి కాళ్లకు దండం పెట్టడు.. ఒక్క ఆయన మీ నాన్నగారి( సునీల్ నారంగ్ తండ్రి నారాయణ్‌దాస్ నారంగ్) కాళ్లకు తప్పా. నాకు ఆయన అంతే ఇష్టం. ఆయన గౌరవాన్ని నిలబెడుతూ మీరిద్దరు కూడా వెళ్లడం చాలా గర్వంగా ఉంది. అంతేకాకుండా థర్డ్ జనరేషన్ జాన్వీ కూడా అదే బాటలో వెళ్తోంది. మళ్లీ మాతో సినిమా చేయొచ్చు కదా అని సునీల్ నారంగ్ నాతో అన్నారు. మా నాన్నగారు మీ సినిమాలు చేసి బాగా డబ్బులు సంపాదించాం. కానీ ఆ తర్వాత అల్లు అరవింద్ గీతా ఆర్ట్స్ పెట్టిన తర్వాత మీకు సినిమాలు రాకుండా పోయాయి కదా (నవ్వుతూ). ఇక మీ మూడో తరం నిర్మాత జాన్వీకి ఆల్ ది బెస్ట్. ఇక జాన్వీతో కూడా సినిమా చేస్తే మూడు జనరేషన్స్‌తో చేసినట్లవుతుందని' చిరంజీవి అన్నారు.



# ఇరాన్ ఎఫెక్ట్.. భారత్‌కు గ్యాస్ సిలిండర్ టెన్షన్!

**ఢిల్లీ:** ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా మన వంటింట్లో గ్యాస్ బాంబ్ పేలి అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇరు దేశాల మధ్య యుద్ధం నేపథ్యంలో హర్మూజ్ జల సంధి మూత పడితే భారత్‌కు ఎల్‌పీజీ స్ట్రోక్ తగిలే ప్రమాదం ఉంది. వంట ?గ్యాస్ సరఫరాకు ఆటంకం కలిగే అవకాశముంది. దేశీయ అవసరాలకు మన వద్ద 15-16 రోజుల వరకే రిజర్వ్‌లు ఉన్నట్టు సమాచారం. దీంతో, గ్యాస్ టెన్షన్ మొదలైంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా దాడుల కారణంగా ప్రపంచ దేశాలపై మరో భారం పడనుంది. వంట గ్యాస్ సిలిండర్ మరింత భారం కానుంది. హర్మూజ్ జల సంధి మూత పడితే భారత్‌కు ఎల్‌పీజీ కష్టాలు రానున్నాయి. ప్రస్తుతానికి ఎల్‌పీజీ అవసరాల్లో భారత్‌కు అధిక శాతం పశ్చిమాసియా నుంచే దిగుమతి జరుగుతోంది. దేశంలో 60 శాతం గ్యాస్ దిగుమతుల ద్వారానే వస్తోంది. సౌదీ, యూఏఈ, ఖతార్ నుంచి భారత్‌కు 95 శాతం ఎల్‌పీజీ దిగుమతులు జరుగుతున్నాయి.





**మూడింట రెండు అటు నుంచే..**

దేశంలో వాడే ప్రతీ మూడు వంట గ్యాస్ సిలిండర్లలో రెండు పశ్చిమాసియా నుంచి దిగుమతి చేసుకున్నవే ఉన్నాయి. ఈ నేపథ్యంలో లిక్విడ్ పెట్రోలియం గ్యాస్‌కు ప్రత్యామ్నాయాలు వెతకాల్సిన పరిస్థితి ఏర్పడింది. దేశీయ అవసరాలకు మన వద్ద 15-16 రోజుల వరకే రిజర్వ్‌లు ఉన్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో హర్మూజ్ జలసంధి మూతపడితే గ్యాస్ సరఫరాకు తీవ్ర ఆటంకం కలగనుంది. ఇదే సమయంలో మరో విధంగా గ్యాస్ సరఫరా చేసుకుంటే ధరలపై ప్రభావం చూపే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

**ఎరువులపై ప్రభావం..**

మరోవైపు.. హర్మూజ్ జలసంధి ప్రభావం ఇటు వ్యవసాయ రంగంపై కూడా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎరువుల ధరలు కూడా పెరిగే అవకాశం ఉంది. ఇరాన్‌లో అధిక మొత్తంలో అమ్మోనియా దొరుకుతుంది. పలు దేశాలకు ఇరాన్ నుంచే అమ్మెనియా ఎగుమతులు జరుగుతున్నాయి. ఇలాంటి తరుణంలో ఇరాన్ నుంచి అమ్మెనియా ఆగిపోతే మరిన్ని ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**చమురు నిల్వలు ఓకే..**

ఇదిలా ఉండగా.. అమెరికా దాడికి నిరసనగా హర్మూజ్ జలసంధిని మూసివేసేందుకు ఇరాన్ పార్లమెంట్ ఆమోదం తెలిపింది. అయితే, తుది నిర్ణయానికి అత్యున్నత భద్రతా సంస్థ ఆమోదం అవసరం. పర్షియన్ గల్ఫ్‌ను అరేబియా సముద్రంతో కలిపే ఈ ఇరుకైన మార్గం ద్వారా ప్రపంచంలో పెద్ద చమురు వ్యాపారం జరుగుతుంది. అలాంటి దీన్ని మూసివేస్తే ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరుగనున్నాయి. అయితే, భారత్‌లో కొన్ని వారాల పాటు ఇంధన అవసరాలు తీర్చేందుకు తగినంత చమురు అందుబాటులో ఉన్నది. భారత్ అనేక మార్గాల నుంచి ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటుందని పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరి అన్నారు.

**రష్యా నుంచి..**

భారతదేశం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు దిగుమతిదారు కాగా.. గ్యాస్ దిగుమతిలో నాలుగో స్థానంలో ఉన్నది. ప్రభుత్వం రెండు వారాలుగా పశ్చిమాసియా పరిస్థితిని నిశితంగా గమనిస్తోందని.. ప్రధాని మోదీ నాయకత్వంలో గత కొన్ని సంవత్సరాలుగా సరఫరాను వైవిధ్యంలో తీసుకువచ్చామని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ పేర్కొన్నారు. ఇప్పుడు హర్మూజ్ జలసంధి నుంచి ఎక్కువగా తీసుకురావడం లేదని పేర్కొన్నారు. భారత్ మొత్తం రోజుకు 55లక్షల బ్యారెల్స్ చమురు దిగుమతిలో దాదాపు 20 లక్షల బ్యారెల్స్ మాత్రమే ఈ జలసంధి ద్వారా వస్తున్నది. అయితే, గతకొన్ని సంవత్సరాలుగా రష్యా, అమెరికా, బ్రెజిల్ తదితర దేశాల నుంచి చమురు సరఫరాను పెంచింది. రష్యా నుంచి వచ్చే చమురు హర్మూజ్ మార్గం ద్వారా రాదు. ఇది సూయజ్ కాలువ.. కేప్ ఆఫ్ గుడ్ హోప్.. పసిఫిక్ మహాసముద్రం ద్వారా వస్తుంది. యూఎస్, పశ్చిమ ఆఫ్రికా, లాటిన్ అమెరికా నుంచి సరఫరా ఖరీదైనప్పటికీ ఆచరణీయమైన ఎంపికగా మారాయని.. ఇంధన సరఫరా స్థిరత్వాన్ని నిర్ధారించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని కేంద్రమంత్రి తెలిపారు.

# 'రహస్య' చేతుల్లో.. ఖమేనీ భద్రత!

**ఇంటర్నెట్ డెస్క్:** ఆపరేషన్ 'రైజింగ్ లయన్' పేరిట ఇరాన్‌పై ఇజ్రాయెల్ తన దాడులను మరింత తీవ్రతరం చేసింది. మరోవైపు.. అణుకేంద్రాలే లక్ష్యంగా అమెరికా సైతం విరుచుకుపడింది. ఈ పరిణామాలతో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ ఇప్పటికే సురక్షిత బంకర్‌లోకి చేరుకున్నట్లు తెలుస్తోంది. ఎవరికీ తెలియని అత్యంత రహస్య, ఉన్నతస్థాయి విభాగం ఆయనకు భద్రత కల్పిస్తున్నట్లు సమాచారం. సుప్రీం లీడర్ కనుసన్నల్లో నడిచే ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్ సీనియర్ అధికారులకూ ఆ విభాగం గురించి తెలియదట. ఇజ్రాయెల్ నిఘావర్గాలు ఇప్పటికే తమ ప్రభుత్వంలోని వివిధ స్థాయిల్లోకి చొరబడినట్లు ఇరాన్ అనుమానిస్తోంది. ఈ నేపథ్యంలోనే సుప్రీం లీడర్ భద్రత కోసం ఎవరికీ తెలియని అత్యంత రహస్య యూనిట్‌ను రంగంలోకి దించినట్లు సమాచారం. ముందుగానే తనిఖీ చేసిన సిబ్బంది ఆయనకు రక్షణగా ఉన్నట్లు టెహ్రాన్ వర్గాలను ఉటంకిస్తూ ఓ అంతర్జాతీయ వార్తాసంస్థ తెలిపింది. "ఇటువంటి పరిస్థితుల్లో శత్రువులకు ఎలాంటి అవకాశం లేకుండా ఉంచేందుకు.. ఎవరికీ తెలియని విభాగం ఆయన భద్రత బాధ్యతలు నిర్వహిస్తోంది. ఈ రహస్య యూనిట్ 24



గంటలూ విధుల్లో ఉంది" అని సంబంధిత వర్గాలు వెల్లడించినట్లు పేర్కొంది.

**ఖమేనీకి అగ్నిపరీక్ష**

సాధారణ పరిస్థితుల్లో ఖమేనీ.. సెంట్రల్ టెహ్రాన్‌లోని 'బీత్ రహ్బరి'గా పిలిచే అత్యంత సురక్షితమైన నివాసంలో ఉంటారు. అక్కడి నుంచే విధులు నిర్వహిస్తారు. ప్రత్యేక సందర్భాల్లో తప్ప.. చాలా అరుదుగా బయటకు వస్తారు. ఇటీవల ఇజ్రాయెల్ ఖమేనీ నివాసంతోపాటు ఇరాన్ అధ్యక్ష కార్యాలయం ఉండే మోనిరియే ప్రాంతంలో వైమానిక దాడులు జరిపింది. అదేవిధంగా ఆయా దాడుల్లో అనేక మంది సీనియర్ సైనికాధికారులు, అణుశాస్త్రవేత్తలను మట్టుబెట్టింది. ఖమేనీని హతమారిస్తేనే యుద్ధం ముగుస్తుందని నెతన్యాహు ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఈ పరిణామాలతో ఆయన్ను సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు తెలుస్తోంది. అమెరికా దాడుల అనంతరం భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు సమాచారం. ఎటువంటి సిగ్నళ్లకు అందకుండా ఉండటానికి ఖమేనీ ఉన్న ప్రదేశంలో ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్‌లను పూర్తిగా నిలిపివేసినట్లు ఇరాన్ మీడియా వర్గాలు వెల్లడించాయి. భారీ భద్రత మధ్య అత్యంత సురక్షితమైన బంకర్‌లో ఆయన ఆశ్రయం పొందుతున్నట్లు సమాచారం. అత్యంత సన్నిహితులైన ముగ్గురు వ్యక్తులు ప్రస్తుత పరిస్థితులు, టెహ్రాన్ ప్రతిదాడుల గురించి ఆయనతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఖమేనీ తన వారసులుగా ముగ్గురిని ఎంపిక చేసినట్లు న్యూయార్క్ టైమ్స్ ఓ కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. ఐఆర్‌జీసీలోని కీలక పదవులకు నియమించాల్సిన కమాండర్ల పేర్లను కూడా ప్రకటించినట్లు పేర్కొంది.

## 350కుపైగా డ్రోన్లతో ఉక్రెయిన్‌పై విరుచుకుపడిన రష్యా..

**కీవ్:** కాల్పుల విరమణ కోసం ఒకవైపు మంతనాలు జరుగుతున్న వేళ ఉక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగిస్తోంది. తాజాగా మాస్కో..కీవ్‌పై 350కి పైగా డ్రోన్లు, 11 క్షిపణులతో విరుచుకుపడినట్లు



ఉక్రెయిన్ అధికారులు వెల్లడించారు. ఈ దాడిలో 10మంది పౌరులు ప్రాణాలు కోల్పోగా.. అనేక నివాస భవనాలు, ఆస్పత్రులు, వాహనాలు ధ్వంసం అయినట్లు పేర్కొన్నారు. భవనాల శిథిలాల కింద అనేక మంది ప్రజలు చిక్కుకున్నారని..వారిని బయటకు తీసుకువచ్చేందుకు భద్రతా బలగాలు సహాయక చర్యలు చేపడుతున్నాయని తెలిపారు. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నామని.. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అన్నారు. కీవ్‌పై చేసిన దాడిలో రష్యన్ దళాలు ఉత్తర కొరియాకు చెందిన ఆయుధాలను ప్రయోగించాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపించారు. ఇదే విధంగా కిమ్ మాస్కోకు ఆయుధాలను, సైన్యాన్ని పంపిస్తే యుద్ధ పరిస్థితులు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలు రష్యాపై ఒత్తిడి తేవాలనే తమ డిమాండ్‌ను సోమవారం యూకే పర్యటనకు వెళ్లిన తమ దేశ రక్షణ మంత్రి మరోసారి ప్రపంచ దేశాలకు వినిపించనున్నారని పేర్కొన్నారు. అదే విధంగా ఈ వారం హేగ్‌లో జరిగే నాటో శిఖరాగ్ర సమావేశానికి ముందు తాను లండన్‌లో ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్‌తో సమావేశం అవ్వనున్నట్లు తెలిపారు. రష్యాపై మరిన్ని ఆంక్షలు విధించాలని జెలెన్‌స్కీ పశ్చిమ దేశాలను కోరారు. ప్రజలు నివాసం ఉండే భవనాలే లక్ష్యంగా రష్యా దాడి చేసిందని, వాటిని ధ్వంసం చేసిందని ఆరోపించారు. మాస్కో యుద్ధాన్ని పొడిగిస్తోందని ప్రతీరోజు ఉక్రెయిన్ ప్రజల ప్రాణాలు తీస్తోందని వాపోయారు. అమెరికా మౌనం వల్ల తమ దేశంలో పెద్ద ఎత్తున ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా.. కీవ్‌కు నాటో సభ్యత్వం ఇవ్వకపోవడం, క్రిమియా, మరో నాలుగు ప్రావిన్స్‌లు తమకు చెందుతాయని అంగీకరించడం వంటివి నెరవేరిస్తే యుద్ధం ముగింపుపై ఆలోచిస్తామని పుతిన్ పలుమార్లు పేర్కొన్నారు.

## ఒమన్‌లో ఇక ఆదాయంపై ట్యాక్స్.. గల్ఫ్ దేశాల్లో తొలిసారిగా



ఇంటర్నెట్ డెస్క్: గల్ఫ్ దేశాల్లో ఒకటైన ఒమన్ ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాల గురించి అన్వేషిస్తోంది. ఇందులో భాగంగా ఆదాయంపై పన్ను వేయాలనుకుంటోంది. 2028 నుంచి అమల్లోకి తీసుకురావాలని చూస్తోంది. ఏడాదికి 42 వేల రియాల్స్ (1.09 లక్ష డాలర్లు) కంటే ఎక్కువ సంపాదించేవారికి 5 శాతం చొప్పున పన్ను వేయాలని ఒమన్ భావిస్తోంది. పన్ను పరిధిలోకి వచ్చే వారి సంఖ్య 1 శాతంగా ఉండొచ్చని అంచనా వేస్తోంది. ఇది అమల్లోకి వస్తే ఆదాయంపై పన్ను వేస్తున్న తొలి గల్ఫ్ దేశంగా ఒమన్ నిలవనుంది. గల్ఫ్ దేశాలకు ముడిచమురే ప్రధాన ఆదాయ వనరు. గల్ఫ్ కోపరేషన్ కౌన్సిల్‌లోని ఆరు దేశాలూ ఆర్థికంగా పరిపుష్టిగా ఉన్నాయి. ఈ ఏడాది మాత్రం సౌదీ అరేబియా, బహ్రెయిన్ దేశాలు ద్రవ్యలోటు ఎదుర్కొనే అవకాశం ఉందన్న అంచనాలు ఉన్నాయి. అయితే, అంతర్జాతీయంగా శిలాజ ఇంధనాలకు డిమాండ్ తగ్గుతున్నందున దీర్ఘకాలంలో ఆదాయపు పన్ను వంటి సంస్కరణలు వంటివి తీసుకురావాల్సిన అవశ్యకత ఉంటుందని ఐఎంఎఫ్ పేర్కొంటోంది. ఈ నేపథ్యంలో చమురుపై ఆధారపడడాన్ని తగ్గించుకోవాలని ఒమన్ భావిస్తోంది. తద్వారా వచ్చే ఆదాయాన్ని సంక్షేమానికి వెచ్చించాలనుకుంటున్నట్లు ఒమన్ ఆర్థిక మంత్రి బిన్ మహ్మద్ అల్ సఖ్రి తాజాగా పేర్కొన్నారు. జీసీసీలోని ఇతర దేశాలకు ఒమన్ తీసుకున్న నిర్ణయం ఆదర్శం కావొచ్చని ఆర్థిక వేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఆయా దేశాలు కూడా క్రమంగా ఆదాయపు పన్ను వైపు మళ్లే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ప్రస్తుతం గల్ఫ్ దేశాల్లో ఆదాయంపై పన్ను ఉండదన్న కారణంతోనే ఇతర దేశాల్లోని సంపన్న వర్గాలకు చెందిన వారు ఇక్కడ నివాసం ఏర్పరచుకోవడం గమనార్హం.

## త్వరలో సైన్యానికి సరికొత్త గన్స్ డీఆర్డీవోకు భారీ ఆర్డర్ ఇచ్చిన సైన్యం..!



భారత సైనికులకు త్వరలో అత్యాధునిక గన్‌లు అందనున్నాయి. ప్రస్తుతం ఉపయోగిస్తున్న స్టెర్లింగ్ కార్బైన్‌ల స్థానంలో ఈ కొత్త గన్‌లను సైన్యం ఇవ్వనున్నది. క్లోజ్ క్వార్టర్ బ్యాటిల్ కార్బైన్‌లు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. కొత్త అత్యాధునిక గన్‌ల తయారీ కోసం సైన్యం డిఫెన్స్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ భారత్ ఫోర్జ్ లిమిటెడ్‌లకు ఆర్డర్ ఇచ్చింది. ఆర్మీ రూ. 2వేలకోట్ల విలువైన ఒప్పందానికి సంబంధించి డీఆర్డీవో, భారత్ ఫోర్జ్ లిమిటెడ్ ఎల్-1 బిడ్డర్స్‌గా ఎంపికయ్యాయి. 5.56ఐ45 %ఎఎ జూదీ% కార్బైన్‌ను డీఆర్డీవో ఆర్మమెంట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ భారత్ ఫోర్జ్ లిమిటెడ్ రూపొందించాయి. ఈ కార్బైన్‌ను భారత్ ఫోర్జ్ అనుబంధ సంస్థ అయిన కళ్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్ లిమిటెడ్‌కు చెందిన పుణే యూనిట్లో ఉత్పత్తి అయ్యే అవకాశం ఉన్నది. భారత సైన్యం ప్రస్తుతం 1940లో రూపొందించిన సబ్-మెషిన్ గన్ అయిన స్టెర్లింగ్ కార్బైన్‌ను ఉపయోగిస్తోంది. సైన్యం చాలా కాలంగా స్టెర్లింగ్ కార్బైన్‌ను భర్తీ చేయడానికి సిద్ధమవుతోంది. ప్రస్తుత యుద్ధ పరిస్థితులకు స్టెర్లింగ్ కార్బైన్ సరిపోతదని సైన్యం భావించింది. ఈ క్రమంలోనే చాలారోజుల నుంచి క్లోజ్ క్వార్టర్ బ్యాటిల్ కార్బైన్స్ కోసం ప్రయత్నిస్తున్నది. పూణేలోని డీఆర్డీవో ఆర్మమెంట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ కొత్త కార్బైన్‌ను రూపొందించాలని నిర్ణయించుకుంది. 5.56ఐ45 %ఎఎ జూదీ% కార్బైన్ చిన్న, తేలికపాటి కార్బైన్ కావడంతో ఎన్‌కౌంటర్లలో ఖచ్చితమైన ప్రతిస్పందన ఇవ్వనుండగా.. ఇందులో అనేక ఆధునిక ఫీచర్స్ ఉన్నాయి. ఆప్టిక్స్, లేజర్ డిజిగ్నేటర్స్ తదితర యాక్సెసరీస్ డిజైన్‌ల ఇన్‌స్టాల్ చేయబడి ఉంటాయి. ఈ డీల్‌లో దాదాపు 4లక్షలకుపైగా గన్స్ తయారు చేసి సైన్యానికి అందించనున్నట్లు తెలుస్తున్నది.

## ఉగ్ర మూకలకు వణుకు పుట్టించడంలో 'ఆపరేషన్ సిందూర్' సక్సెస్

**ఢిల్లీ:** ఉగ్రవాదులకు వణుకు పుట్టించడంలో ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పహల్గాం ఉగ్ర దాడులకు ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసిన విషయం తెలిసిందే. సోమవారం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్‌నాథ్.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తన రెండో ఏడాది పదవీకాలం (ఆగస్టు 2023- జులై 2024)లో చేసిన 51 ప్రసంగాల కలెక్షన్‌తో రూపొందించిన పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైన్యం చేపట్టిన ఆపరేషన్ అన్ని లక్ష్యాలనూ సాధించిందన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండవ సంవత్సరం పదవీ కాలంలో చేసిన 51 ప్రసంగాలతో కూడిన కలెక్షన్‌ను రాజ్‌నాథ్ సింగ్ సోమవారం ఆవిష్కరించారు. ఇది వికసిత్ భారత్ దార్శనికతకు ఓ కర్మగ్రంథంగా మారుతుందని పేర్కొన్నారు. వింగ్స్ టు అవర్ హోప్స్ వాల్యూమ్- 2 అనే ఈ గ్రంథం 2047 నాటికి వికసిత్ భారత్‌ను నిర్మించాలనే లక్ష్యాన్ని సాధించేందుకు ఓ మార్గనిర్దేశకత్వాన్ని అందిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు అశ్వినీ వైష్ణవ్, ఎల్.మురుగన్ తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్లుగా 'పహల్గామ్' ముష్కరులు యాక్టివ్?



న్యూఢిల్లీ: జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ లో ఇటీవల జరిగిన ఉగ్రదాడిపై దర్యా ప్తు సంస్థలు తమ విచారణను కొనసాగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ముష్క రులకు సంబంధించిన పలు విషయా లు వెలుగు చూస్తున్నాయి. జమ్మూ ప్రాంతంలో రెండేళ్లుగా యాక్టివ్‌గా ఉన్న ఈ ముష్కరులు.. భారత భద్రతా దళాలపై జరిగిన మూడు ప్రధాన దాడులలో పాల్గొన్నారనే అనుమానాలున్నాయి. పహల్గామ్ దాడి వెనుక ఉన్న ఉగ్రవాదుల జాడను భద్రతా సంస్థలు సేకరించాయి. ఈ ఉగ్రవాదులు పూంచ్‌లోని డెహ్రా కి గలి (డీకేజీ) ద్వారా భారత్‌లోనికి చొరబడి 2022 చివర లేదా 2023 ప్రారంభం నుండి జమ్ముకశ్మీర్ అంతటా తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడయ్యింది. జమ్ము ప్రాంతంలో ఒక సంవత్సరానికి పైగా చురుకుగా ఉన్న ఈ బృందం 2024 ద్వితీయార్థంలో భారత భద్రతా దళాలపై దాడులకు తెగబడిందని తెలుస్తోంది. ఈ ముష్కరుల బృందం తొలిసారిగా 2023 డిసెంబర్ 21న పూంచ్‌లోని సురాన్‌కోట్‌లోని బుఫ్లియాజ్ ప్రాంతంలో జరిగిన దాడిలో పాల్గొంది. నాటి దాడిలో నలుగురు భారత ఆర్మీ సైనికులు మరణించారు. 2024 మేలో బక్రాబల్ మొహల్లా వద్ద భారత వైమానిక దళ కాన్వాయ్‌పై జరిగిన మెరుపుదాడిలోనూ వీరి ప్రమేయం ఉందని నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. పూంచ్‌లోని దట్టమైన అడవులు, పర్వత ప్రాంతాలలో నెలల తరబడి కార్యకలాపాలు సాగించిన ఈ బృందం 2024లో కశ్మీర్‌కు తన స్థావరాన్ని మార్చుకున్నట్లు తెలుస్తోంది. పహల్గామ్ దాడికి ముందు వీరు సమావేశమయ్యారని దర్యాప్తులో వెల్లడయ్యింది.

## కులం పేరుతో దూషిస్తూ.. ఇండిగో సిబ్బందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు

**న్యూఢిల్లీ:** ఇండిగో ఎయిర్‌లైన్స్ ట్రైనీ పైలట్ ఒకరు.. సంచలన ఆరోపణలకు దిగారు. తనను కులం పేరుతో అతిదారుణంగా దూషించారంటూ సహచరులపై ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురుగ్రామ్‌లోని ఎయిర్‌లైన్స్ హెడ్‌క్వార్టర్స్ ఈ ఘటన జరగ్గా.. పోలీసులు ఈ వ్యవహారంపై దర్యాప్తు ముమ్మరం చేశారు. బెంగళూరుకు చెందిన శరణ్ కుమార్(35) అనే ఇండిగో ట్రైనీ పైలట్.. ఎమ్మార్ క్యాపిటల్ టవర్ 2లో జరిగిన మీటింగ్‌కు హాజరయ్యారు. ఆ టైంలో మరో ముగ్గురు ఉద్యోగులు అతన్ని ఉద్దేశించి దారుణమైన వ్యాఖ్యలు చేశారు. శరణ్ తండ్రి అశోక్ కుమార్ చేసిన ఫిర్యాదులో.. "కాక్ పిట్‌లో కూర్చుని విమానం నడిపేందుకు నీకు(శరణ్‌ను ఉద్దేశించి..) అర్హత లేదు. ఇండిగోలో గుమాస్తాగా కాదు కదా.. కనీసం మా బూట్లు నాకడానికి కూడా నువ్వు పనికి రావు. పోయి.. మీ తాతముత్తాతల్లాగా చెప్పులు కుట్టుకుని పని చేసుకుంటూ బతుకు" అంటూ తనపై వ్యాఖ్యలు చేశారని తపస్ డే, మనిష్ సహానీ, రాహుల్ పాటిల్‌పై శరణ్ ఫిర్యాదు చేశారు. అంతేకాదు.. తన కుమారుడి విషయంలో ఎయిర్‌లైన్స్ వాళ్లు దారుణంగా వ్యవహరించారని.. ఈ విషయాన్ని ఇండిగో ఎయిర్‌లైన్స్ ఎథిక్స్ కమిటీ, ఆఖరికి ఆ సంస్థ సీఈవో దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు లేవని అశోక్ మీడియా ముందు వాపోయారు. అంతేకాదు.. తన కొడుకు విధినిర్వహణలో సక్రమంగా ఉన్నప్పటికీ సెలవులు ఇవ్వకుండా, పైగా జీతాల్లో కోతలు పెట్టారని ఆరోపించారాయన. ఘటనపై బీఎన్ఎస్‌లోని పలు సెక్షన్లతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు బెంగళూరు పోలీసులు. అయితే ఈ ఘటన జరిగింది గురుగ్రామ్(హర్యానా)లోని కార్పొరేట్ ఆఫీస్ పరిధిలో. దీంతో జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన బెంగళూరు

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.